# ద్రవభిక్ష

(కవిత్వం)

BSM KUMAR

**ద్రవభిక్ష** ( 18.06.2026)

## 1. CHAPTER

**పంచభూత స్థిరణి క్రియ .. సాధ్య బిక్షల కొండ ( Landscape)**

a. శత బిక్షల ఇల్లు ..అదే సమయ కథ.. చెవిలో కనిపించి..

b. దుఃఖనీరుల గ్లాసు .. చెక్క కన్ను .. సాగిన టేబుల్

c. తడస్ట లేని ఉక్కపోత .. నిడివి మారిన గొంతు.. భిక్ష కలిపిన నిద్ర

d. కలవార్చిన వంటిల్లు .. ఆది అతిధి.. భిక్ష పండిన చెమట సెగ

## 2. CHAPTER

**గమ్య సార్జన స్త్రీ.. విలోమ సానునయ బిక్ష ( Woman )**

a.రైలులో బొగ్గు బొమ్మ .. చీకటి నలత .. ముగ్గురు స్త్రీల భిక్ష

b.కలలో శ్వాస నిర్యార .. భిక్షా జోలె .. రెండో జుత్తు పూడిక

c.చేతిలో భిక్ష .. కప్పిన సానవేళ్ళ రాత .. గుప్పిన ముఖాలు

d.నిగ్రహ శరీర గుండం.. చెమ్మ పెదాల భిక్ష.. కళ్ళ రంజు

## 3. CHAPTER

**సాద్య త్రోణి .. నిడివి పట్టిన ద్రవ బిక్ష ( tiredness )**

a.అలుపు పోసిన కన్ను.. నిద్ర రావడి .. గతి బిక్ష

b.సంధి ఋణం .. చీకటి కలత.. ఊపిరి ఛాయన బిక్ష

c,ఆకర్ష నిక్ష .. ధ్వని పూర్ణ కలోపి .. వర్ణ బిక్ష

d.మొదటి నికర్ష .. పోసిన చూపుల శిక్ష.. స్వేద బిక్ష

## 4. CHAPTER ( kanpulu .. punarapi)

**విపుల అభ్యంతర దేహ ధార .. ఏడు పుట్టుకల నదీ కావలింపు.. ఆవలించిన భిక్ష**

అతిథేయ సమాంతరం.. నిరూప ద్రోణుల విరుపు.. సత్రం కూల్చిన బిక్ష

తన చేరబెట్టిన నిద్ర ఇల్లు.. మధ్యలోంచి మధ్యలోకే .. సదా ఋణం

సపరీత వాకిలి భిక్ష.. ఆగి వెళ్లిన కాళ్ళు.. రాలిన అన్నం మెతుకులు..

వివరం మాసిన  భిక్షాప్రశ్న ..శేష భూమి అంపకం.. నాలుగు ముఖాల దేహ సృష్టి

## 5. CHAPTER

**అనామక దీప బిక్ష .. నిడివి కూలిన బాటలు.** ( core of artist )

a.చింకిన దుప్పటి.. సత్తు పళ్లెం..కాలి నడకల బిక్ష

b.నీరు పట్టిన గుడి.. భావిలో దాచిన భిక్ష  .. ముఖం చూడలేదు.

c.కల కట్టిన గొంతు .. ఎండిన భిక్ష  .. తలపోత శ్రద్ధలు

d.తెరచాప సుడి .. ఏడు మెట్ల కొండ .. తొర్లిన సముద్ర జతల  బిక్ష

## 6. CHAPTER

**చీకటి నిర్జనల భిక్ష .. ఆదిమ చరణ గేలం.. ఉండీ లేకపోయిన పునాదులు..** ( Darkness)

a.అమాస సగంలో నెల పొడుపు ,.. గతి రమన ఓర్పు.. ధూళి చూపరి  భిక్ష

b.అనుకోనివి రెండు... జరిగిన తీర్పులు మూడు.. నాలుగు రాళ్ళ ఎడారి భిక్ష

c.భిక్ష ..సఫల నిరామయం.. ద్రవ దోసిలి.. నల్ల రొమ్ముల నుయ్యి

d.సవరణ అయోమయం.. తాకిన నిలువు గొంతు.. భిక్షాందేహిల క్షామం

## 7. CHAPTER                              ( Death.. conclusion )

**మృత్యు బిక్ష .. ఎర్ర గుండాల చీకటి నిడివి**

a.భౌమిక చాలన .. పునః నిర్భీయ .. శూన్య దాయరీ  భిక్ష

b.నేత ధ్వని.. ఎడారి భిక్ష**ల** పురోవ ఖండం.. నిఖీరా ఝూము

c.శేషిత బిక్ష .. శ్వాస ఊర్జన .. గదీ పేటిక

d. **ఆయు ఛేదన .. నలు ముఖాల ఊరణ... చివరి బిక్షలో ...**

## నిలువు కాళ్ళు.. చిరిగిన జోలె.. కంటి శిక్షణలో భిక్షని చూసినపుడు.....

ఛాయన దీప దేహం .. కదిలి వెళ్ళిపోతున్న శరణు మూర్తిని కప్పుకున్న చలన క్షేత్ర .. లోపల తోడుగా .. కనిపెట్టుకొన్న చీకటితో నిచ్చెనలని చేర్చుకొని .. ఆ పై నుంచి కురిపించిన ద్రవభిక్ష

నా ఈ నిర్మాణ దృష్టి.. కదిలే ఋణం .. చేర్చి నిలువెత్తుగా ఉండిన కంటి చూపుతో.. పిండి వెళ్లిపోయిన చీకటితో.. నిరూప శరీర చిత్రంలో ఆమె తన కృతజ్ఞతని తడిపిన భిక్ష..

కళాకారుడికి నేను స్వయంగా వచ్చి వండి వడ్డించే.. భిక్ష.. అంది.

సృష్టి స్వయంగా చెప్పిన మాట.. సృష్టి ఆయుస్సుని .. అలసటని చేరదీసి వర ప్రసాదంగా కాళ్ళ దగ్గర పెట్టి .. దణ్ణం పెట్టుకొనే కళాకారుడికి ..ఆమె ఇవ్వగలిగే ఒకే ఒక దీపాజోలల వెలుగు .. ద్రవ భిక్ష ..

ఏడేడు రూపాలై.. పంచ భూతాలు కమ్ముకొన్న భ్రమణ గోళపు పునాదిని ప్రసవించిన స్త్రీ .. అలసట కట్టిపోసుకొన్న పునరపీ ఛాయా చిత్రణ.. మోసి తెచ్చుకొన్న కళాకారుడి రక్ష సముదాయంలో చీకటి ధరించిన మృత్యుభిక్ష ..

................

లోపల ఖాళీలని .. ఉంచిపోయిన ఇళ్లనీ.. కాటుక తెరలు కట్టుకొని .. మంచు మూకుడులో వెలిగించిన పొడవు చేతి వేళ్ళ వెలుగులో .. సత్రాలు..

పాటలని తెర్చినపుడు.. ఆమె ఆ మూలలో ద్రవభిక్షని సిద్ధం చేస్తూంది.

సారించిన చూపుకి .. దివ్య చిత్ర కంటి నీరునీ.. శ్వాసలో ముంచిన ద్రవ లిపిని.. చిత్రం మోసి తెచ్చుకొన్న కొండల మధ్య నదీ ప్రసవాన్నీ .. నేనుని..

దుఃఖం పట్టుతప్పిన కునుకుని వడపోసి.. కలిపి పెట్టుకొన్న చర్యల మధ్య కుదిర్చిన ఒప్పంద ముఖాలని జోడించి.. హద్దు పట్టుకొన్న కథలని లాక్కొని ..

చిత్ర రచన చేస్తున్న అతని దగ్గరకి తన మట్టి కుండలతో వచ్చి.. నిలబడ్డప్పుడు..

అతను పొంగిన శ్వాసతో.. నేను నీ భిక్షకి అర్హుడినా ? అని అడుగుతాడు..

ఆమె భ్రమణ గోళం మొత్తం పులికించేలా నవ్వి..

నా ఈ భిక్షని స్వీకరించు అన్నప్పుడు.. మోకాళ్లపై ఆమె ముందు నిలబడి.. నా భిక్షాపాత్రని ముందు జరుపుతాను..

..............

చిత్ర పదిలం .. దేహ నిరూపజాలంలో మండిన కునుకు .. ఎర్రని ఆవిరి విసిరిన పేజీలు.. అదే ఉండిపోయిన శ్వాస సాగునీ దున్ని.. వాన నిప్పుని కలిపి.. చలిమడుగులు నింపుకున్న దీపభూమిలో కౌగిలి చేసుకొన్న మృత్యు ఒప్పందాలు ..

పునరపి చిత్రం సాగి .. ఇక తెగిపోతుందేమో అన్నప్పుడు ... ఆమె నా చెవిలో ఏం కావాలి? అంటుంది.. సాగిలబడ్డ దేహ కథకి వర్ణ చాయని కట్టిన నీటి తుంపరలో పోసుకున్న తలుపులు.

తను మూస్తూందా ?.. తెరుస్తుందా? అనే అనుమానం చుట్టినపుడు ..

అప్పుడే నేనేదో అడిగానని నాకు తెలుసు..

మీరూ తెలుసుకోవడానికి ఈ లోపలకి వచ్చి.. చివరిగా నా స్మశానాన్ని చేరండి.

ఆమె అక్కడి సమాధిపై కూర్చొని.. నా కథని మీకు పాడి వినిపిస్తోంది.

..........

## 1 CHAPTER

### పంచభూత స్థిరణి క్రియ .. సాధ్య బిక్షల కొండ (Landscape)

ఒక దేహపు జన్మ కణం .. ఏడ్చి కాలిన ఖాళీల మధ్య చూపు గుచ్చిన శ్వాస దీర్ఘాల రక్తనిధి.. పోగిడిన చీకటి పుట్టు ఒంపుల్లో కదిలే నిమిరేయిత వాన .. కదిలింపు..

రుణపడి ఉన్న దెవరు? బరువు నడకని తేలిక చేసెందేవరు ?

అలవాటు లేని నిద్ర క్రియల మెళుకువని తట్టి లేపుతూ.. కనీ కనబడని కలలకి దూరం జరిగిన అవస్థలని కట్టుకొని.. అనామయ దేహ సాధ్యని ..

కదిలే నిద్ర దర్శన గుండాల్లో కలబడే అడుగులని సరి చేసుకొంటూ.. రుణ పూర్ణ వెలుతురు గడ్డలు..

కలబడి అడ్డం తిరిగిన కల లోపల చలి కమతాలని దున్నిన మృత్యుగది .. సాయం అడుగుంతుంది.

ఆమె బిక్ష తో ఇంకెంతసేపు ఇలా నిలబడాలని గొడవపడుతూ.. కిటికీ రెక్కని తీసి ఎగరేసింది..

అది కిందపడి పాక్కొంటూ వెలుతుంది. నిశీర్ణ గతి చక్ర స్తూపం

గుమ్మాలు లేని గోళంలో ... తలబడే ఆకర్ష సత్తువుల విచ్చిత్తి..

కలలు మోసిన నీటి గుణ దోషం చెదిరిపోతూ...అంపకాల శుభయ తోరణం.. లోపలి బొట్టుని తుడిచి..

అవధి నెపాలు .. చీకటి సగం కమ్మిన గ్రహణాల వాసన ...

ఉత్త ఖాళీ శరీరంలో కౌగిలి వదిలి పెట్టిన నాజూకు మంత్ర స్నానం .. శూన్య ఛాయా ద్రోణిని కనిపెట్టిన రెప్పల కింద పర్చిన నడక ... బిల బిలాడుతూ చేరిన ఒంటరి గదులు..

నగ్న దేహుడై అడివిని కలబెట్టిన కథకి .. గొంతు పూడ్చిన కునుకు తడితో.. చెమ్మ పోగులు..

విలబారిన పెద్ద గండి ..అడ్డం పడిన దేహ రేవుల్లో పంచభూత స్థిరణి క్రియ...

పట్టుదప్పిన ఆలవాలపు కన్నుకి చీకటిని జోడించి.. గమనిక దూరాల్లో .. పోతపోసిన పూర్ణ దేహాలతో కక్ష్యల్లో కలబడి ఉండిపోయిన కన్ను .. వినబడి ఆగిపోనీ గరకు నీరు

........................

లోపల లోపల ఏడ్చి కలబోసినా చీకటిని ఝాములో నానబెట్టి కదిలే శరీరం .. మరిన్ని నిద్ర రాత్రుల్ని కనుక్కొని .. మోసి తెచ్చుకొన్న విపరీత అనుచయాల పట్టుని దులిపి..

విసిగి మోసిన కంటి దుఃఖపు కౌగిలి కాల్చిన పునాదులు ఊరేగి.. ధృవ చిత్ర ముఖాల నొప్పి ఉరిమిన కథకి తెల్లార్లూ కాపలా కాసిన మృత్యు మాయని అరగదీసి..

పూనకపు నిద్ర జోడింపుని కట్టుకొన్న ఇంటిలో ఒకే శరీరమూ ,,. రెండు శ్వాసల తీరిక మధ్య ఎవరో భిక్షని వదిలి వెళ్లారు..

నా ఇల్లు మళ్ళీ కనబడలేదని తప్పిపోయిన పడవ ఏడవక ముందే .. ప్రాణ ముంపులు కాల్చి తెచ్చుకొన్న భయం వెనుక .. నేనై సర్దుకొని ఉండలేని నడక.

వేలాడిపోయాం.. నడుము సాగిన చలన శిక్ష వణికిన కథలో .. పాతుకు పోయిన నిద్ర తవ్వకాల కట్టడి మోసిన నాడీ జుంపీలు..

ఎవరూ కడిగిపెట్టిన ఇల్లూ కాదట.. చిత్ర రచన జరగని చోటుని తాగి...ఉరిమిన దేహ శిలలా కట్టడికి పగుళ్లు తీసిన కథన వేడికి..

నేనై విప్పి పెట్టుకొని..దేహ భూమిలో ఉండిపోయిన కాటుక తెరల నీటి ఒంపులు.. కల నిఘ్రుణ ఆది స్వసం లో ఊగే ఊపిరి మాయ చేసిన తాండవ గతుల ఉల్లడి...

చేరి సగపు నిద్ర ద్రోణుల్లో.. కలని మోసుకొని తిరిగిన బిక్ష .. ఇంకే రంగుని ఖాళీ చేసుకొని.. ఇక్కడే ఆగి నిద్ర చేర్చుకోలేదు.

ఆమె మాటలు వినాలనుకొన్నప్పుడు నాకు తెలుస్తాయి.. మసకగా నవ్వి.. కరిగించే నదీ కెరటాలని చెవులకి పెట్టుకొని.. పెదాల్లో మిణుగురుల కొండని మోస్తూ.. తీరిక లేని స్నాన గుండంలో పడి పడవలని తిప్పుకొంటూ.. దూరంలో సత్రం కోసం చెప్పి.. అక్కడే భిక్షని స్వీకరించి స్మశానం వేపుగా వెళ్ళమంటోంది.

....................

సత్య దూరంలో ఒరిగిన విశ్వ ఋణం .. కరిగిన చింతితాల కల బోరుమని.. ఉండీ లేకపోయినా నిద్ర గ్రహణాలు కరిగించిన కట్టడి మూటలు విప్పుకొని .. సేదతీరిన మట్టి పూడికలు.. అది అంతే ఉంది.. ఇంకో మాటకై ఆగిలేదని తెలుసుకొని..అక్కడే ఆగిన హద్దులే ఊడలని కలుపుకొని అడ్డుకొంటాయి.

సాధ్య బిక్షాల ఉరిమి మీద పడి .. కావలి పెట్టిన గ్రహణ కూడలి మోసి తెచ్చిన కునుకుని కట్టుకొని.. ఇంకిపోయిన కల ..

అలాగే చెప్పబడ్డప్పుడు .. నాకంటూ ఓ పేరులేదని .. తను ఏడ్చి.. కొండ పై నుంచి దూకాక.. ఏడు రంగుల గుర్రం పై వచ్చిన కథ.. కరిగిన నిద్ర చక్రాల మత్తుని కట్టుకొని .. పగగా ఋణపడ్డ ధూళిలో కొత్త కలల కట్టడం వెనక నేనే దొరికానని ప్రకటిస్తారు..

ఎలా ఒప్పుకోవాలని ఆమె కోసం చూస్తే .. మళ్ళీ కనిపించనే లేదు.

తిరిగిన రక్షలు.. కామన భూమి.. వంతులాడిన జ్వర దోష గుణాల పేడుక పక్కగా కదిలే ఇళ్ళని కప్పుకొంటూ.. లాంతరు చిత్రాలు పర్చుకొన్న మైదానంలో నా కథ రాసి ఉందని .. ఎవరో చెప్పి .. చూద్దువు రమ్మంటారు.

నేను ఒప్పుకోలేదు. తెలియనక్కరలేదు.. చేరుకోగలననే మొండిపట్టుదల ..

అదే కొంచెం ఎంచు మించు ..అలానే దూరం జరిగి.. చక్కబెట్టిన కల దీర్ఘ సన్నాహాల కూల్చివేతని కలుపుకొని.. ఇంకిపోయిన చూపుల సారణి...

వదులై పోయాం.. దూరం జరిపాం.. కంటి మలుపులో కలని వదిలి .. ఇదే దేహమని కొండలా పెరిగాక అదే కథని.. రెండో గుమ్మము సిద్ధమైంది.

అదే సగపు అమాసని పట్టుకొని ... నదీ పుట్టుక మార్చి తప్పుకొన్న నుదిటిలో పట్టుతప్పిన నడక చుట్టూ కమ్మిన కొండ బాటలు ఇంకెటో పిలుస్తున్నాయి.

......................

a. శత బిక్షల ఇల్లు ..అదే సమయ కథ.. చెవిలో కనిపించి..

అనిశప్త తరంగ దీర్ఘ ధ్వని .. పల్చని నిద్రలని నమ్ముకొని బయటకి రాల్చిన నాటక తెరలని ...మేకప్ తడిచిన మాటలని ... వర్ణ మాత్రలని నములుతూ.. తాండవ మోతాదులని... కలబడే నడకలని నెట్టుకొంటూ...

రుణ మూర్తులని కనిపెట్టి .. పీడన చలనని నెట్టుకొంటూ.. ఓపికలేని శరీర చిత్రాలని...

కలబట్టే హద్దుల్ని .. ఝాము పొద్దులే చెక్కిన మోడులని దేహాలని..

ఇంకిపోయిన చూపులని ... తేరుకొని.. రుణ ముహూర్త శత బిక్షల ఇల్లు ... గుమ్మాలని పొంచి .. పరి పరి విధాలని.. పాత్రలు .. అనుగమనా పరిరక్షా కుట్రలు తొల్చుకొంటూ ... దీపం చేరబెట్టిన ప్రశ్న ...

ఏది దేనికి మొదలు.. ఏది దేని లోపల అనుగ్రహంతో రగిడి.. కొంత దర్శన నిందల వెనక కనబడని ఝాము కొండల నదిని కట్టుకొని ,.. కలవడానికి మొదటగా పాటని అడిగింది..

అక్కడే తనింకా నిలబడే ఉంది..

ఏక బంధన ఊగిన శత బిక్ష పాదాలకి.. నడుములో మోసుకొన్న కొండల బరువుకి.. చలన రాద్ధంతా క్షేమ ముడిని .. పొడి చేసి కూల్చే నిద్ర విరుపు దోషాలకి.. కదిలే రుణ కత్తెరలా కూర్పుని మోసగించి.. తుడిచి పెట్టిన గతి చిత్ర గోళంలో మోసి తెచ్చుకొన్న ఒరవడి గుర్తులు..

ఇల్లు నిండుగా జారి .. మాట తప్పిన వీధులు.. కన్ను ముడిచిన పుట్టెడు దుఃఖపు .. అనుగ్రహం మార్చుకున్న తొందరలో మోసపోయిన కథని దాటుకొని..

ఎవరో పొగల చెట్టు వెనక కదిలి ముందుకు వస్తారు.. మాటని తొల్చుకొంటూ.. తీరికలేని ఆయాస కక్ళ్ల్లో పడి .. గుక్క తిప్పుకోని ముందర నిద్రల మధ్య ఊగిసలాటని కుదిపి.. చలన మూర్తుల ఊరేగింపులో పడి..

విచ్చిన కలకి నేర్పిన నది.. ఇంట్లోనే మొదలైంది.. ఆ గదిలో పులి తిరుగుతుందని చెప్పుకొంటారు.. ఎవరెవరోముఖం తెలియని అతిధులు.. తమ వ్యాక్యం ఇచ్చి వెళ్ళిపోతారు.. నిండు గర్భం కాల్చిన ఏకధాటి నిద్రలో కరిగే మంచు తూఫాన్ ..

మరలా చెప్పుకొన్న విస విసల పరిష్కృత ముట్టడికి నేర్పిన కథ ఊగిపోతూ.. చెలరేగిన అంపకాల కథకి .. వదిలిపెట్టిన గుమ్మలని తోడుకొని... పడవ రంగులు నింపుకొని వెళ్ళిపోతుంది..

ఖాళీ.. శత బిక్షల ఇల్లుని వెదుక్కొంటూ.. రుణ తాకిడి నిరాకరణ ముంపునీ కప్పుకున్న ఆయాస వానల కావెడ...

.........................

మరలా చెప్పుకోవడానికి లేని అదే సమయ కథ .. ముముక్ష వ్యతిరేకాల పక్కగా ఉండి .. చలన కలత లేవదీసుకొన్న దుఃఖ మర్మతకి .. సంకెల తెగిన హద్దుని బిగించి.. వదులైన కంటి రాత్రిని కరిగించి మరల తెలియని పడకని సర్దుకొని..

కుండలో నీళ్లు.. పడవని ముద్దాడే చేపలు

క్షేత్ర నీలంలో ఊగిసలాడే వెనక కొండలు..అస్థిమిత గర్భ సూత్రం కమ్మిన కలతకి దూరం జరిపి.. కొండలని కలుపుకొంటూ.. రుణ ఛాయలు కప్పుకున్న నదిని గాలించి పెట్టుకొన్న కెరటాల మధ్య కూలింది పోయిన నదుల ఇగుర్పుని దాటుకొని...

అతీత భిక్షకి చేరదీసి కాటుక రేవుల సందడిని తుడిచి.. దాహం ఒప్పుకొని.. నడకని ..

సంధి చేసుకొన్న దూర గ్రహణ చిత్తడి కణతల్లో .. మోసపు రంగుల కథని నేసిన కారణాలు విడిపోయి.. పల్చని దేహ దీర్ఘ గతికి .. ఉనికి పెట్టుకొన్న మడతల్లో వాన కుదుళ్ళు..

ఆమె నువ్వు ఎందుకు ఒప్పుకోవడానికి ముందుకు వస్తున్నావని నిలదీస్తుంది.

కూడబలికి .. నొప్పి తగ్గిన రాత్రిని లేవదీసుకొంటూ.. ఎక్కడికీ పోలేని చూపుని మంటల్లో తప్పిస్తూ.. కదిలే కథకి గొంతుని కలిపి పాడుకొని ..రుణ సేకరణ .. అందుచాపుడు నాళికల మధ్య తట్టిలేపుకొన్న మిస మిసల నాల్కలు..

అపవాదులు.. నిద్ర ఖాళీల మధ్య ఎండిన దీవులు.. ఇంకిపోయిన కునుకు.. మాట దగ్గర చేసుకొన్న ఛాయా క్రమ కట్టుబాట్లు.. అది ఎవరికీ తెలిసి వెనక్కి జరిగే నవ్వుగా లేదు.. చీకట్లో కరిగి తగ్గిన కథగా లేదు.. శ్రేయో స్పర్ధన మోసిన నిరాయు దర్శనకి చెరిగిన తేదీల మధ్య కాల్చిన ఝాము పూతల కలోమయం..

అనిర్బయం.. సర్దుకో చూసిన మాటలు.. కరకు సవ్వడి నిందలని కాల్చిన కాగితాల మధ్య .. అద్దకపు వర్తుల కథకి మోసి తెచ్చుకొన్న కునుకు..

వర్షిస్తున్న వరాల వెనక కాలుతున్న అడివి..

..................

చెవిలో కనిపించి కంటిలో నిండక ముందే .. దుఃఖ శిథిలాల మధ్య తిరిగే .. భిక్షక తీరుల రంగుని దుల్లగొట్టి.. సత్రాల బయట పాటల చెట్టుని కుదిపి ..

కలబెట్టి ఊరుకొని.. నిద్ర ఊటలని కలిపినా నిరోధ గతి చంద్ర ముఖాల చల్లబాటుని తోడుకొని.. సరి చెయ్యని పరాయి చోటులో మెట్లు కూలుతూ ...

వాన కక్ష్యల్లో తీరు చుట్టిన కథన తీరుల ఒగర్పుని కట్టుకొని.. దేహ తీర్థాల గట్టుని కొట్టేసి వెళ్ళిపోతూ.. మాట తీసుకొన్న బాటలో పడి .. నిగ్గిన అనుమతుల కట్టడిని కూల్చి ..

తలపడే రుణాల గట్టి నిండని కనిపెట్టి.. తూగు మరిగిన హద్దులే .. వదిలేసి కదిలిన తనిఖీ కథల నివ్వెరపాటుకి జోడించిన గోడలని కాగబెట్టి..

ఎవరూ లేని చితినింద మూటలని కట్టబెట్టి.. అద్దకపు నిద్రతీరాల కక్ష్యల్లో పడి .. తూలి .. ఆచూకీ అడిగిన కథలని కాపలా పెట్టిన రుణ బొమ్మగా ..

వెకిలి నిండలని కాపుకాసిన నడకని లాక్కొని .. ముడుచుకున్న ఝామ్ము చెలగాటపు తీరదాల వీధిలో కంటి సెగకి ఊదిన కల కాల్చి .. మరిన్ని దేహ గుత్తుల దుప్పటిని మరింత దళసరిగా కప్పి .. సగం తురిమిన చీకటిలో నది చీరని కడుతుంది.

మరింత మోత మోసిన కళ్ళాడి ఊపులో .. చాతీ గ్రహణాలు కూర్పుని నేసుకొని .. కదిలే రుణ వర్తుల ద్విముఖ సంచార మాయ కప్పుకున్న ఒప్పందాలు. .. భిక్షలు..

చెవిలో చేర్చిన శంఖం నిండా విలోమ ముఖాల పుట్టు కొలత.. తడబాటు మాసిన వాన రేవులో తన ఎంగిలి నేసిన తెరచాప .. లేపిన గాలి వాలుల మధ్య తప్పిపోతూ..

ఇంతకీ చెరిగిపోదని మాట ఇచ్చి కనిపించకుండా పోయాక .. అదే వినోమా మత్తుల ఇంటిని కాదని.. హోరు నడక.. ఆ లోతుల లోయలో .. చెవికి కట్టిన దర్శన ..

ఆది విలయ దూరంలో పాతరేసిన శ్వాస నడక తీర్మానంలో అదే గతిని మరిగించిన చూపుని నమ్ముకొని వాళ్ళు దారి తప్పుతారు.

............................

b. దుఃఖనీరుల గ్లాసు .. చెక్క కన్ను .. సాగిన టేబుల్

దృశ్య నివేద రాశులని కాల్చి.. శూన్య షరతు ఒరిగిన తడి పొద్దు దూరంలో విసిరిన కథ కలిసినపుడు ...పొంగిన సానులయ దీపజ్వరం తాగిన నిషేధ ఒంపుల్లో ...

తలపడే రంగుల పోలికని .. ఉరిమిన పాత నవ్వుల ఖర్చుని జమ చేసి.. చేతులు దులుపుకొని.. వీధిలో నిలబడ్డప్పుడు.. మహా మైదానం మై..

కదిలే కదలని ఝాము నడకలా ప్రతిక్రియా చిత్రం వెలిసిన దూరంలో ఒరిగిన కథగా ఉండిపోయిన ఇల్లు..

పైకీ .. కిందికీ సాగదీసిన నిశార మెడ ఒంపు చూపులని గుచ్చుకొని.. ఏదో బరువు.. అక్కడకి వెళ్లి చేర్చుకొన్న సన్నని ఆర్ణవ దోష సమీప వృత్త రాశిని .. మళ్ళీ దగ్గరకి తీసుకొని చెక్కుతూ..

కదలడానికి లేని అలార దూరంలో పడి రాలిన కంటి చెమ్మకి.. పీల్చిన అద్దాల గట్టుకి .. కూతవేటు దూరంలో వేడుక మొదలైంది.

వదిలిపోదు.. ఉక్కపోస్తూంది.. గసరదు.. కలిపి లాక్కొంటోంది.

ఎవరమూ వెంట తెచ్చు ఖాళీలని కట్టుకొని .. బయటకి రాలేం.. చప్పుడు పెద్దదై.. కుండలు నిండిన తెల్ల నీరు కొండలుగా పేరుకొన్నాక..

బోర్లించిన దుఃఖ నీరుల గ్లాసు ..పల్చని దుప్పటి పర్చిన నెలల దూరంలో సమాయింపు..

తలమాయించిన హద్దుకి చెదిరిన కథ మధ్యలో భూమి ఒరిగిన నెలల నొప్పికి కాపడం పెడుతూ.. కాటుకల భావి చుట్టిన అర్ధ నివ్వెర గతుకులు..

పొందిక తెలియదని .. నిష్ఠూరాలు ఆడాక.. బయటకొచ్చి పైకి చూసినపుడు.. నదీ రాకకి వినయంగా తలా వంచి నిలబడ్డ మహా దేహాల గుట్ట..

త్వరపడ్డ గాజుల నీటి మంట తెగిపడ్డ వంట.. వస్తాడనే కబురులో కాస్త శ్రద్ధ .. కాస్త నిరూప బొమ్మకి .. శ్వాస మలచి.. దీపం పెట్టిన ఇల్లు..

కొంచెం నీటి గోష.. సగం చల్లిన వర్ష శిలల గట్టుని తెగ్గొట్టి.. రెంటికీ చేర్చిన అవధి కంటిని వదిలి.. ఇగిరిన చిత్ర గానుగులా ఝాములో పడి.. పోలిక తుడిచిన దుఃఖ గాలింపు..

...................

ఎవరమూ రెండో వివరంలో ఆగి తొందరపడి లేదని.. కలిసి నీటి రాకడ ధ్వనిని మోసుకు తిరగలేదని.. గమనించి తప్పుకొన్న బయట ఇంట్లో కలసేసిన భయం చెమట నింపిన కదలికనే కట్టుకొందని...

చప్పుడు లేని పెద్ద సిగ్గు.. ఎంగిలితనం నేర్చిన బిక్షలో పడి.. ఝూము మార్చి తీసిన సగం దృష్టి నీరుల కథని అప్పగించి.. కదిలే నీటి సముదాయ ఊర్పయ ముఖాలని అద్ది.. కలిసి చేసుకొన్న ఒప్పంద ఖాళీలని కట్టుకొన్న మాటలు.

శ్వాస ఆడుతుంది.. నిద్ర జరుగుతుంది.. మాసిన కంట్లో నీరుని తీసి..గ్లాసుని నింపి.. రంగు కలిపి.. బొమ్మని కాన్వాస్ లాక్కొని ఆయాస చిగురుని నమిలాక..

దూర స్థావరమూ.. కలబడి నెరిసిన కంటి దోషపు నివార దర్శన ఖండంలో .. పోలిక నమిలేసిన ఝూము పొద్దు దీపం చల్లిన కవ్వింతని కనిపెట్టి...

నివరణ లేక చెక్క గదిలో .. మోగిన అలారం నమ్మలేక.. తలుపు కొట్టిన వేళ్ళు కనిపించినప్పుడు .. చెక్క ప్రతిమని చెక్క లేక.. శ్వాస చిక్కని టీ చుక్కలని పీల్చుతూ.. అమ్మకపు నిద్ర జారుని పోసుకున్న రెప్పల బిగువుని నానబెట్టి..

కాస్త ఆయాస సమయకి నిరూప దూరంలో పిండిన చీకటిని చేర్చుకొని.. ఇంకిపోయిన నిద్ర వేడిమి ... పగలూ నాదీ కాదు.. రాత్రి చెప్పుకొన్నా వినదు..

తీరు కాల్చిన వినికిడి చెదురు మదురు చీకటి అడుగుల కట్టడి రాల్చిన వాన గొడుగు కింద ...సంపద పోగుల నిద్ర సంచారి.. తన పాటకి కొంచెం నూనె పోసి ఇస్తే.. ఆ గుహ వెలిగించుకుని .. నిద్ర పోతానంటాడు.. ఊసులాడలేదు.

కనిపెట్టి నలిగిన అంచనాల వెంట కదిలే దీప నానుడి దగ్గరలో తిరుగుతూ.. కలల కీ ని పట్టుకొని.. తలపడే నీటి బెంగని వార్చి చెక్క కన్ను... ఇనుము కలిపి వంచిన మెడ .. నీరు కలిపినా చూటిన దుప్పటి..

పొలమారిన ఫోటోల బయట .. దీప సందడి చుట్టుకొని వెళ్లిన కంటి దూరపు నికారింపు ..

పోలిక వదిలి వెళ్లిన నాజూకు సవరణల కట్టడి కూల్చిన గదిలో .. ఇంకేం తెలియని నిరూప మైలాల స్నాన జారింపుని కట్టుకొని.. అటు పక్క వదిలేసినా నగరంలో సందడి మోసిన ఇనుపపెట్టె లో నేసిన చీకటి అల్మారా గుక్కపడి.. బావిలోకి దూకింది.

..........................

అదొక లాండింగ్ విసువల్ అని పెద్ద చప్పుడుని మూసి .. కళ్ళలో నవ్వు తుడిచిన చెమ్మతో.. లోపలికి రావడానికి అడిగి.. ఇంకేం చెప్పుకొని .. ఆశపుధార చిత్ర కవ్వింతని నిలుపుకొని.. నీరు పట్టిన గ్రహణ సంగతికి విషమిత సత్తువలని వడపోసి .. మూటలు కట్టి.. సాగిన టేబుల్...

ఇల్లుని జరిపిన పునాది మలుపులో నది కప్పిన మంచు జ్వరాల సుడిని కుప్పలించి.. హద్దు మోసిన గంటలకి చేర్చిన కెరటాల నీరుని సర్దుకొంటూ..

నవ్వు కాల్చిన మహా నగర దగ్గరలో కూలిన చిత్తడి భుజాల నొప్పిని తొరిపి.. కలకీ.. కవ్వించి నేర్పిన అంచులని పిండిన గోడలకి మేకులని ఊడదీసి.. ఝూము మోసిన కలకి సవ్వెలా దీపపు నీటి వణుకు జత చేసి.. కదిలే నిద్ర గున్నంలో సుడులు లేవదీసిన కథకి.. రెండో తలుపు లేదని .. అవకార చిత్ర సెరపుల పుట్టుక మోసిన గదిని ..

తీవ్ర భాషణ .. సగం తినేసి పళ్లెం.. ఆ మూలకి విసిరిన చెట్టు వెనక వేలాడే దుప్పటి.. ఇంకేదో చెబుతుందని భిక్షని అడుగుతారు.

ఇంకేం లేని ఇంటి ముందు వదిలిన నిలువు కొండల గాలిని నులిమి.. నది పక్కకి తప్పుకొని ..అలుక్కున్న చెమట బావిలో స్నాన చర్యల కప్పుడు రాతని తొరుపుతూ..

ఆ కొండల వెనక మండుతున్న ఏడు రంగుల నిద్రా కావాలని వెళ్లిన ఆమె.. మళ్ళీ రాక .. చూసిన చెట్లు .. తూఫాన్ ఒడిలో మరుగుతూ.. విరుద్ధ సాధనకి తెచ్చి చేర్చుకొన్న మంధన క్రియల నేర్పుని కట్టుకొని.. కదిలిపోతానని..

..........................

c. తడస్థ లేని ఉక్కపోత .. నిడివి మారిన గొంతు.. భిక్ష కలిపిన నిద్ర

అమాయ షరతుల చలన ధార .. మంత్ర స్థావర కంటిని కాల్చి .. నిరూప ఛాయలతో తురిమిన గతిని చెదరగొట్టి.. నడక మార్చిన కథలకి నేసిన రంగు ..

కబురు అందలేదని.. కంటి బరువుని సాగదీసి కదలికనే కట్టుకోలేదని.. నాలుగు చలన దిశలా చెమ్మని ఆరబెట్టి.. ఒడిలో పోసుకున్న నిద్ర జావరింతల పొంగు చల్లార్చిన దుప్పటి..

ఉడుకుతున్న కుండా.. కట్టెల దీపం.. నిద్ర పోయే నదిని జోకొట్టే సన్న వానల చప్పుడుని పాడుతూ.. నేను భిక్షకై గుమ్మంలోనే ఉన్నాను.

ఏమార్చిన చీకటి భుజాల బరువుని కట్టి లాగుతూ.. పిండేసిన నాలుగు ముఖాల ధూపపు ఇంటిలో కోసి తెచ్చుకొన్న చీకటి భిక్ష .. అదే వరం కురిపించిన కల..

నీపై ఉండిపోయిన కునుకు.. చలన గండం దాటిన కన్నులో .. కసి తీర్చుకొన్న వీధిని కప్పుకొంటూ.. తీరికలేని నిద్ర చాలనకి మెరిసిన మాటలని తాగి .. తూలిన కళ్ళకి మోసి తెచ్చుకొన్న కదలిక ..

శిథిల దేహం కడుపుకొన్న పగ .. ఎర్రని రెప్పలు మోసుకొన్న మాట.. తూగు సర్దుకొన్న దీప సవరింపుల మలుపులో పడి .. ఒకే నిండని కలుపుకొని.. మూసపోసిన పోలికల సెట్టిపేత..

నేను అదే చూస్తూన్నాని.. తన మాట తెరవకుండానే చెప్పింది.. వాళ్ళు కలుసుకొని.. ఝాము పలవరించిన ముఖాలని తెచ్చుకొని.. సర్దుకొన్న ఆవేశ షరతులు..

అదే అవశోధ గతికి రాల్చిన నాజూకు ముప్పుల కంటిని తీర్చి ... ఆవలించిన దేహ సాధన కప్పుకున్న మెరుపు.. ఎక్కి రాలిన మెట్ల పక్కగా తేలిక చేసుకొన్న ఝాము గొంతులు..

పడిపోయిన ఇంటిలో .. ఇంకా వంట పూర్తి కాలేదని.. చెట్టు చెప్పిన మాటలకి .. చేతులు జాచిన భిక్ష .. సాధ్య విపరీతంలో కట్టుకొని లేవదీసిన కునుకుని వడపోసి.. మాయలీనాయ షరతులు కనిపెట్టి..

ఒదిగిన భయ ఛాయ ముట్టించిన బరువులు ఏక బిగిన దాచుకొన్న కొండల పక్కనే .. ఇంకా సంతర్ప మొదలుకాలేదనే.. తాను కాన్వాస్ పైనే నిద్ర పోతుంది.

......................

అక్కడ మాటలకి తడిచిన చిత్ర ధ్వని కూర్చిన ఇంటికి పక్కగా తడస్థ లేని ఉక్కపోత .. ఒరిగిన హద్దుల్ని కట్టుకొని.. లోపల కట్టిన ముఖాలని రాల్చుకొంటూ..

పిసికేసిన చూపుకి విలవిల ఎగిసిన కట్టుకథని లాక్కొని.. పేజీల వెంట గాలి సంతతిని కట్టుకొని భిక్ష తడిచిన కొండకి మొక్కి.. ఇంకో పొయ్యి వెలిగించింది.

మళ్ళీ చేరదీసుకొన్న కదలికనే కనిపెట్టి.. అదే తీవ్రత గాలించిన చూపుకి చివర ఉండిపోయిన ఖాళీల చీకటి వదులుకొన్న నడకలని దాచుకొంటూ..

తీరిక మోసిన రుణ  గుండాల మెరుపు.. ఏదీ తెలియని చీకటి సర్దిన కలయికనే నెట్టుకొంటూ..

వెనక గుమ్మంలో చెట్టు వేలాడుతూ.. కాలే చీకటి వాగుని గొంతులో పోసుకొని.. భిక్షకి వెళ్ళాలి.. కానీ .. నా ఈ ముడి వీడడం లేదు..అని...

దోమతెరలు చుట్టుకొన్న కిటికీలు.. నిద్ర మూటలని కట్టి.. అక్కడ లోపల పాదాలకంటిన ధూళిలో బొమ్మ గీసి.. ఆ పోలికలు అక్కడే ఆరిపోయిన నల్ల గొంతులు వరదవా?

భాషను ముగిసిపోలేదని కట్టుకొన్న నడక ..సరి చెయ్యని ఉగ్ర ముంపుల చేదు గ్లాసుల్లో .. స్పూన్ పెట్టి తిప్పిన నవ్వు.. అద్దంలో వడపోసిన కలవరం..

రగిడిన చూపు నిడివికి చుట్టిన .. కలబెట్టిన .. కన్ను పట్టిన నలత వాగుల పొంగని అద్దిన చీకటి పై వాలి.. కరిగిన నింపు పోతలని నిప్పు మందలపు నాల్కలతో కలిపిన ... చెదురు మదురు మరుపుని కట్టుకొని.. ఆవల కలిసిన నీటి బజారులో కట్టడి చేసిన కునుకుని చేర్చుకొని.. ఝాము మోసిన కుంకుమ గుట్టల మధ్య.. అదే నేననే పొగల వీధి.

గడ్డకట్టిన గోడలని .. కిటికీలని వదిలి .. చూపు మడిచిన కంటి చెమ్మని కదలికనే కనిపెట్టుకొని..నిడివి మారిన గొంతు ...పీల్చి పెట్టుకొన్న సాధన గమనాలని చేర్చుకొని.. ఇరికించిన శ్రమని .. ద్రవ సాధ్య మున్కలతో..

పగిలిన గుమ్మాలని జత చేసిన లిపి చేరికలు మోసుకొని.. వదిలేసిన భిక్ష పాత్రల చుట్టూ.. మాసిన ఊపిరి రంగుల కలతని నేర్పించిన కదలిక పై .. కునుకు చల్లిన మాటలు.

..........................

వాళ్ళు సత్రంలో తొందరపడి .. కిటికీలని.. విరిగి పడ్డ చెట్ల మొండాలని ..మంట వేసి.. ఆ మూలగా ఒదిగి నిలబడ్డ నదిని పిల్చి.. కొంచెం దాహంగా ఉందని చెప్పి సిగ్గుపడ్డారు..

ఏదీ అక్రమ చర్యకి చేరుకోదు.. కదలికని విడిచి పెట్టదు.. వీధులని కలబెట్టి రుణాన్ని మోసుకొని .. వదులు గొంతుని కనుక్కొని ఆగిపోదు.

కొండ నానిపోయి దీవిని తలలో పెట్టుకొని .. కెరటాలని నమ్మి దాటుతున్నప్పుడు .. కలిసిన నిద్ర ఖాళీల ముప్పుతో కలుసుకున్న చూపులు..

ఎవరమూ లేము.. ఎక్కడా మాటని కట్టుకోలేదు. టీ గ్లాసులు సింక్ లో పడి ఉన్నాయి.. దుప్పట్లు చిరిగి.. మంచు పోసుకున్న ఝూము కమ్మేసిన పడవ .. గోడకి వేళ్ళాడుతూ..ఆమె అందులోంచి దిగి .. నాలోంచి కూల్చిన నడకని చుట్టుకొని.. అలవాటు లేని శిఖా నికర్ష గతులు.

హద్దు చెదిరిపోదు.. మాట విసిగిపోదు. వేగిరపడ్డ కునుకుతో కట్టడికి తెలియని పెద్ద నిప్పుల చలాకి దొరికిన గుహలు పాక్కొంటూ.. భిక్ష కలిపిన నిద్ర ..

ఎడారి పోసుకున్న గాలిని ..సంచీలోంచి దులిపి.. గుప్పెడు ఇసుకని .. ముందేసి.. నీళ్లు కావాలని.. ఇందులో ఉన్న బొమ్మ పోలికలని కనిపెడతావా? అని.

ఏదో అసాధ్య తమకం కప్పిన కలకి మెరిసిన రంగుల ఝూము.. అదే ఒక పక్క నీటి సజ్జని .. గుడి ముందు ఉంచి.. ఇంకేం చాటుమాటు రంగులు పోసుకున్న కలయిక ఇక్కడే గడ్డకట్టిన నిద్రలో పట్టు దులిపిన కెరటాల జూలుని కనిపెట్టి.. పిండుతూ..

అది వెళ్లి ఎక్కడ ఆగిందని నేసిన కంటి మీగడ స్వరాల కూర్పులో .. కొన్ని ఎంగిలి మాటల భిక్ష చెదిరిపోతూ.. అదే వివర్ణ కూల్చిన జంట మోడులు.

............................

**d. కలవార్చిన  వంటిల్లు .. ఆది అతిథి.. భిక్ష పండిన చెమట సెగ**

ఆకలి.. నిద్ర సంధికి చేసిన ఒప్పంద నిద్రలో పడి నిలదొక్కుకోలేని భయ దీర్ఘన ఒంపుల్లో .. పూడిక తీసిన కథలని కట్టుకొని.. నది వదిలి పెట్టి వెళ్లిన పొయ్యి పక్కగా కలవార్చిన  వంటిల్లు..

ఏదో చెప్పుకు తిరిగాం .. విసిగిన దేహ తీరుల చిత్ర దూపుని .. పొగల్లోకి ముంచి.. అదిమిన ఝూము కట్టడికి .. మోసి తెచ్చుకొన్న కంటి చూపుని కడిగి .. చిత్ర సంధి కాల్చిన నడక..

పోతూ పెట్టి కథలని కాల్చి... ఎవరమూ లేనని ఊరుకొన్న ఇంటిలో కదిలే బొమ్మ రంగుల వెలిసిపోత.. సమ్మిడి..అదే అనుకోని ఉండిపోయిన కంటి ధారణ చేసుకొన్న పునాదులు.

ఉబికిన నీటి జాగార మూర్తుల కలయికనే తీర్చుకొని.. ఇగిరిన గొంతులో విశ్వ నిరాకార శూన్య మత్తెర కప్పుకున్న ఝూము కొసలకి చేర్చుకొని పండిన లోయలు.. దిగుడు భావి.. నాభిలో గుచ్చి వెళ్లిన చెట్టు..

గుడి ముందు కాళ్ళు చాపి ఒరిగిన చెట్టు.. కనబడని చీకటి మోసిన కథలతో .. తెల్లార్లూ కలబెట్టుకొన్న రంగుల చాపం కమ్మిన చిత్ర ధ్వని కదలికనే కడిగి.. అటు పక్కకి లాగి దాచుకొన్న మాయ..

ఆదమరుపు చేతనకి చుట్టిన చీకటిని పక్కకి లాగి .. దేహ నెమ్మది దుఃఖాల కంటి నెరుసుని ఊది.. ఎటూ చెదిరిపోని కాస్త దేహ మర్మిక చప్పుడు కలుపుకొని .. సంతర్ప ముసుగులు కింద లేవదీసుకొన్న అనుమానాల పోగు..

సమాహారణ.. ధ్వని పోగుల గల్లంతు కట్టుకొన్న రుచి పాత్రలు తొలచి.. మిగిలిన సాయుజ్య తెనుపుని పట్టుకొని.. ఇంకిపోయిన నాలుగు కొండల కట్టడి రాతకి దూరం జరిగి తలపడతారు.

నదుల పూడిక .. కలతకి నేసిన సాధ్య దూరంలో మోసి తెచ్చుకొన్న నిద్రల వణుకుని కట్టుకొని.. తడిచి రాలిన ముఖాల మధ్య సందడి కలిపిన నడకలు.

అక్కడే ఆగిపోవడానికి లేని నడక.. ఆ చివరి ఇంటిలో జోలె పండిన భిక్ష ..

ఆమె దుఃఖం తెరిచి.. పదవికి రంగులేసి.. ఈ అర్ధరాత్రి నా యాత్ర.. కొన్ని దృశ్య చితుల మసక కమ్మిన ఆధారం కూల్చి.. అంపకాల లేని ఇల్లు.

..................

సమయం అంది పోసుకొని.. ఇంటి నిండా కదిలే సన్నని పొగల దుమ్ము అతికిన నడక.. కదిలే దూరమూ.. కరిగే చూపుల మధ్య ఒరిగిన నిందల గట్టు..

సంబరం కట్టుకొని .. ఒరిగిన నదీ ధారణ .. గుప్పెడు ఎండు మాత్రలు కరిగి నేల రాలిన కునుకుని వడపోసి .. అక్కడే పండిన నిద్ర పొయ్యిల మధ్య అడివి తెంపిన చెమట చుక్కలు.

నేను విడిగా ఉండిపోవాలి.. మార్చి చేసుకొన్న శ్వాస పోటుతో.. కొత్త గది చిత్ర వాకిలిని కడిగి ముగ్గు పెట్టి.. గుమ్మంలో దీపం పెట్టి .. కబురు ఊరికి చెప్పాలి.. అతను ఆది అతిథి.. అని..

ఆనక నవ్విన కదలికనే కనిపెట్టుకొని.. ఝాము నిన్నొది మోసి తెచ్చుకొన్న కుదురు రంగుల పూనకంతో .. వివిధ ఛాయల ద్రోణుల్లో .. సేకరించిన భిక్ష ముందు.. ఆది అతిథి..

చెలరేగిన కంటి రొప్పు.. మాట తీసుకొన్న చంద్రుడి నిద్ర గుట్టలు.. ఎక్కువ కానీయని ఆయాస సర్దుబాటుకు నొప్పిని సరిచేసి కుదిర్చిన కునుకు..

ఎవరమూ ఇంకే చప్పుడుని నంజుకొని మిగలక ముందే .. అతను స్నానించిన ఎర్రగా మారిందని ఎవరూ ఎవరికీ ఎవరమూ చెల్లుబాటు కాని దూరంలో పడుకొని.. ఒడిలో పండిన చిత్రిత ఆనవేతల రంగు చిదిమి ముఖం పులిమాక .. అదే సాయం దొరకని వేడి బొమ్మల గుట్టు..

లోపలి తెలిసినప్పుడు .. తెలిసిన దారికి నిర్ణయాల తెగింపుని కట్టుకొన్న నిషిద్ధ జ్వర దీపాలు. ఆయాసంతో చెబుతారు.

అదొక చెమట కొలిమి.. ఆకలి గుండం.. ఎక్కీ దిగి వెళ్ళిపోయిన మాయల గట్టు.. తీరిక లేని అవసతః భాషణలో మోసి తెచ్చుకొన్న కదలిక ..

కళలు ఉండిపోయిన భిక్ష పాత్రని తాకగానే.. పాత చుట్టుకొన్న లోయ నీళ్ళని తాగుతూ.. మంచు గాజుల చేయి తురుముతూ వడ్డన ..

నా శ్వాసని ఎటూ వదలలేను.. నా చూపుని విడిచి పెట్టలేను.. ఈ దేహం మరిగిన దూరంలో ఇంకా తన దుస్తులు శుభ్రం చేసుకోని ఆది అతిథి ..

..........................

శ్రమణ కూర్పు చుట్టిన ముడులని బిగించి ,, మాట చల్లిన కథకి నేర్పిన ఒంటి గడపలకి .. లేవదీసిన ఆఖరి గడువు తొందర పెట్టి.. ఇదే సంధి తీర్థాల కదలిక నేసిన కంటి రేవులో ..

సమయ నిరాకారణ విరామంలో పడి .. కత్తి దూసినా కథకి.. మోసి తెచ్చిన వంట ఇల్లు పక్కాగా పడవ.. గట్టి కేకాని ఒత్తి పెట్టి.. కళ్ళలో పోసుకున్న మంచు జాడల నైరుతి మాయంలో ..

అదే చిత్ర పోలికల రొప్పుని ఊడ్చి.. గాలించి పెట్టుకొన్న రుణ పడకలు..

అదే ద్రుదశయే మోసిన చలన కావెడ బరువుకి .. నెట్టుకొని ఉండిపోయిన కాగితాల ఝామూ..

భిక్ష పండిన చెమట సెగ ... ఆది భ్రమణ కరిగిన తలపోత పూడికలు మధ్యలో కదిలే నిర్ణయం..

ఏకమయ్యే పోలికలని చిక్కుకొంటూ.. నీరు పట్టిన ఆయాస చీలికలు.

అరిగిపోయిన కాళ్ళని కలుపుకొని.. తధార్ధ గుట్టు చప్పుడు నసని కరిగించి .. పోతపోసి ..అప్పగించుకొన్న ఇల్లు ఊడిపడ్డాక.. భిక్ష పండిన చెమట సెగ..

ఎవరమూ అనుకోని మిగలలేదని.. కాల్చి మోసుకొన్న చిత్ర తీర్ధంలో పడి రాలిన కథలని పగలగొట్టి.. ఊరుకోబెట్టిన కంటి శ్రమకి రెండో మెట్టుని తొడిగిన శాప గండాలు.

ఆది గర్భ నివాళి మోసిన భిక్షా వీధి తడిచిన కరకు గొంతులో.. ఇంకేం తెలియని తొలి వ్యాక్యం కాపుగాసిన పూనకాలే మధ్య ఇరుక్కొని.. హద్దుని తిరగరాసి.. కళ్ళలోకి దిగిన కథని దాటుకొని ..

అక్కడే ఉండిపోయిన ఇల్లు .. మళ్ళీ చేర్చుకొని కథల బయట ఉంచేసి ఊరేగింపుతో.. అదిమిన కంటి సూత్రాలకి .. చెదిరిన కాటుక పోట్లు..

ఇంకొంచెం వివరం కట్టుకొన్న విభేద రహశీతల గట్టుని తెగ్గొట్టి ..అదే నీటి కొండ మోసిన కంటి పోటుకి నేసిన నురుగు కెరటాల కన్నుని పగతో అరగదీసి..

ఉండిపోవడం తెలియని కంగారుని నేసుకొంటూ.. పీల్చిన చిత్ర రధాల గొంతుకి దేహమిచ్చి పాటని విన్నప్పుడు.. ఆమె భిక్ష పండిన ఇల్లు కనిపిస్తోంది.

....................

## 2 CHAPTER

## గమ్య సార్జన స్త్రీ.. విలోమ సానునయ బిక్ష ( Woman )

విలోమ ధ్వనిలో శంఖ సాంద్రతలు.. నెరిసిన జుత్తు మండలంలో మోసిన కథలు.. గుమ్మాల బయట ఆవహించి సినిమాహాళ్లు.. బజ్జీ కొట్లు .. బర్గర్ .. పిజ్జాలు.. కలిపి పెట్టిన కునుకు నిడివి ముఖాలన్ని పొదవికొంటూ.. సమయ శిధిల నేర్చిన మలుపు వంతెనల్లో ... మొవ్వు విరిగిన నవ్వులు..

అదే ఇక మొత్తమై.. చేరదీసుకొన్న కన్నుని కదిపి.. పొంతన లేని అవకార చుట్టిన కవ్వింపుని కరగదీసి.. ఉండాలని అనుకోని మాటకి.. గర్భ రవ్వని అతికి ... హడలించిన కంటిశాలలో ఖైదీ మరుపు చువ్వల వెనక.. సొమ్మసిల్లిన మూటలు.

రంగు కాగితాలు.. మర్రి చెట్టు ప్రవాహంలో మోసి తెచ్చుకొన్న నిద్ర కొండలు.. వాలిన దుఃఖపు గొంతులో తడి రేగిన అవస్థలు..

తానొక నీటి మొక్కై.. కదిలే నిద్ర గ్రహణ తనిఖీలని చుట్టుకొని.. ఇంకిపోయిన ముఖాల రజ్జుని సాయంపట్టి పోత పోస్తూ..

అనుగ్రహి మోసిన నిందల మధ్య కూరుకు పోయిన చలన బరువుల తాకిడిని.. జోడించి వదిలిన కంటిలో పొడి చేసిన కట్టుకొన్న సిద్ధ నిద్రల ఆవాహిత కలతని పాడుకొని .. ఇంకేం అని చెప్పుకోలేని కథకి దూరం జరిగిన ప్రయాణాలు.

హాస్పటల్ లో జనన రికార్డు లని అనాథ భిక్షల వడ్డన .. నీటి రాతలు .. తడి గొంతు .. సంధి ముడుల కీడులు..ఉన్నప్పటి మెట్లకింద జార్చుకొన్న మెత్తని స్పర్శిక రెప్పలు కూర్చిన బీడు భూములు... తనక్కడికే రమ్మంది.. గుడి చల్లార్చిన మంట వెనక జాజుల గుండం .. పరిమళ చిగురుని రాల్చే చోటికి..

తను ఉంది.. పునరుక్తి నిద్ర సాపేక్ష ధ్వని చెమర్చిన కాపలాలతో .. ఒక గర్భ గుడి చనిపోయిన చోటు చూసావా ? అంది..

నేనేం మాట్లాడ లేదు.. అక్కడ కిటికీ నుంచి బయటకి విసిరిన డస్ట్ బిన్స్ లో ఎన్నో స్త్రీ పిండాలు.. లేబర్ రూమ్ అరుపులు .. కఠిన నివాసి ...

ఎండిన మొండి మరకల చీకటి చల్లారి పాకుతూ... నేను చూస్తూండగానే తను ద్రవీకరణ చెంది కుండలో సర్దుకొంది.. ఆయత్న నిలకడ .. వచ్చీ పోనీ కదలికనే నేసిన చీకటి తర్జుమాలో .

.దేహపు వాసన తనదేనని చెప్పాక.. గొంతు పండిన కునుకుని తాగి.. పగిలిన మధ్య రాత్రపు ఒద్దికని నలిపి..

కల కోరిన రుణ విహీకరణ కప్పుకున్న నడక .. అక్కడ ఆగి ,, ఊపిరి పొడుచుకొని...

వెనక్కి మోసిన చివరి నలకల కంటిలో పగిలి.. దృశ్య నిహీకరణ..

నేను తలపై పెట్టుకొని నడుస్తున్నాను.. ఆ కుండ బయటకి చెమరుస్తుంది..

నాకిది చాలు.. ఇంకే జన్మ భాష్యాలు వద్దని మోసి తెచ్చిన కునుకుతో.. అద్దకపు చీరలని సర్ది వెళ్ళిపోయిన స్నాన గుమ్మాలని మోసి .. కాల్చిన కంటి రాతకి మళ్ళీ తెచ్చి కూలిపోయిన పాదాలు.

.........................

తాండవ శకలపు పలకరింతని నానబెట్టి .. కలని నూరి పోసుకున్న రంగు నిడివి .. కదలిక ఊరిపోయిన నిర్భయ సాంద్రతలని కలబెట్టి .. లాలించి నేర్పిన చక్రాలు..

చెమ్మ పరిచిన నినాద దేహపు మరకలని కట్టుకొని.. శరీర గుట్టల్లో.. సాగదీసిన సాధనా ముగింపు చిత్రాల గురిని తప్పించి.. సవర దీసిన కథకి .. రెండో మలుపు లేని చేతులని తిప్పి కొట్టి..

కొన్ని తెల్ల దుప్పట్ల మధ్య శరీర విడి భూమి పరిమళం తాకి ,..

రాత్రంతా తడిచి.. దుమ్ము కప్పిన అలసిన రాత్రపు ఓడలని వదిలి .. నీటి కూల్చివేతల పక్కగా గర్భ సముదాయాలని దాటిస్తూ..

అదే అని తెలియడానికి దూరం లో ఏదో ఆగి ఉంది.

చెమర్చిన అద్దకపు ఎండలో కరిగే దేహ వలయపు సిద్ధడి సగం మోసి.. సగం విడిచి.. కథలోకి మార్చి పెట్టుకొన్న తర్జుమా దేహాల ఉనికి మాసిన గోడలని కాన్వాస్ లతో నింపాక..

వివరంలేని రెండో సగంలో కాస్త ఎంగిలి పడిన నిశ్చయ నిషేధ కూర్పులో పడి తప్పుకు తిరుగుతూ..

ఆయుః మకిలి నేర్చిన కథలకి.. వినిపించే కఠిన రాత్రుల కౌగిలి పోటుకి.. శ్రమకీ .. అందిపోసుకొన్న ఝాము పొద్దు గదిలో నేసిన శ్వాస తలల కూర్పుకీ..

పట్టి లాక్కెళ్లిన మలుపులకీ.. మడత పెట్టిన కళ్ళ దిగులు మూర్తుల స్థల నేతకీ .. పట్టుతప్పిన నడకని చేర్చిన అంచు చివర బాల్కనీ లో .. సమయ దీపం పట్టుకొని .. గొంతులోంచి లోపలికి దించి..

నేనిక శాశ్వత భిక్షనే ఇచ్చేసానులే ..అని .. దీర్ఘ మైలకి శరీర రంగులని దులిపి..

మాటల చివర పాటని కలిపిన దోష సాధనాలు.

వశీకరణ నాటికి చేర్చిన శ్వాస సంబంధ కూర్చిపేతని తోడుకొని.. దున్నేసిన కథలకి .. ఉగ్గబెట్టిన కన్ను బయట ఆరబోసిన వాన జడల కథకి .. కొన్ని గుమ్మాలని జారబెట్టిన వెన్నులో.. నువ్వే..

లేవలేవని అనుకోని చేర్చుకొన్న మధ్యస్థ రేవుకి .. మూసుకొన్న గేట్లని వదిలిపెట్టి... ఎంత పిల్చినా వినిపించుకోని చిత్ర సూక్ష్మ నటనకి .. చేర్చిన నిశ్వాస స్థిత్యంతర కాటుక పిల్లలు విరిగి పడి..

కుండ పగిలిన క్షణం లో ఏ అరుపు లేదు..

నా చుట్టూ ఉన్నా అనీ మెరుస్తూ.. మహా నాదపు సాంద్రతర మైదానంలో మొదలైన విలోమ సానునయ బిక్ష ... అదే ఉంది.. అది అలా కావాలనే ఉంది.. అలా అడిగినందుకు తెలుసుకొనే దూరంలో ఆగి మళ్ళీ చూడడానికి ఉంది..

సర్జరీ దేహాలు.. వచ్చీ రాని అతిథి నిద్రల బయట .. తను మరో ధ్వజ స్తంభ చాయగా కనిపించి.. నాలోకి కాలిపోతూ.. విసిరి పారేసిన వెన్ను ముక భిక్షగా ...

ఏ గోళ ప్రదిక్షణ ఆగిపోలేదు.. ఏ నిరంతర ప్రయాసలోని కంటి పాత తెగిపోలేదు.. ఎవరి లోపల ఉంచేసిన జన్మ వాకిలి తవ్వి లాగేయలేదు.

సనునిత్యత అలుముకున్న మరకలని తుడిచి.. లాక్కోలేని దేహ సిద్ధత మడిచి పెట్టిన కంటిలో .. తీరిక చేసుకొన్న శూన్య సమోక్య .. పై ఎత్తు గొడుగులు పట్టుకొన్న బరువు చుట్టూ .. మహా బిక్షగా గర్భం.

..........................

**a.రైలులో బొగ్గు బొమ్మ .. చీకటి గొడుగు .. ముగ్గురు స్త్రీల భిక్ష**

జరిగి దగ్గర చేసుకొన్న మాటలని తాగి.. తూలిపడ్డ దృశ్య చిత్రాలని కడిగి.. హద్దుని మరిగించి పెట్టుకొన్న కథలకి నేసిన చీకటి గొడుగు ,,

ఊరట పెట్టిన గుడి సాయంత్ర దీపాల నదిని కలిసి.. అక్కడ వేడుకకి రమ్మని.. గొడుగుని అక్కడే ఉంచి వెళ్ళింది..

కొన్ని మాటలు చేర్చుకొన్న వీలు నిద్రల బాహులింత మోసిన కథతో .. ఇంకేం కాని నీటి తనపు మంద్రతని సరిచేయక ముందే .. మాట సగం విని పగతో వెళ్ళిపోతారు.

తను అనునయ బిందు స్వేదం నమ్ముకొని .. బిడ్డనిచ్చాక .. సాగు చేసిన శ్వాస అరల్లో ... దిగులు చుట్టిన కథల పిలుపుని కనుక్కొని రాలిన ముఖాలన్ని తడిపి.. నిలువు గొంతు మధ్యలో కూర్చొని లేచిన దృష్టి కలతని నేసుకొన్న కల ...

ఊపి చూసి.. నిద్ర జరిపిన వాన కొండని ఆరబెట్టి.. చీర ఊదిన గాలి గుండంలో చిక్కుకు పోయిన దేహ నిగురు పోతలు.. చుట్టి పెట్టుకొన్న నిద్ర దోసిలి పంటలు..

అదేం జరగ లేదు.. తను మళ్ళీ వెనక్కి వస్తానని అనలేదు..

నమ్మి కూర్చోలేను.. గ్రహణ దర్శన చేసిన నిద్ర ఆనవాళ్ల బయట కదిలి పోగొట్టిన కునుకు కదిపి.. వడపోసిన శ్వాస ధార ...

ఏక స్వయం పట్టుకొని వెళ్లిన దేహ సవరింత కదలికలో .. కొత్త నిసురు ముసుగులు మోసిన నవ్వుల ఛాయాదీవి వెనక .. వెన్నుని కాల్చిన వాసన ..

వాన గొడుగు తన దేహమై .. మార్చిన గతి నిరోధ వియుక్త తమకం .. అలిసి పోటు పెట్టిన నిరోధ దీపాల కింద అలమిన గది త్రిభుజాల కొలతని జోడించి చేర్చుకొన్న కక్ష్య ..

పడి లేచిన కెరటాల బిగువుకి కుచ్చిళ్ళు సర్దిన పడక .. అదే నిశ్వాస సంధికి లేచిన అనుమాన హద్దుల్లో పడి కలదిరుగుతూ..

ఆయాస సగం ఊరుకోలేని దుఃఖ సర్దుడు కథలకి నేసి తెచ్చుకొన్న గాజుల కొండ.. దుఃఖం కలిపి పోసుకున్న స్నాన దేహానికి స్పర్ధని గుచ్చి..

మరో కాన్వాస్ వెనక గొంతు సరికానివ్వని పాటతో.. ఎంగిలి వాన కురిపిస్తూ..

నేను నీతోనే ఉన్నాను.. నీలోనే ఉన్నాను.. కాని నీకై మాత్రమే లేను..

నా తల గర్వంతో దిగుతుంది.. నమ్మకంతో కరిగి.. ధీమాలు నలిగి.. నిశీర మాయార నిగ్రహం కమ్ముకొన్న శిధిల నిఘాయ రక్షని చేరి సగమై విడిపోవాలని చెప్పి వెళ్ళిపోతారు.

.....................

విడి విడిగా ఎక్కాం.. కదులుతున్న రైలులోకి.. గుండ్రంగా .. వెనక్కీ .. ముందుకీ తిరుగుతూ .. ఎంత వెదికినా బోగీ దొరకనే లేదు..

చెవిలో వినిపించింది.. అక్కడేదో బొగ్గు బొమ్మా...అని.. ఆ తర్వాత వణుకుతున్న మసక చూపు తప్ప .. ఇంకేం లేదు..

ఉండదని తెలిసినా .. నమ్మకపు రెండో సెగలో మార్చి తెచ్చుకొన్న చలన గర్భ పూర్ణాలు .. మోసి తెచ్చిన వర్ణ మిలాయతని కలుపుకొంటూ .. బుజం మార్చుకున్న జాడలు..

గసిరిన నిద్ర మిగులు రైలులో.. ఆమె నా కక్ష్య చుట్టూ .. అనుగ్రహం కోసం తిరగాల్సిందే..

వాంఛ నిరశించాలని నేనెందుకు అంటాను?

జడ గుప్పిన బొగ్గు బొమ్మ కథని పక్కకి జరిపి.. కిటికీలోంచి .. వాన వీధిని చూస్తూ.. మరణం పుట్టుక వెనక దాచిన నీటి కణం.. కళ్ళకి ఈ బరువుని వేలాడదీసి.. ఎందుకలా నిద్రని కరిగించేసుకొంటావు?

ఏదీ అటు.. ఇటు కాని .. నిండల గట్టుని అందుకోక ఉరుముతుంది.కసురుతుంది..

కమ్మేసిన పుట్టుక వాలులో కుండలు జారుతూ.. కుమ్మరించిన వాన గ్రహణ తీరుని వెదికి పట్టుకొని.. సవరించిన కంటికి చేర్చుకొన్న ప్రయాణ నిధి..తవ్వకాలు..

అనీమాయ రార్ధన కాల్చిన కొత్త కబురు నిందని పట్టుకొని .. వాళ్లంతా ఆ బొగ్గు బొమ్మ చూడాలంటారు.. దాని వెనక తను లేదన్నా వినరు..

కలిపి చుట్టిన మంద్రతలకి దూరంలో అదే రైలు తలకిందులుగా పైకి ఎక్కుతూ.. ఆమె దేహ స్ఫురణ మోసిన కలకి గుహని జత చేస్తూంది.

అదే నా అసలు సవరింతా ,, అని నమ్మి.. ఉండిపోయిన ఖాళీలని కట్టుకొంటూ.. నింపేసిన కథల వెంట.. పట్టాలు లేని శూన్య మాయావి పేర్చిన మట్టి పెళ్లల మధ్యలో చేదు మాటల కక్ష్యని నెమ్మదించి చెప్పుకొన్న కల కోసం ఉంచలేక అద్దుకొంటూ.. నిలవడి రాకల తొందరని మార్చిన తాళాల నీరుని కరిగించి.. అవధికి రెండో గుమ్మం లేపుతారు.

....................

అక్కడ ఆగినప్పుడు .. బిక్షకై క్యూ చాలా పెద్దగా ఉంది.. కాలు నలిగిన రైలు కేక పెడుతుంది.. ఆ స్టేషన్ నుంచి బయటపడాలని..

ఆ స్టేషన్ నుంచి బయటపడాలని.. విడి విడి చప్పుడుతో కూలబడ్డ బోగీలు.. కళ్ళాపి చల్లిన కిటికీలు.. నిషాని కలిపి మండుతున్న పాంట్రీలు .. అంతా కలిపి నేనై చెప్పుకోని కంగారు..

నేను పరుగున రైలు అందుకున్నాను..

కానెందుకో.. అది నిలువుగా పరుగుపెడుతున్నట్లు లేదు.. ఏదో గుండ్రని వలయ చక్రంలో.. రైలు అందుతుందా? అందింది రైలేనా?

వాళ్ళు ముగ్గురు లోపలే ఉన్నారు..

నిర్జన దేహ రేఖ వలయాలుగా మారి.. మూడు .. మూడు వర్ణాలుగా విడి విడి అల్లుకొన్నట్లు.. వాళ్ళు ఒక్కొక్కరు .. విడి విడిగా లేరు..అలాని అల్లుకొన్నారని అనిపించడం లేదు.. మాట ఆగిపోతుంది.

నేను వెర్రిబాగుల ముఖంతో చూసినపుడు.. బొగ్గు బొమ్మల వేపు చూపించి.. నువ్వేగా రమ్మంది.. అన్నారు..

బోగీ నిండా నీళ్లు.. నేను వాళ్ళ చుట్టూ ఈదుతున్న.. ఒక్కరే ఉన్నారు..

ఏదో నది అడుగున వెళుతున్నట్లుగా అర్ధమౌతుంది.

నా పొట్ట దగ్గర ఆమె నోరు ఉంచి.. ఊదీ ఊదగానే.. నాలో ఒక బలమైన కెరటంలా తగిలిన తిమ్మిరి.. మంచు పెళ్లల మధ్యలో తాడు బిగించి వదిలినట్లు నొప్పి..

ఆమె లోకి అతి కష్టం మీద చూసాను..ఆమె కళ్ళలోంచి ఒక దీపం కిందికి జారీ.. బొడ్డులోంచి లోపలి వెళ్లిపోయింది..

నీలోపల ప్రాణ పిండం వదిలాను.. చుట్టూ.. నా శ్వాస రక్షని కట్టాను..

ఆమె చెప్పడంగా లేదు..ఆమె ముఖాన్నే నేను చూడలేకపోతున్నా .. నాలోపల ఆ మాట కరుగుతుంది.. వింటున్నానో లేదో తెలియడం లేదు.

నేను ఆమె కాళ్ళని పట్టుకొని.. ఇంత పెద్ద భిక్ష.. నా అర్హత అనబోయే లోపు.. తల పగిలేంత చప్పుడు..

తను లేదు.. రెండో స్త్రీ.. నేను ఇచ్చేసి వెళ్ళేది భిక్షని .. ఇది తినడం పూర్తయ్యేవరకు .. పాటని ఆపొద్దు..అని.. అదిగో .. ఆ కృష్ణ బిళం చూసావుగా .. అది అంతా నిండిపోవాలి..

యుగాలు గడిచిపోతున్న దేహ శిధిల రాక చీలిపోతున్న .. ఏదీ పూర్తి కాలేదు..

ఆమె వింటుందా .. విని ఊరుకొందా .. వింటూ..ఏమీ చేయలేని నిస్సహాయ రార్జన..

సృష్టి తగువులో మూడో స్త్రీ..

నా లోపల రక్తమంతా ఖాళీ అయ్యి.. నొప్పిని మోయలేని కళ్ళతో.. దుఃఖం నెరిసిన చూపు మళ్ళిన చూపు నిసుగుల అలసమతో ...

నువ్వు సదా ఉండాలి.. ఆ మూడో స్త్రీ పేలి కణుపుల్లోంచి .. నిప్పులు కురుస్తున్న .. తానె ఒక నిప్పు పుట్టలా మారిన .. నీ చితి ఇంకా సిద్ధం కాలేదు..

ఈ రైలు స్టేషన్ చేరడానికి .. ఇంకా శతాబ్దాలు కావాలి.. నువ్వు పాడుతూనే ఉందని.. తేనె పోసి.. పెదాలు అద్ది.. నుదిటి లోకి మారుతున్న దీపపు ఒత్తిని తోసి..

ఇక ఎవరూ కనిపించలేదు.

...................

b.కలలో శ్వాస నిర్యార .. భిక్షా జోలె .. రెండో జుత్తు పూడిక

ఆది విశ్వన కలబెట్టిన దుఃఖ రేవింపు పట్టుకొని .. దూర మోతల కన్ను చివర నేనే ఉన్నానని చెప్పినా .. వినబడని గుసలని మూటలు కట్టి.. ఆ మూలకి చేర్చి.. పాడుబడ్డ రైలులో దాచుకొంటున్నప్పుడు..

ముసిరిన వానకాంతిలో నేసిన గాలి చప్పుడు కొండలు ఆవలిన కథకి ,, రెండు మలుపులుగా లేని కథన రాశికి లోపల అడుగుని కుదిపి.. కుద్దలించి.. మాట మార్చి.. తనొచ్చే చోటు అబద్ధం చెప్పి.. నిరూప రాజీల కట్టుని వాదులు చేసుకోని.. భయ ఊరణ..తాకిడి పూనకాలు

వెయిటింగ్ రూంలో .. ఏసీ ల నుంచి రాలిన మంచు ఊలల అఘూద గండం లోపల .. ఓ తామరాకుపై.. నిద్రిస్తూ తను.. గాలి శిధిలం శిలాపంలా చుట్టూ తిరుగుతూ..వేలికొసల్లోంచి జారుతున్న చేప పిల్లలు..

ఏం కావాలని అడిగిన .. ఏది అడిగితే ..ఏది కూలిపోతుందోననే భయం..

చుట్టూ నీరు.. నిలువు గోడల్లా నిలబడి.. ఆ ఎత్తు ఎక్కడ ఆగిందో తెలియడం లేదు..ఏదో ఆకాశంలోకి చుట్టుకు పోయినట్లు.. నిలువెత్తు భగాయ వెల్లువలు ముంచేస్తూ ...

నేను మాటల సంతకం తీసుకొని.. కొంచెం రగిడిన నొప్పిని కలిపి .. తెల్లబోయిన కథకి పోతపోసిన బొమ్మల మూతని కట్టి.. ఊపిరి గుద్దిన గర్భం కనిపెట్టి.. కలలో శ్వాస నిర్యార .

. తానే అని తెలుసు.. ఒప్పుకోలేను.. సిగ్గు.. నమ్రత ..

ఖాళీ చేసుకొన్న ఊపిరి లోపల ఊడిపోయిన కరుకు చప్పుడు.. అదే వినకూడదని .. విని రెండో చోటుని పట్టుకోకూడదని.. విగిసి నీరు ఎండిన నడక కింద ..ఆ లోతైన నదిలో తను ఈదుతూనే ఉంది.

మాట మాత్రం చెప్పుకోదు.. శ్వాస నిండని కడిగిన వికార ధూపం చొచ్చుకొని ఊపిరి తికమకలో ..

వెలిసిన దేహ ధారణకి పుట్టుకని గొలుసు కట్టి భావిలోకి వదులుతూ..

ఏదీ కావాలని అనుకోకు.. వద్దని విసిరేయకు.. అదే చలన వృత్తంలో .. సంచీడు పుట్టుకలు .. వేల .. లక్షల నిరూప మాయకి లోబడి నించొన్న స్త్రీగా మాత్రమే చూడలేను..

మంచు గట్టిపడి.. ఆ రూమ్ ని పగలగొట్టుకొంటున్నాను.

..................

భిక్షా జోలెలో కదలబడుతున్న నిద్ర .. కొంచెం గాలి చప్పుడు నమిలిన కంటిలో పులిసిన శ్వాస గ్రహణాలు పుట్టు గొలుసుని తెంపి..

కథ వెనక కథ రాల్చిన నిండు చీకటి పోల్చిన భయం కప్పుకొని.. వ్యతిరేక సంప్రదింపులు .. మసక చల్లిన రైలు ఊడలు..

ఇంకొన్ని తెలిసి వదిలేసినా కారణాల వెంట తూగుతూ.. ఇరుక్కుపోయిన నిద్ర పూతల పల్చని తెరపై .. కాలు చుట్టిన కథని లాగి.. ఇంకేం చెప్పుకోని ..

నీలాప చిత్ర రథాల మంచు వాన మోసి తెచ్చిన జోలెలు..

పగిలిన బిక్ష పాత్రల రైలు డబ్బాలు..

జోడించిన అంపకాల రాతి చెమటకి .. చుట్టబెట్టుకొన్న శిధిల గతి చిత్ర జాడలు మసకబారి.. కదిలే నిద్ర సాయపు నడకని దిద్ది.. బిగించిన ఆయాస స్థితికి మోసి తెచ్చిన నడక..

ఉరిమింది గొంతు .. రాలేక పోయిన రాద్దంతాల స్తితిచక్రం మాసిన రైలు కంటిలో పడి దొల్లుతూ..

ఇనుప గనిలో వణికిన చప్పుడుని అద్దుకొని.. తలలో దూర్చుకొని...

ఝూము కలిసిన కథకి సెఱులిచ్చిన కథల వెనక .. భిక్షా వస్త్రాన్ని ముడివేసి నులుముకుని..

సగం ఊపిరిరి అండ ... భిక్షగా నేను నిలబడ్డప్పుడు .. శ్వాస ప్రదక్షిణ తడబడ్డప్పుడు...

తొమ్మిది నెలలు కట్టుకొన్న ఏక గుమ్మంలో కాపాడుకొనే నిద్ర చలువల దుప్పటి కప్పుకొని..

శీతల గుణీమా బరువుని కట్టుకొని దూరంలో ఉండిపోయిన పుట్టుకలు నిర్మాణ బావుల్లో

కనిపెట్టి వదిలిన కంటి క్షేత్రం... సెరుసు చుట్టిన జోలెలో ఇంకా గంధపు చెక్కపై

చెక్కిన విగ్రహాల పరిమళం.. అదే చప్పుడు అదిమిన కంటి కక్ష్యల్లో పడి తప్పుకు తిరుగుతూ.. హద్దుని మార్చి చేసుకొన్న చీలికలు జోడింపుని కప్పుకొని.. సెగ నిద్రల గడపపై తలలు రాల్చుకొని..

ఇంకిన నిద్ర పురాతన గతికి నేసిన కవళికలు చేర్చిన శ్రమ.. క్రమం తప్పని వర్ష భూమి

మోసిన పట్టాలు పొంగిపోతూ.. మలుపు చివర వెనక కన్నుని తాగేస్తూ..

దుఃఖం అటు పక్కే దిగి.. శ్వాస ధిక్కార పగుళ్ళలో దిగబడి.. రాతి దేహమై..

ఇంకా ఆ దూరంలో కూర్చొనే ఉంది. నాశం లేని ధ్వని కత్తెర ముఖాలకి రంగుని కడిగి...

మలుపు మార్చి చెప్పుకొన్న పుట్టుక వాడిపోతూ.. కలిపేసిన దుఃఖ నిడివి ..

కూర్చిన కథల బయటనే నిలబడి..

చెరిగి పోయిన కాన్వాస్ నిండా ములిగిన రైలు బిగువులు.. తడిచిన చీరలపై తేలుతూ పోయే నిద్ర పోసిన శరీరాల రుతుక్రమ సవ్వడి.. సన్నని పోటుతో.. జన్మ వాకిలిని నింపి..

పాటగా వాలిన గొంతు ముడుతలని కట్టుకొని.. తలచీ తలవని .. గుండాల మధ్య కూరుకు పోయిన చిత్ర భుజాల తాకిడి చెమరుస్తూ ..వినమిథ రంగు చక్రాల పోలిక దొరకని ఊరుని పట్టుకొని జోలె దులుపుతూ.. అదే కథన కూర్పుని కట్టి వెళ్ళిపోయాక.. మాట మళ్లించి.. తూగు మెరిసిన కల దాటిపోయాక...

విసిగిన దూరాల మధ్య కూరుకు పోయిన కెరటాల పేడిమి పక్కగా చల్లారిన రైలు..

సేవిత కిటికీల గమన ఊచల ఒంపు .... కన్ను కూలిన వెయిటింగ్ రూమ్ ..

...................

సమయాస్థిత సమయంలో పడి ముక్కలైన కథకి.. ముఖాలని జల్లించిన పాత నిశ్చంతలని కప్పుకొని ఉండిపోయిన గోళంలో .. నిలేసిన రెప్పలా నిడుగుజాడ కమ్మేసిన కునుకు..

పొడి పొడిగా రాలిన కాపలాల మధ్యనే కథకి చలన మత్తుని ఊడదీసి..రెండో జుత్తు పూడిక .. సమస్థిత నిద్ర గుర్రులా మధ్య ఆమె ఆ రైలు బతికించాలని .. కదిలించి కప్పుకోవాలని..

తన లోపలి క్షీర మంగళ పిలుపుని పట్టుకొని .. పెద్దగా అరిచింది..

మహీ మండలపు కదలికనే చేర్చి .. కలబెట్టుకొని.. విడిపోయి.. చెరిగిన కంటి పీడన రాతలు..

సంచరిత ఆనవాళ్లని మార్చి పెట్టుకొని .. ఝాము మోసిన వీధుల్లో కౌగిలి చుట్టేసిన కథకి .. రెండు గుమ్మాలని చేర్చి చెదరగొట్టిన ముంపులతో.. చేర్చి పెట్టిన రుణ చిత్ర మెరుపులతో..

హద్దులే బయట నిద్రలేమిని కనిపెట్టి.. ఇంకొక పుట్టుక కాగడాని వెలిగించింది.

.............................

**C.చేతిలో భిక్ష .. కప్పిన సానవేళ్ళ రాత .. గుప్పిన ముఖాలు**

స్థితీకరణ మెలిక పెట్టిన వీధిలో రథం చేర్చుకొని.. ఝాములో మోసి తెచ్చుకొన్న .. మర్చిపోయిన కునుకు జాడలేని ... కలిపి పెట్టుకొన్న ఆమె  దేహపు గతికి ...

సమలయాల మధ్యనే చూసి చేసుకొన్న  మంద్ర చిత్రాల నిద్ర గడప..

తనే ఉంది.. భయం చేర్చిన దుఃఖాలని కనిపెట్టి .. ఉంచేసి కళ్ళకి ..

నల్లని అరుపుని నానబెట్టిన కలతో నింపి...

అకల్ప మాత్రంగా ఒరిగిన కావెడ బరువెక్కి కలిసిన విడి రాత్రి కంటి ఊరువులు.. పెద్ద నడకలని మోసి తెచ్చుకొన్న ఝాము విపేషంలో .. ఇంకో దారి తెలియని దేహం ఆమె ముందు.. ప్రశ్న విరిచిన భిక్షాటన తెచ్చిన ఖాళీల రుణ తీరికకి నెరిసిన పెదాలు కలిపి..

దేహ దక్షిణ బిక్ష మోసి తెచ్చుకొన్న పట్టు రాతలు.. కూర్చిన పెదాల మధ్య నల్లని ఖాళీల గతాన్ని మార్చి వెళ్ళిపోతూ.. అంపకాల ఛాయా గమనకి లేవదీసిన గోడలు..

సూచీ స్తంభాల కూర్చిన హద్దుని కట్టుకొంటూ .. ఇంకేం చెప్పుకోని మునకలు..

ఉండీ లేకపోయినా నిండు రాత్రుల మూలంలో చేర్చిన కథని తిప్పుకొని..

ఝాముల చిత్ర నిడివిని సాగదీసి.. ఇంకిపోయిన చెమట ధ్వనులని కనిపెట్టి..

అక్కడే ఉంచేసిన కాటుక మొవ్వులో .. తలపెట్టిన చూపుకి పండిన గర్భ నీరు పాకిన

రైలు చక్రాలు రంగు వదులుతూ కమ్మేసిన దుఃఖ సమయ మెళుకువని కత్తిరించి..

అక్కడే ఉండిపోయిన మొదటి నడక..

కన్నుకి గాట్టిగా చేర్చి చిదిమిన మాట .. అక్కడే ఇంకా తచ్చాడుతూ..

ఇక భిక్షాయ స్థితి మాత్రమే మిగిలివుందని.. అటు పక్క కట్టుకొన్న నిద్ర గడువు రాతని కనుక్కొంటూ..

 రుణ పర్వ గేలాలని వదిలి ..

చెమ్మ పట్టుకొన్న శరీర ధూపపు నిర్యాత మోసి తెచ్చుకొన్న కదలిక ..పట్టుకొని మాయమయ్యే భిక్షా దేహం నేనని మోసితెచ్చుకొని. ..ఇంకిపోయిన నడక మధ్యలో కాకపెట్టిన కలతని తోడుపెట్టి..

 గర్భవాకిలి మోసిన రెప్పల అడుగున సంకీర్తయాల రక్షా నిరూణ గాలింపు పోసుకున్న మసకలు..

.........................

కలబెట్టుకొన్న నిద్ర ఛాయల్ని కనిపెట్టి .. వదిలేసిన కథనాల కట్టడి తెచ్చుకొన్న మరకలని .. తుడిచి పెట్టుకొన్న కునుకులని దాటుకొంటూ.. ఇంకేం లేని విపత్తుని నేసుకొని.. ఝూము తెరలు చిరిగిన కథకి ...

కప్పిన సానపేళ్ళ రాత ... కలకి .. రంగుని నిమురుతూ .. కలిపి పెట్టుకొన్న రార్ధన కలవరపు.. అనునాయ చిత్ర నాఢతగా తన వెన్ను ముక నుంచి బయటకి తీసిన రసాయన ధ్వని .. కలలో లాగి బిగించిన మాటలు కట్టుకొంటూ.. తేలిక చేసిన అనవసర చిత్రాల కవ్వింపుని కట్టుకొని.. పల్చని ముఖాలకి నేసిన చీకటి..

తన స్నాన దేహ మంగళ చిత్రం .. అదే రేవులో కలబెట్టిన కంటి క్షేత్ర దర్శన కాల్చిపేతల బయటనే మోసి తెచ్చుకొన్న పురుష చిత్రంలో పడగ విప్పిన కన్నుని కాపాడుకొంటూ.. మొదలైన పాట.

వోల్చి ఉండిపొమ్మంటారు.. అనుకోని కలవాలంటారు.. మసకగా నింపిన చంచల మాయకి చేజార్చిన కథన గర్భపు మండలంలో వోసి తెచ్చుకొన్న ఝూము ముంపులు..

అదే అనుకొని ఆగిపోనీయని మంత్ర మూర్తుల కప్పుకున్న అవధిని దాటుకొని .. చెమర్చిన పుట్టుకలు అంధత్వ మోతాదులని చిలకరిస్తూ ........

అదే అక్కడే చెప్పి వెళ్ళిపోయిన ముందటి పుట్టుకతో లేవదీసుకొన్న మసక మూర్ఛన గండం కూల్చిన విధేయ రాత్రంలో వోసుకున్న మంచు ధారల నుయ్యి..

అదే తోవలో విడిచిన చిత్ర దీపపు దేహ మెప్పులు కట్టి మోయన శ్వాస దరువులు .. కాల్చి చెదిరిన ముట్టడింపుల నడక..

జోడించిన మాటలకి .. అతని శరీరం ఉడికిన రంగు కలతలో .. నేసి చూసుకొన్న ధ్వని పొగల నీటి ముహూర్త మన్ని కలని కనిపెట్టి..

ఒరిగిన అనుమానాల కప్పివేత్తలని తలపెట్టిన నుదిటిలో చివరికి లాగిన ఆయుస్సు పూర్తన కట్టుకొంటూ.. తనలో ఉంచేసి వచ్చిన చీరల గుట్ట..

.........................

నిద్ర సమయం కనిపెట్టిన తన చిత్ర తాకీదులని కలిపి.. విడదీసి.. మళ్ళీ జోడించి కమ్ముకొచ్చిన ముఖాలన్ని దాటవేస్తూ.. అదే రంగుల్లో ఉండిపోయిన కరకు నిందలని మోసి తెచ్చుకొన్న జన్మ మాత్రలని కరిగించి పెట్టుకొన్న కలకి ...

కొంచెం వినీ వినబడని కలత ఊపిరి నేసిన కసిని చల్లారబెట్టి.. సెట్టుకొచ్చిన అమరికలని చేర్చుకొంటూ.. నేను నీతోనే ఉన్నానులే.. కాని అప్పుడే అంతగా ఉండి .. రాల్చే ఈ భిక్షకి నేసి తెచ్చుకొన్న విడి ఎడారుల ఖచ్చిత నిద్ర రుణాల ముప్పుని తీర్చుకొంటూ.. తేల్చిపోయిన నడకని లాగించి ఉంచేసిన దీపాల కిందనే .. మళ్ళీ చేర్చి ఉంచేసి సగం మాటలు..

నిర్ణయం లేని ఆ దూరంలో మోసి తెచ్చుకొన్న రంగుల భూమి పక్కగా .. ఒక ప్రసవ గది కట్టి వెళ్లారు.. అక్కడ దగ్గర సేల బావిలో గుప్పిన ముఖాలు ...

అదే నిశ్చిత పరిచయ ముఖాలని కనిపెట్టి తోడుకొన్న ఝూము పొడిచిన కంటి రేవుల .. నిండిన నిద్ర పూనక చిత్రాలని కనిపెట్టుకొంటూ..

ఆడమరుపు చిత్ర జ్వరం చుట్టుకొని వణికిన ముట్టడింపుల కంటి శిక్షణ తీరుని కలబెట్టి.. ఉండిపోయిన దృష్టి ఘర్షణ మోసి తెచ్చుకొన్న ఆపర్ధ అనునయ సంచీర ముఖాలని తాగిన రెండో గదిలో ఇంకేం తెలియని ఖాళీల మధ్య నడుస్తూ.. తేరుకోలేని మాయ చిత్ర కలవర శిధిల ఊపుని పట్టుకొని.. అక్కడే నిల్చి పెట్టుకొన్న గోడలని నిర్మించి కాల్చిన నీటి రుణాల సమభూమి నిండా తన ఛాయల నిరూప మందలింపుని కనిపెట్టి.. ఊరికినే ఉండిపోని పుట్టుకలు రాత దారిని ఒంపేసిన రైలు.

..................................

**d.నిగ్రహ శరీర గుండం.. చెమ్మ పెదాల భిక్ష.. కళ్ళ రంజు**

మహా నిర్వాణ చంచల కేంద్రం ముట్టడించిన అవందేయ కణ విచ్ఛిత్తి ... శక్తి తీరికలని అల్లిన కథల చుట్టూ.. పేర్చుకొన్న మాయా దర్శనకి చెమర్చిన కళ్ళ చుట్టూ తీరికలేని చీకటికి నింపుకున్న ...........

మాటలని కలబెట్టి .. మతి తప్పిన రంగుల కలతకి సెట్టుకొంటూ వెళ్లిన ..

కాపాడుకొని ఆగిన నిగ్రహ శరీర గుండం .. ఆగిపోక తననే శరీర నిగారం

సమయ చిత్రాన్ని మోసి తెచ్చుకొన్న కంటి పాటని కరిగించి పెట్టుకొని .. చంచార్య ప్రతిమల చుట్టూ..

ప్రాణ దీపకి మోసిన శరీర కథలు తప్పించుకున్న...

ప్రేరేపిత దేహ వర్ణన మోసి తెచ్చుకొన్న ఝూము మంతనాలని కమ్ముకొని.. ఇంకేం...

తీరిక లేని చలన సూత్రం మోసిన నిగ్రహ శరీర గుండం .. పడి లేచిన కెరటాల చుట్టూ..

కుదిపేసిన కరకు నాల్కలని మెలితిప్పి .. పడి రాచిన చేదు రాళ్ళ కింద ..

నలిగిన చీకటి అవస్థలని చేజార్చి కలిసిన ముఖాలతో .. అంపకపు ముఖాలని కడిగి ..

ఏకమై ఉండిపోయిన ఛాయా బిగువు చుట్టేసిన తగువు.. ఇంకిన ఝూములో శరీర సఫల కాపలింతని చిలికిన బ్రహ్మ నికరాల చప్పుడుకి వడపోసి.. ఊరికినే ఆగిన మెట్లు..

ముట్టడించిన పోలికల మధ్య కుదిరిన కంటి క్షేత్రాలని చేర్చుకొని .. సగం మోసిన కలకి ..

తాండవ నిద్ర హోరులని ఎత్తి పడేసిన చూపుల చివర ద్రవ సంధికి నెరవేర్పుల చిత్రణ గదిలో పిలుపుని వడపోసుకొని.. నిండిన కళ్ళకి జాగార పూనకాలని కలబెట్టి .. ఋణం పోసుకున్న హద్దులే దాటుకొని.. అక్కడే నీరు పట్టిన నల్లని అడుగుల ఊబిలోంచి.. కల్మలమై తను..

నా ఊపిరి ఎండకి గొడుగు పట్టి... అందిపోసుకొన్న రైలు బొమ్మర్లింతలని కట్టుకొని రాలిన అడుగులు

ఉండీ లేని తీరికల దీక్షని నెరవేర్చి .. సమయ చిత్ర దర్పణ ఝూములో ముఖాలన్ని అద్ది తీసిన

రంగుల గుట్టలో కమతాలు.. సరి చేసి దూరం జరిగిన అంపక సమయాల కట్టడి... రెండో వేపుగా వదిలిన రైలు గదిలో ఇంకా ఆ ఎండిన శరీర గుట్టల్లో కథ భద్రం చేసే ఉంది.

పండించిన పసుపు.. కుంకుమ పల్చని నీటి దోషాల రంగరింతని కప్పుకొని..

దృష్టి మందగింపుల నలతకి పోసి తెచ్చుకొన్న దాహనీరుల కుండ ..

.......................

అందిపోసుకొన్న నిద్ర నడకల కలవర బింట ముఖాలని దాటుకొని .. నిప్పు పెట్టిన కంటి శ్రమ సాధ్య మునకల శరీర అద్దకపు తీగలకే సాగిన చెమ్మ పెదాల భిక్ష ..

అదే అతని వారమూ.. శాపమో.. కదిలే నిద్ర గుణం విడిచిన కలాపాల పొట్టుని దులిపి అదే ఉండిపోయిన ఆది శ్రమ కి మోసి తెచ్చుకొన్న కొండల కింద తొలచిన మాయ..

శిథిల వర్షం కమ్మేసిన ఝాములో .. కనబడిన చలన సూత్రపు మంథన క్రియలు అడుగంటిన కాటుక వర్షాల కింద .. నన్ను నిలదీసే దేహం ఆమెదే..

అక్కడే జారిపోయిన జలపాత గుహలో దొరికిన రైలు చక్రాలు.. ఎంగిలి చెమట వదిలిన దేహాలు.. వరద గట్టు కూలిన నగర చప్పుడు నీటి కాగడాల అరుపు..

పొడుగ్గా సాగిన ఊపిరి జడల వంతెన ఆవహించిన కట్టు గోడల పగుళ్లు..

కొంచెం చెప్పుకొని.. కొంచెం ఉండిపోయిన గుమ్మలని కట్టుకొని.. చెమట కాల్చిన రంగుల తోడిపేతలో .. పిసికేసిన ఖాళీ సత్తువల కూపంలో పడి .. గుణ నిర్వైర విలోలాయ చిత్ర మోడులని కనిపెట్టి..

అదే తడిచిన మంత్ర పూర్ణతకి లేవదీసుకొన్న నిద్ర సాధనాలని .. మళ్లించి పెట్టుకొన్న నుదుటి తీరికలు.

అలాగే దాచి పెట్టుకొన్న వివరమూ.. వివర్ణ నిఖీధిని చేర్చుకోనున్న అంతః శరీర మన్నికలు.. ఊపిన కథల మధ్యలో చిరిగిన పేజీలు..

మాట మెలి తిరిగిన దేహం చాటులో తడిచిన పెదాల బిక్ష .. కలబడి వణికిన చెదురు మదురు.. ముంపులని దాటుకొని.. తేలిపోయిన కథకి .. కొన్ని గొంతులని ఏకరవు పెట్టి కలిపిన కథలు..

రంగు మిశ్రమ ఝాములో మోసి తెచ్చుకొన్న వంతెనలు..

ఇక్కడే సరి చేసుకొని.. అక్కడే విడిగా తలచుకొని .. మళ్ళీ చెప్పుకొన్న నిరోధ రక్షాయతః మోసిన కదిలిన వరాల ప్రదక్షణ.. ఉండీ లేకపోయిన విరోధ మితులు

......................

ఆది సాఫల్య దిగమోతలు .. కదిలే కంటి బరువు మునకలని చేర్చి.. గట్టు తెంపిన మాటలని తాగుతూ.. హద్దు బయట కూలిన వెల్తురు రంగుని చేర్చుకొని.. తడబాటు కథకి నేసిన చీకటి మోసుకొని..

చీకటి వదిలిపోయిన శిఖ శిక్షకి మోసి తెచ్చుకొన్న అవధిని కనుక్కొంటూ.. పోతపోసిన కొండల మధ్య దొరికిన నివాళి బొమ్మలు.. ప్రాణం ఊదమని..ఆమె ముందు అడుగుతున్నదెవరు?

చూసీ చల్లారిన కళ్ళ రంజుని వడపోసి చేర్చుకొన్న కాపలాల మధ్య కూరుకుపోయిన జోడింపులని కట్టుకొంటూ.. తీరికలేని అవధి చిత్రాలు కాలిన రైలు ..

సంభాషణ మొదలవ్వక ముందే కట్టి తెచ్చుకొన్న భయ గంటల

జోడించిన కన్నుకి .. మాసిన నిద్ర రేవులో కూలిన శరీర గుణం చెప్పుకొన్న ఒరిపిడి రాత ఏం చెబుతుంది?

అలవాటు కాలేకపోయానని ఏడ్చి.. అటు పక్క సర్దుకొన్నా కుండలిని పగలగొట్టి.. రాకపోకల నిలువు కత్తెర తూట్లని కరిగించి.. దుమ్ములో పోసుకొని .. ఊరిని దాటతారు.

రైలు ఇక వదిలేయమని చెవిలో ఊదుతారు.

అదే మరోలా చెప్పుకొని.. కణతల్లో దిగబడ్డ పొలిమేరలని దాటుకొంటూ.. సత్య ఫలం చేర్చుకొన్న గది బయట మోసి తెచ్చుకొన్న కథల బిగువుని చేర్చుకొని.. అక్కడే ఉండిపోయిన మాటలు..

అది దేహమూ.. పిండి వెళ్లిన నిద్ర రాశుల కల్లోల ప్రమాణిక కట్టి పెట్టిన పెద్ద వీధుల్లో కలిపి చేరుకొన్న చీకటి ఋణం మోసి ... అటే వెళ్లిపోయిన శ్వాస నిరోధ శక్తుల దేహ భూమి కలవరిస్తూ.. చూపు చివర పండిన దేహం ..భిక్షని మోస్తూ.. తనలో కలిసిన వర్ణ ఋణం చేర్చుకొని విడిపోతుంది.

............................

3 CHAPTER

## సాధ్య త్రోణి .. నిడివి పట్టిన ద్రవ బిక్ష

విషయం తెలియని విడిది చుట్టూ.. చీకటి మోసపోయిన తెల్లని తలుపుల గుహలో .. రెప రెపలా పట్టుకొని వెళ్లిపోయిన సాధోత పోలికల వరద ...

నిషీకరణ .. నటనకి దొరకని వేదికపై మోసి తెచ్చుకొన్న రంగు నడకలు..

లాలింపు ముఖాల్ని అద్దిన పెదాల్లోకి తన గండం గడిచిన శ్వాస స్తంభం ఊగిన నడకలు .. అదే అని తడి రేగిన నిశ్వాస గుండంలోకి పోతూ పెట్టే కంటి పోటు..

ఆవిరి పట్టిన కలకి .. సాధ్య త్రోణి విడమర్చి.. ఈ సాధనంతా నా భిక్షని నువ్వు అంటూనే ఉంటావు.. ఈ దోసిలి ఎండిపోయిన దుఃఖ వారధిని కనిపెట్టి.. అదే సాయుజ్య మలుపులో పూర్తి కానీ నల్లని గోళాల ముందు సాగిలిపడ్డ ప్రార్ధ భూమి ...

ఇంకొన్ని శరీర సుధకి మంత్రదండం ఊపినప్పుడు .. కాగితాలు ఎగిరి.. భూమి ఒడిలో సర్దుకొని .. తెలుస్తూ ఉంది.. ఇంకెటూ మరో చలన మూర్తిని కనిపెట్టి ఊరుకోదు.

ఉండిపోవడమూ.. రాక తెలియని కథకి .. కాల్చిన దేహ మాంసాల శూన్య చాయని జోడించే కదలిక .. మరిన్ని పట్టుతప్పిన బయట తీరికల కట్టడి ..

ఇది ఇలా తెలిసినట్లుగా ఉంది.. ఉండిపోయిన నడకలా మధ్య ఊదిన కంటి రక్షకి సేరుగా చుట్టిన దుప్పటి నిండా రాత ..

అల్మారా లోంచి పుట్టి రాలుతున్న పుస్తకాలు..

ఈ విషాద దీపం అడుగున నేను సర్ది వదిలిన తన సంభాషణ ఇంకా కారుతూనే ఉంది.

ఏక నిశ్చరువు అంగీకారంతో పడి.. తలకిందులుగా తపస్సు చేసిన గర్జన తీరుల వలస ... అక్కడకి.. ఇక్కడికి.. ఎక్కడికి పోయిన వెంట వచ్చే.. మెలుకువ తమకాల కల మధ్యలో నూరుకొన్న

ఖాళీల చిత్ర గడువు.. మన్నింపుని చేర్చుకొన్న కంటి సందులో ఊగే శ్వాసయాల సాధన ముఖాలు.

మోసపోయిన దూరంలో ఇంతకీ వదలని అనామయ దీపంలో నూనె అడగంటక పోయిన .. దీపం తీసుకెళ్లే కళ్ళే అలిసాయని .. భిక్షని సిద్ధం చేసిన సత్రాల గట్టుని .. తెగ్గొట్టి ఉంచేసిన .. ఓ పెద్ద కునుకు దూరంలో కథ

విని ఉండిపోయిన నల్ల తలుపుల పేడుక .. గొళ్ళెం పెట్టిన గంటలని వదిలించుకొని.. అదే ఘర్షిత తలుపు కూలిన పునాదులు..

ఉండిపోయాం.. తీరికని కలుసుకొని.. ఇక్కడే ఉన్న తడబాటు కరకు మాటలని వదిలించుకొని.. అక్కడే వాలిన కంటి ద్రవ చిక్కని పోలికలతో... అనేక చిత్ర గదులని వార్చి.. పుస్తక సముదాయాల మధ్య ఊరట లేని ఝాము కంటికి లోపల కలని పట్టుకొని ... ఇంకేం లేని సాధన కొండల్లో పెడ చెవిని పెట్టిన కథకి .. కొన్ని మలుపులని వదిలి.. అటు చాచిపోయిన నాలుకల పంటలో ... దాచి పెట్టుకొన్న గొంతులు.

................

తను చెబుతూనే ఉంది..మాటని మరిగించి చెప్పుకొన్న ఒప్పంద అనుమతి చిత్రాల నీటి గడువుకు ఝాము చంద్రుడు కూల్చిన అంపకాలని కట్టుకొని ...

అదే చిత్రజలం తోడైన  మధ్య సంధి .. నిదాన గతి సమ్మతి మోసిన చీకటి అనుభవ కృతికి .. ఆ పైన తిరిగే రథం .. గదిలో నిద్రపోతుంది..

వాన గుప్పిన చెట్టు .. కుండలిని బోర్లించి.. అనాహమ నిశీక ధ్వని రూపసి బొమ్మలని కట్టుకొంటూ..

ఎవరమూ తెలియని విసుగు చుట్టిన కంటి శిక్షణ మోసి తెచ్చుకొన్న వివిధ రాశుల ఎత్తులో .. నాకై ఉండిపోయిన కథ... అది తానిచ్చిన వెళ్లిన భిక్ష నుంచి జారిన గుప్పెడు అన్నం మెతుకులు,.. ఇన్ని పాలు.. కాస్త బట్ట.. అంత నూనె పోసిన దీపం.. చుట్టూ కమ్ముకొని వెళ్లిన ..

నిడివి పట్టిన ద్రవభిక్ష ..

వంతులేసుకొని.. విడిపోయిన చీకటి ఆనవాళ్ళని పోతపోసుకొని.. హద్దు మాసిన కాస్త శ్వాస ధూళిలో .. కలిసిన శత్రు జాడల నివ్వెరపాటుని ... ఇంకిపోయిన కంటిలో నిశీక్షాయ ధృవ కథన మార్పిడి ..

వెళ్లిపోయిన శత్రు ముప్పులసాధ్య నిర్మాణ చిత్రం కాలిన కథలని కట్టుకొని..

 చేర్చిపోయిన కంటి క్షమకి పేలాడిన కదలిక మోసి తెచ్చిన పుట్టుకలు.. చిత్ర క్రియకి ..

రెండో వరం తెలియని పులకింపుని పట్టుకొని.. అక్కడే ఆగిన హద్దులకి ..

విశ్వ నిరూప రేఖలో తడి పోసుకున్న ద్రవభిక్ష నేసిన చీరల అడుగున నా పాట చుట్టుకొన్న నాలుగు కొసలని పిండి.. పెద్ద దీపం వెలిగించినపుడు.. అతని ఇంకా పూర్తి కానీ సగం సగం పాత్రలు ..

దేహంలో చోటు అడుగుతూ.. బరువెక్కన శ్వాసతో నవ్వుతాయి.

మాసిన దీప హద్దులే చుట్టుకొని బయటనే ఉండిపోయిన అనుమాన చిత్రాలని కడిగి ..

ఉండిపోయిన నిరాయు మునకలని చేరదీసి .. కట్టుకొన్న అపనయన శరీరం కట్టిన మెలికలు ...దీప పునాదులని కదిలే నిద్ర పూతలని.. శరీర ధ్వని.. మూలన చేర్చి పెట్టిన చీకటి పోసి ఉన్నప్పుడే ...

మళ్ళీ చెప్పుకొన్న విరాళ గతి చక్రం మోసుకొన్న తీర్ధ వాగుల్లో తిరిగే బికారీ ముడుల కలతని దాటుకొంటూ... పైకి చేర్చిన దేహ నగరంలో కలబడి నేసుకొన్న కథలని దాటుకొంటూ...

ఎంత పొడుగైన వీధి.. ఎన్ని తెలిసిన దేహ మైదాన గోళాల అనుసార మాయన ..

అదే బిగువు చల్లిన శరీర స్వస్థల పూనకం .. ఒడిలో చేర్చిన ఆకర్ష చాయకి జోడించిన కునుకుతో కప్పుకున్న మంచు కాళ్ళ జారుడుని చేర్చుకొని ... సరళ భూమి రెప్పల అడుగున ఎంపికలు....

కాపలాలు కాల్చిన విడిపోగుల వీధి దీపాల మధ్య కన్ను మాసిన వ్యతిరిక్త ఛాయామాల దీర్ఘ చిత్రపు కొసలని కట్టుకొని.. పల్చని ఇంద్ర నిలువు పుట్టుకలో ఓడించి పెట్టిన బాటలో ..

ఇంకెన్నో ఇప్పటి వరకు అడుగుపెట్టని సత్రాలు...కళ్ళని కడగని చేతులు...

......................

**a.అలుపు పోసిన కన్ను.. నిద్ర రావడి .. గతి బిక్ష**

విరామాయ పెద్ద రంగుల వీధిలో చిత్రాలు పంచిన వాకిలిలో నేసుకొన్న మంచు చెట్ల కిందనే దాచుకొన్న కలల గుట్టలో కాగితాలు తాగిన లైబ్రరీ..

ఆ పక్కగా ప్రాణ ధార మరుగుతున్న చిత్తడి ... ఊరేగి వచ్చిన యోచన సంధి చేసుకొని ప్రసన్న కథా సత్తువలా కిందుగా తీసుకొంటూ వెళుతున్న నిద్ర విరుపులు..

కట్టి లాగిన బుజాల సందడి నేసుకొని.. ఇంకిన ఝాముల నిలువెల్లా చెమట కింద .. దీపం మింగిన సిరా చుక్కలు..గది మొత్తం చిత్ర మైల పట్టిన ఊపిరి పులకరింత..

నేను రానులే తను.. ఎలాసైనా రప్పించుకోవాలని నేను .. ప్రయాస సాధన .. ఉప్పుని నీళ్ళని చల్లిన భూమి అరలో దేహం చూసుకొన్న ఒబ్బిడి రాతలు..

గతి శిక్షణ అల్లికలో మోసి తెచ్చుకొన్న కథలో మోసిన నీటి తాళ్ళ కునుకుని నానబెట్టి.. అందిపోసుకొన్న సవరింతల గతిని రగిడించి .. జోల పట్టిన బన్ను పీల్చిన దీపాల పక్కాగా ఇంకా రాస్తూనే..

పట్టుబడక తిరుగుతూ.. శ్వాస జారాల నిలువు నవ్వుకి కిందుగా ఉండిపోయిన కథతో .. హెచ్చరిక తడిపిన గంటల్లో అలుపు పోసిన కన్ను... దేహ మందన మిగులు రాతలు.. తిరగమోతలు

మరిగించి పెట్టుకొన్న తాళాల ఆ పెద్ద తలుపుల నిలువు అద్దం కిందుగా నడిచి నప్పుడు.. చుట్టేసిన వెలుగు భూమి శీత కన్ను .. ఆది సాంద్రతర నైరాశ్య నిమిరింత ...

పట్టుబడని ఊపిరి పొరల చిక్కదనంలో టీ పోసిన గొంతులో biscuit నానినపుడు..

వాన చుక్కలు చిలికిన దృశ్య శార్జన విరుపులు.. కొన్ని అద్దాల తెరలు... గుమ్మాలు కట్టిన చెట్లు...

నీటి భాగాల మోసిన కంటి నోదాలు .. ఉరిమి చేయించుకున్న ఒప్పంద మిగులులో భిక్ష మోసిన చేతులు..

కాపుగాసిన కలత ఉరుముల ముఖం పండిన మిగులు దారిలో కాల్చిన అంపకా నమూనాల కట్టడి..

కోత పెట్టిన నిద్ర ఖాళీల్లో .. మెలుకువ గుచ్చినా లోపల పరిమళం తెరిచిన దీపాల పండగ

ఎక్కి రుబ్బిన సందు మలుపుల అలసటకు .. నేర్చి పెట్టుకొన్న చదువుని అరగదీసి.. కొంచెం టీ .. వానలో తాకిడిచిన బన్ను .. ఎదురు దూరంలో గట్టు మీద .. కలువ పూల గుత్తితో తను..

చీరకి నిప్పు చేర్చి సాసర్ ని పట్టుకొని .. పైన కప్పులో టీ మరుగుతుంది..

కళ్ళలోంచి పండి రాలుతున్న కాగితాల వాన.. అలుపు పోసిన కన్ను...

ఆమె సైగలతో.. పైకి వేలు చూపించి.. నువ్వు తడుస్తున్నది..నా శ్వాస కుండలోని నీటితోనే ..

ఈ బిక్ష రవ్వల ఖాళీల మధ్య ఈ కలువని పర్చుకొని.. ఇంకో టీ గుక్క గొంతులో పోసుకొని..

నిద్రని వదిలేసి .. రాస్తూనే ఉండు.... శ్వాస ఉసురు అరగదీసి గది నాలికల మెలికలు..

నీ నీటి గది అడుగున నేను దాచి పెట్టిన అక్షయ పాత్ర నిండా .. ఎక్కడా విని ఊరుకోలేం

వేళా పుట్టుకలకి సరిపోయేంత భిక్షని వదిలే ఉంచాను..

...............

ప్రాణ బిళంలో మూసుకొన్న నిద్ర రావడి .. అటుపక్క శ్వాస దారిలో .. కంటికి కనబడని పుస్తకాల గుట్టలు

ఇంకా చిక్కుకొంటూ కూర్చొన్న మంతనాలు మరిగి.. కలువ నిద్ర తామర కాడల ముడులు

హద్దు చీలిన కథగా ఉండిపోయిన దుఃఖ భుజాలు.. నిరాగ భూమి కన్న లైబ్రరీ తలుపులు

లేచి పట్టుకొన్న దుఃఖపు కన్నులో .. ఊడదీసి పెట్టుకొన్న సొంత నిద్ర జాగీరు ...

ఒదిగిన నిద్ర అంపకాల నిద్ర గదిలో తడి ఆరిపోతూ.. కట్టడి చేసుకొన్న ఎడారి మధ్యలో తవ్వి పోసుకున్న యోచన గుహలు.. ఇసుక తూఫాన్లో చిక్కుకొని..

కదిలే నిద్ర సంకెలని సాగదీసిన మెతక కథల మలుపులో పడి..

ఆయాస సాయం వదులుకొన్న నిద్ర సగాల గుండంలో .. ఇంకెన్ని కలల చెవిలో ఊగి..

పేర్చుకొన్న కొండల మధ్య కలత పోసుకున్న కథని జేవురించి నింపుకున్న విడి మూటల కథని కలిపి..

నియత్న పైకార్య చప్పుడుకి .. ఊగిన నిద్ర ఊడల టీ చుక్కలు తుళ్ళి ..వాన మరకలు...

కదిలే నిద్ర గుహలో దీపం మోసుకొన్న శిధిల మన్నిక ల పుప్పొడి కట్టిన పొట్లాల్లో ఉంచి వెళ్ళింది..

భిక్షేనని.. అంతా నీకే కాదులే.. ఇంకెవరో ముఖాలు లేని ఆనాధలు.. ఎండిన బన్నులని నానబెట్టుకొని..

కొంచెం రాత్రి నీ లోపల అనాధ విందుకి ఉంచమని.. దీపాల చెట్టుని వీధిలో వెలిగించి .. మసకగా ఊదమని..

మరిగించిన దేహ సల్లాప మాయాజాలకి మోసిన పల్లకీల్లో అదే చెప్పుకొని ఉంది.

వెనక్కి చూడమని అడగదు.. ఏదీ ముందుగా తెలిసి ఉండిపోదు ...

గత ఆవర్తక సంపర్కంలో విడి విడి నిద్ర శాలల మధ్య తొణికిసలాడిన చిత్రా గంధపు అద్దకపు నవ్వుని సాగదీసి.. రెప్పల గర్భంలో మధించి పెట్టుకొన్న చీకటి నురుగు తలంటి పోసుకొని..

అదే అద్దాల మధ్య వేళా పేజీల యజ్ఞ పీఠం కదిపి చేసిన ఒప్పంద తీరికలు గుక్కపెట్టి..

అదే అదనుగా సర్దిన కథని లాక్కొంటూ మోసి తెచ్చిన అంపకాల నిబ్బెర దుఃఖం తీరని రాతలు..

పొడుగ్గా ..అడ్డంగా .. త్రికోణ సంధి చాయకి నివాళి బరువుని తోడి వెలిగిస్తూ... ఇంకా పోతూనే ..

ఆ చివర నిండిన భిక్ష పాత్ర.. వెకిలి చుట్టిన తాండవ సానునయ దీపం కింద .. ఆరబోసిన కలకి ..

చిత్ర జ్వరం నింపి వణికిన కాన్వాస్ తిరుగుతూ.. ఏది చెప్పుకోవాలో.. వదలాలో తెలియని కంగారు

అవధి దారుల నిబ్బెర కాపిన గొంతులో చేదు మంద్రత .. కారిపోయిన నీటి అరల నిర్ణయ ముఖాల

ఆవిరి దాడి ... చిత్ర స్ఖలన ఝాము మొత్తపు ధూళిని రుబ్బి... నిద్ర రావడి...

మరిన్ని వీధి ప్రోక్షణ పూర్వాల మంథన కక్ష్య .. అలమటించిన సమయ ఊరటకి తెరలు దిగుతూ

...................

కలని ఆవహించుకొన్న నిద్ర భోగపు ముట్టడికి నేసిన కాగితాల శ్రమ .. కెరటాల్లో కలిసి..

నిలువెత్తు వెలుగు ముద్దగా లోపలి చేర్చి పెట్టుకొన్న .. ఖాళీ గొంతులు నీటి పొద్దునే కట్టుకొని..

ఇంకిపోయిన కునుకు మధ్యలో కట్టి దించిన కేక చుట్టూ .. కన్ను తడిమిన గతి భిక్ష .

అదే అదనుగా తెల్లార్లూ రాల్చిన మంచు ఒడుల .. తోడుని బిగదీసి.. వాగుల రొందన

సమఉజ్జీగాల నిద్ర ఉచ్చుని కదిపి.. పిండేసిన కరకు ఛాయల గుప్పెటని తీర్చి.. శ్లేష్మ స్నానం మోసిన బరువు కన్నుల దేహం ... ఉండీ ఊగిపోయిన దీపాల చెరువు పండిన కలల పక్కగా

మూసి పెట్టిన చెక్క బీరువాలు కట్టడికి రాసుకున్న రుణ పోతల గుండంలో తిరిగి..

చిక్కబడిన శ్వాసితా అనుగమాన పూడ్చివేతలని సరిచేసి.. పుస్తకాల అర..

సాయం పట్టిన మన్నికల మీదుగా .. ఇంకేం చలన కక్ష్య చేర్చుకొని అవసాన నికర చిత్రం ..

చీల్చి పెట్టుకొన్న నిరాపాయ దండన గతుల ఆవాహ ముఖాలు కూలిన పీడన మోసి తెచ్చుకొన్న గంటలు..

ఆరబోతల కంటి ఋణం కరిగి.. చిత్ర ధ్వని ఝామునే మూసి .. తడిచిన పుస్తకాల చెట్టులో చుట్టిన వాన

ఆయుజ్య సగాల నిర్ణయ తాకిడి కురిసిన నాంచిపేతలు.. ఒకదానికొకటి కురిసి .. వివరం లేని కలలు ..

గుట్టు చప్పుడు కానీ ఝూము మంటల మధ్య కదిలే నీటి ఝూము కట్టడికి రాలిన కథన ముడుల ముఖాలు.. రుబ్బి పెట్టుకొన్న చీకటి సమయ దీపం కూలిన చెట్టు పాటలు..

అదే అదనుగా కనిపెట్టిన గోడలని దాటుకొని.. ఊయసలు మంట పెట్టి మరిగించిన ఖాళీల మధ్య లైబ్రరీ నడకలు.. కాన్వాస్ గుట్టలు.. సంతులీన వాగుల్లో ఇంకా ఆగని ఊటలు.. మాటలు...

మిగులు ఆరాట వినిమయ పొందికలు.. నిలువు వరదలు.. సమయ నిందలు..

హద్దు దాటి వదిలేసిన కునుకు పోసుకొని .. నానిన నికల్ప ఆవహానకి నెర్చీ నేర్వని ఆరోహ చిత్రాల గతి..

భిక్ష చుట్టిన అవరోహ లోయల మధ్య చిక్కుపోయిన నిర్ణయ మూర్తులు.

ఏది ఉందో అది ఎప్పటికీ ఉంది.. ఏదీలేదో అది బిక్షగా నిలబడి తలుపు కొడుతూనే ఉంది..

రెప్పలు నిమిరిన ధ్వని పలకలు పోత పోసుకొని .. ఆరబోసుకొన్న నీటి నిడివి గట్టుని తోసుకొని..

నిర్ణీత సగంలో పోసుకున్న మాటల పట్టుని దులిపి ..అదే వీధి కాయం చేయమని ..

ఇంకా ఆ రేవు చేరి నిండాలేమోనని... అరిచి చెబుతారు..

...................

**b.సంధి ఋణం .. చీకటి కలత.. ఊపిరి ఛాయన బిక్ష**

ఆవిరవుతున్న శక్తుల వెనక ఊట .. తెగిపడ్డ కంటి చూపుని నేసుకొన్న పదాల చుట్టూ ..

ఉంచిపోయిన సంధి ఋణం .. తట్టి చుట్టేసిన కలకి .. రెండో చివర ఊగుతున్న కాన్వాస్

సృష్టి ధారణకి బొట్టు దిద్దిన కలక .. అక్కడే ఆగిపోయిన నిశ్చయ శూన్యం మాట తీసుకొన్న

మెలకువలో కూడబెట్టుకున్న దీప రంజన తికమకలు పిండుకొన్న ఝాము దీపం కూడా

తీసుకెళ్లిన ఆయువుని కట్టుకొంటూ.. ఏక ద్రవ కథనపు ఓరిమిడి చిలికిన ఝాములో కథా శిక్షణ..

నిలదీసిన సంకల్ప మిగులుని కనిపోసుకొన్న రాత చిత్రాల నిప్పుజాడీని నింపుకొని సిద్ధం చేసిన భిక్ష .. అక్కడికి చేరేసరికి.. ఆకాశపు ఎత్తుకి నిండిన చిత్రాల వాగు..

అదే నేనా ..? కాదనుకోవడానికి లేని నిపాది రక్షా కవ్వాల ఊపుని సర్దుకొంటూ..

తేరుకోలేని నిరాయుధీక్ష కట్టుకొన్న మంత్ర స్నానపు ఆలవాలా నిద్ర నేసిన కలల పక్కగా ..

చిక్కడిన ఊపిరి దివిటీలని తిప్పి.. లోపల మోసి తెచ్చుకొన్న అనుమాన రాత్రుల మధ్య

రంగు మార్చిన కునుకుని తాగి.. ఇంకేం చెప్పుకోని.. సంధి ఋణం...

అవశేష నిద్ర తాఖీదులు కట్టడిని రాల్చి పోసుకున్న ముఖాలని కడిగి..

హద్దు రాల్చిన మాటలకి రంగు దులిపి.. అదే మాయకి పన్నాగా నిరాయు కదలికనే ఉంచి.. స్థలబాటు .. నిశిత కవ్వెల మోసి తెచ్చుకొన్న విపరీత రుణ పోలికలని తాగి..

ఇంకేం పెట్టుకొని నిష్ఠా సగాల విందుగా భిక్ష.. అడ్డదిడ్డమైయ్యే ఆయుస్సు సుధకి నేసిన

కథల గుట్టు మోగుతుంది. నిడివి మోసిన కథకి రెండో పేజీలో నింపిన రంగు ఊయల..

బుజాల నొప్పి.. కంటి నలుపులో ఎర్రని అంచులు.. శ్వాస కొసలో రాలుతున్న ధూళి..

తిని లేవబోతుంటే.. అదేంటి.. ఇంకా వడ్డించడానికి చాలా ఉందిగా? అని..

నిద్ర పూర్ణతకి తెలియని బిగి వాన చిత్రం కట్టుకొని.. ఇంకిపోయిన పడక చుట్టూ..

కాగితాలు దులిపిన వలయం.. ఆవహించిన దేహ సారపు దుఃఖం తుడిచిన కలయికల గోళం ..

ఎంత నడిచిన తిరిగి.. మొదలైన చోటే ఉన్నామా?

కానేవారో .. కిందికి చూడమని అరిచారు.. వలయాలు వలయాలుగా జరిగి .. పైకి చేరుకున్నానని..

కానీ అది నేనే కాదని నాకు తెలుసు.. భిక్షాపాత్రని నేలపై ఈడ్చి చప్పుడు చేస్తూ...

ఈ మాట నాకు లోపలెవరో భావిలోంచి చెబుతున్నారు.

...........................

ఆవరించిన చీకటి కలతని వడపోసి.. అదే వాగులో దాచుకొన్న నిద్ర కొండల ఊరమోత కలబడి లేవదీసుకొన్న కలశ మూర్తుల బిగువుని చుట్టిన చీరల నన్నుగా ఉంచి చేరదీసుకొన్న పుట్టు ధ్వనుల హద్దుని లేవదీసుకొని...

ఇంకేదో తెలియని నిలకడ రంగుల దృష్టిని కప్పి.. అంతే తెలుసుకొన్న కుదురు నిద్రల కూర్పుని నింపుతూ ,,, చీకటి వదిలి పోయిన కాస్త నీరుల గుప్పెటని పిండి.. అంతు తెలియని నడకకి .. మార్చి పెట్టుకొన్న శిథిల నిరూప పోలికలని కట్టుకొని..

ఇంకేం తాళం విడిచి పెట్టిన కదలికల్ని జోడించి .. కన్ను పోసుకున్న ఝాములో పడి .. పోలికలని తుడిచి.. వాలిన కథలో.. ముఖాలు జారిపోయిన కొండలు..

అటు పక్క నైవైద్య నిధి.. కలుసుకున్న పాత్రల వేరు వేరు కథలు.. వీధి చనిపోయినప్పటి పాట.. తూఫాన్ రాత్రి కన్ను పండిన కునుకుతో కాలిపోయిన పునాదులు..

కలత వడపోసిన ఝాములో గంటలని చేర్చుకొని .. అదే దేహ బరువుని తేలిక చేస్తూ.. ఇంకేం పూర్తికాని ..ఆమె ఎంగిలి దుఃఖం వడ్డించి.. నన్నిలానే వదిలేస్తావా?

శూన్యం సవరించిన నిలకడ ఇంటిని కడిగి.. దీపం తెచ్చుకొని.. లాప్టాప్ ముందు కూర్చున్నాక .. మెమరీ గిగా బైట్స్ గా మారినా .. ఏదీ అంతుని చేరుకోక తడిచిన చిత్ర భూమి అనుసన్న మెట్ల కిందుగా అద్దిన తలపోత కొండలు. ఊరట మర్చిపోయిన కాళ్ళు నానిపోతూ..

అదే చెప్పుకోని ఉండిపోయాం. నిలబడి చూసుకొన్న ఝాములో పడి .. చలన గర్భం మోసుకొన్న సంభాషణ .. ఇంకా చెవుల్లో గింగిరాలు పెడుతూనే .. అక్కడే కలిశామని..

ఏదీ ఆగిపోవడంగా లేదు.. తెరిచిన కిటికీ రాళ్ళ బరువుగా కనిపించదు.. నిండిన కథకి .. వర్ణ సాంద్రతర దేహం అతికిచ్చించి.. ఆమె లేచి బయటకి రా భిక్షకి అంటుంది..

అలసట వినిపించని శంఖ ధ్వనుల మధ్య నేను నవ్వుతున్నానని .. నాకు దగ్గరగా చెబుతారు.

..................

శిధిల కక్ష్యలో నిలబడి .. కూలిన కంటి శ్రమ నేసి తెచ్చుకొన్న కదలికనే సెట్టుకొంటూ.. పిండేసిన కథకి.. మరో ముఖం అతికించిన చేదు గొంతులో ప్రవేశ నిద్రలని కార్చి పెట్టుకొన్న .. దేహ భారపు చలన ముఖాలని దాటుకొని.. ఊపిరి ఛాయన బిక్ష ...

ఎంత పొడుగా నా ఛాయా చిత్రణ జారిపోయిందని.. దాహ శ్రమ నేసిన కంటి లోలం... నిశీధి లోలక కట్టివేతలు సారించి పెట్టుకొన్న ఝాము పలవరింతలు.. అదే చెప్పి తప్పుకొన్న

వడ్డించిన జోలెలో చీకటి చల్లార్చి పోయిన కంటి చూపుల కవ్వింతని .. ఉడికిన మాటల పక్కాగా .. ఆగి వెళ్లిపోయిన ఊర్లు.. దట్టపు తాకిడి వానలో రుబ్బేసిన కిటికీలని జోడించుకొని..

చాచి పోసుకున్న నిరావాల కక్ష్యల్లో .. గిలిగించిన కంట్లో .. లోపలి వణికి చేసుకొన్న ఒప్పంద తడిని.. రెప రెప లాడుతున్న కలలో తీర్చి పెట్టుకొన్న అంపకాలని ..

చెదిరిన కళ్ళకి దీర్ఘ చిత్రణ మోసి తెచ్చుకొన్న అవస్థలని లేవదీసుకొన్న...అద్ది తెచ్చుకొన్న మాటలని కలబెట్టి.. ఓర్పులుగా ఉంచేసిన కథలకి చేర్చిన నడకలు..

..................

C,ఆకర్ష నిక్ష .. ధ్వని పూర్ణ కలోపి .. వర్ణ బిక్ష

రంగులు అలసిపోయాక చిత్రం పూర్తి చేయలేనని .. తన కథకి రెండో చోటు లేని దీపం పట్టుకొని.. కాపీ .. పేస్ట్ చేయడం .. కంటి వెలుగులో ఉన్న ఒత్తి ఒంపు తిరిగిన అలసటని పట్టుకోలేక పోతుంది..

లోపల కొట్టుకొంటుంది.. బయట చేతుల వణుకు పునాదిని కదుపుతూ... ఏడ్చిన నగర సద్దుడి మోసిన కసిని తట్టుకొని .. కొంచెం వెచ్చజేసుకొన్న శ్వాస తడిపిన కలల కిందుగా .. నేను మిగిలి పోయిన నిద్రని జోకొట్టి..

అదే అని తెలుసుకోలేని నిదాన గతికి నేసిన మూర్ఛనల పట్టుని వదలగొట్టి.. ఇంకేం తెలియని

ఆకర్ష నిక్షఒరిగి.. కొంత సంభరిత నిద్ర వైముఖి మూర్ఛనకి కట్టిన తీగలని లాగి.. చెదిరిన రుణ వాకిలిలో పేర్చుకొన్న అవధికి .. నేను నిర్ణయం వదిలి పెట్టిన కథ..

ఇంకా ఉందని అన్న .. వడ్డించలేదని వెనక్కి వస్తే.. వంగి రాలుతున్న వర్ణ చిత్రాల గుట్టలు.. ఇరుక్కుపోయిన కథన దీపాల బయటనే చల్లారిన కలని పట్టుకొని..

ఇంకా నీ కోసం ఉంచిన చీరలతో .. తన నిశిత ఛాయా నిద్రల గడువుని జోడించి కట్టుకొన్న మాటలకి బయటనే ఉండిన కలకి పట్టుకొన్న రంగుల గట్టు..

దీవి నిండుగా మాటలని వదిలిన రాక కదిలి .. అదే అని చెప్పుకోని .. ఆయాస నీరు నింపి తెచ్చుకొన్న కలత

ఎవరూ వేరుగా మరో చలన తీరుని వదిలిపోరని ... రంగుల నది చుట్టుకొన్న దేహసరపు శ్వాస ఎదిగి.. ఆ లోపల కొండకి దొరికి పోయినా నేనని చెప్పుకోని మాటల పక్కగా .. మరో సిగ్గు చరిచిన ముఖం దిద్దుకొని జోడించిన కంటి దారి..

.....................

వ్యతిరేకించడానికి ఏమీ లేదు.. సృష్టి అనునయ పూర్ణ వేదికపై .. నేసి పెట్టుకొన్న ఝూము స్వచిత్ర కలకి ... అదే చెప్పి దూరం జరిపిన కథని తెచ్చుకొని.. అలిసిన స్నాన వాకిలి తవ్విన భావి ఏడ్చిందని.. ఇంకేదో లేని ఖాళీ .. చెట్టు చుట్టూ తిరిగి .. అంతలోనే మాయమై.. కదిలే శ్వాస పొడుగు నిద్రల బయట కుణికిన చీకటి వెలిసిపోతూ.. అక్కడే చేర్చుకొన్న మాటలు..

వాళ్ళు లోపలకి మోసి తెచ్చుకొన్న కలత నవ్వుని .. హద్దు కడిగిన కల చుట్టూ పొగ పట్టిన నడకని కూల్చి ధ్వని పూర్ణ కలోపి ..

ఏదో వివర్ణ గదికి చుట్టిన మసక రేవుల్లో.. పిండి వెళ్లిన కాటుక కెరటాల గుప్పెటని తీర్చి.. అనువదించే మాయకి .. మోసి పట్టుకొన్న ఝూము ముంపునీ కాల్చి..

ఇంకేం లేదా? ఉంటే తెరుకోలేని ఖాళీల మధ్య కూలిన భయం కప్పుకొని.. ఇంకేం లేదు..

ఎక్కడి నిరోధ విపులతకి నేసిన కథగా ఉందో.. అదే తలపెట్టిన కాపలాని జోడించి .. ఇంకేం తెలియని నీటి గ్రహణ మూర్తి కమ్మిన ... ధూప కథనపు అలసటతో మూర్చన రాశుల కెంపు పూతల నవ్వులో దిగబడి.. మళ్ళీ చేరదీసుకొన్న ఝూము మంగళ స్తూపం కూల్చిన చలి మడుగుల కిందుగా .. వడపోసిన ధ్వని..

భిక్షని చేరవేదానికి రమ్మని ,. శ్వాస మడుగులో కూరుకు పోయి చెప్పుకొన్న సదా గతికి మోసిన కథలో .. కొన్ని పూర్తికాని వ్యాక్య చీలికలు .. నొప్పి కుదిరిన కంటి సూత్రం మార్చి చేసుకొన్న ఒప్పంద నిద్రల గూడులో పొడి చేసి పెట్టుకొన్న నిర్ణయ తీరికలేని దాటి ఋణం మోసుకొన్న రక్షా చిత్ర గాలింపులు..

అదే ఉంది.. అక్కడ చేరదీసుకొన్న సత్రాల మధ్య రంగు కడిగిన చెట్ల వానని పొంగిస్తూ.. తీరికలేని  ఆముక్త వారధిని కట్టుకొని.. తలుపు తెరిచినప్పుడు.. నా దోసిలి తప్ప పాత్ర లేకపోతే ఈ ద్రవబిక్షని స్వీకరించేదెలా ..

నాలోపల సమయ చలనకి ఇప్పుడు వెనక్కి వెళ్ళితే .. ఇక్కడికి తిరిగి రాలేనని నేను.. కానీ అనుగ్రహం మొదలై.. ఎప్పుడూ దోసిలి నిండేలా కురుస్తూనే ఉంది.

శ్రమనిత సత్తువు కంటి సంధిని కట్టుకొని.. జోడించిన కలకి .. పట్టు తప్పిన నవ్వుని కురిపించి.. ఆ మూల లైన్లో నిలబడానానంటే .. ప్రసాదం అక్కడి వరకు కష్టమన్నారు..

కానీ వడ్డించడమే అక్కడ నుంచి మొదలైంది.. బయట వర్షం కురుస్తూనే ఉంది.

..............

ద్రవ చిత్ర యాతనని కదిలించి పెట్టుకొన్న ఝూము కొండల్లో .. ఆయాస బోర్లింతలని కదిపి.. రంగు చుట్టుకొన్న మహా రూపపు కలతని జోడించి కట్టుకొని .. వదులుగా ఉంచిన మాటలు ..

నీటి రేవుల పోలిక పట్టుకొన్న  లోపల కథకి లేవదీసుకొన్న దీపాలపై.. వర్ణ బిక్ష ..

భయం మోసి కదిపిన కథకి .. రెచ్చిపోయి రాలిన దేహ శోధన మన్నికని రాలించి చేసుకొన్న

ఒప్పంద కొండల్లో పెనవేసుకున్న హద్దులు.. చెలరేగి నిండిపోయిన కంటి మూర్తుల మన్నికలు..  .

ఎంతకీ  తరగని  సమయం  వెనక కన్ను తిప్పిన పొగల గుహలో మోసిన రాతి చరియల బిగువుని కట్టుకొంటూ.. అదే సాయమని తెలియని పెద్ద కోతల నదిలో చేర్చి చెప్పుకొన్న పాటలు.. సైగలు..

తప్పెట చెక్కలు.. గవ్వలు .. చీర వడపోసిన మెత్తని ఇసుక బొమ్మల గూడులో.. ఊరి గ్రహణం

తను వచ్చిన వెళ్లిన గుర్తుగా నిండిన భిక్షా పాత్ర .. వద్దని నేను.. చాలదని తను..

ఒక రోజు.. దశ శతాబ్దాల పూనికని జోడించి చేర్చుకొన్న కొండల మధ్య ఊరేగే నదీ త్రిగుణ హద్దుని..

ఇదే దేహమనే అస్థిర సంభాషణలో మోసి తెచ్చుకొన్న శిధిల కొండల వాలుని కడిగి..

ఇంకేం చేసుకోవడానికి ఆగిందో తెలియని గడపాలపై కూర్చి పెట్టుకొన్న నలుచెదర రాశుల కూర్పుని

వదిలేసి కాలిపోతూ.. చెలరేగి నిల్చిన తూఫాన్ మెరుపుల గుట్టని ఎత్తి తాగుతూ..

నిండు చలన చెక్కి వెళ్లిన సమయ ధ్వని గుండ్రంగా తిరుగుతూ.. నింపిన ఆధార భిక్షలు

రోజూ సత్రం నుంచి పిలుపు వస్తూ.. కక్ష్యలని చేరి సగం చేసిన గురుత్వ ఒంపులో ముడి తిరిగి.. సుడులు

తీరిక సాధించిన మాటల తల్చుకొన్నాక తను కనబడదు.. నేనిక ఒప్పుకోలేను.

.......................

**d.మొదటి నికర్ష .. పోసిన చూపుల శిక్ష.. స్వేద బిక్ష**

అలసిన అడుగులు తూలిన రెండో క్షణం .. తొరిపి పెట్టుకొన్న శ్వాస పక్కగా స్నానిస్తున్న పుస్తకాల జడి.. నేటి గుట్టు పండిన గొంతులో చెమట మూటలు తీసిన వణుకు ..

తలుపులని బిగించి చుట్టుకొన్న ఆలాప నుడి గతికి చేర్చిన పెద్ద కాళ్ళ ఆవిరి చోటు..

కొంత నిగర్వ వీడిన ఖాళీలు.. అదే కక్ష్య మోసిన నిరాగీ తనం తీసుకొచ్చిన భిక్ష ..

రంగు మార్చిన ఎర్రని చీకటి.. ధూళిని తాగుతూ.. ఇంకోసారి మిగిలి ఉండడానికి ఏదీ లేదని

అనుకోని తప్పుకోవచ్చు.. తప్పుకోక ముందే ఇంకేదో గుద్దుకోవచ్చు.

అదే నివ్యక్త శరీర తాడన .. ముద్ద కట్టిన కలలో .. అటు వేపుగా శిధిల దేహక్రియ చేసుకొన్న..

దీప నెరుసుల వంట.. కడిగిన కుండలు.. దీపం లో కి నూనె నింపుకోలేక వణుకుతున్న చేతులు..

అలాంతం కలిసిన దుఃఖ ఖండంలో చిదిమి చేసుకొన్న ఒప్పంద తీరికలు..

వర్ష నిక్షణాలయాన కట్టుకొన్న చీకటి నిలిచిన ఏటి గట్టు.. పుస్తకాలు మోసుకొచ్చే పడవ ఇంకా చేరలేదు. కనుక్కోవడానికి మారె అడ్డు లేదని .. గుస గుసలాడిన నిద్ర గడువు వరదకి..

ఇక ఎత్తి పెట్టడమనే అరుపులు.. చల్ల కుండలో నానుతున్న వేపమండలు.. నూనె మంటలు

వెలిసి పోయిన కాయితాలు మధ్య పదాలు వెళ్లిపోయిన నిద్రతనం .. పల్చని కలల చీకటి తీరని ఊపి నిలువు దారికి కాగడా వెలిగిస్తోంది. శరీరం పోసుకున్న లాలదీపం మింగిన పేజీల్లో దొరుకుతూ..

ఏదో జరగాలి.. అది అలాగే జరగాలనే పట్టు లేదు. మొదటి నికర్ష చేసి పెట్టుకొన్న ఖాళీ నిద్రల పడక కింద అన్నీ పుస్తకాలే.. పై నుంచి రాలుతున్న అడుగులు అదే చెబుతున్నా..

చల్లని చెక్క బల్ల .. వర్చ్యువల్ స్క్రీన్.. ఇంకా నాట్యం చేస్తూనే ఉన్న వేళ్ళు..

కథ లోపల స్నాన గుబురు శుభ్రం చేసిన కలకి .. మాసిన సాధనా క్షణాల సమయ చింతన భ్రమణిస్తూ .. నలుపు.. తెలుపు గుండాల మధ్య కుదురు లేని ... ఎదురు దొరకని ఎత్తుగడ కూలుతూ..

నిశ్చయ సమాధికి చేసుకొన్న నిరపరాధి చేసుకొన్న ఒప్పంద పత్రిక ..

ఇంకా శతాబ్దాలని భద్రం చేస్తుందని .. అక్కడే దేహ నిధాన కమిలిక చెప్పుకొన్న చూపు నిలుస్తూ..

తేలిక కాని నిలువెత్తు సాజ్యంగా భూమి చుక్కాని దొరకని.. అద్దరి శ్వాసల ఆచూకీ తెలియని రాత

నుదిటి పై పండుతూ.. ఉరిమిన చిత్ర తీరుల ద్వంద్వం చుట్టుకొన్న కూర్పుల బయట అలసట నెమరువేస్తున్న గ్రహణాలు.. ఇంకేదో మత్తు పట్టుకొన్న ఆధార వయస్సుని తాగి..

తలుపు పట్టుకొన్న పేజీల నికర మడతలు...గడువు భరిణలో ఇంకా మిగిలిన కుంకుమల దారి కథ..

..................

తను నిలబడే ఉందని తెలుస్తుంది.. మసక కమ్మి కనిపించడం లేదు..

దేహ గతిని అరగదీసిన మాటల వెనక నెమ్మదిగా మంచు రాల్చే చెవి.. మాట తీసుకొని చుట్టుకొంటూ..

తీవ్ర దేహ సంధికి తెలిసిన రుజువుగా .. తెల్సిన కన్నులో పాతి పెట్టుకొన్న నిద్ర నిరాశల ఊపుని కనుక్కొని.. ఇంకేం కాని మాయతకి నెట్టుకొన్న ఝాము కలతని పోసి.. నానిపోయిన పేజీల మధ్య ..

ఇంకా పూర్తికాని డిజిటల్ convertion గురించి అడుగుతూ.. డేటా బాలన్స్ కనుక్కొని..

హద్దు మోసిన కథల మధ్య కూలిన కట్టడాల ఊడలని బంధించి కథకి నేసిన సమయ నిద్రల కలవర తీర్ధం సజావుగా మంట కూడబెట్టి కనబలేదని వాళ్ళు ఒప్పుకోరు. దూరం జరిగి తప్పుకోరు..

మాట తెలియడం లేదు.. ఎండ వణుకుతుంది.. చలి ఉక్కపోస్తుంది..

హద్దు చేతన ధ్వనిని మింగి పగులుతుంది .. ఇంకేదో చెప్పాలనుకోకు.. అంటారు..

నల్ల నవ్వు రాల్చిన వంటల పొగ .. రుచి పగిలిన కుండల మధ్య శిక్షని మోసుకొంటుంది.

పోసిన చూపుల శిక్షతో చెప్పుకోవడానికి వెళతారు.. అక్కడ భిక్ష మోస్తున్న రాతి దేహాల మధ్య పట్టు తప్పి ఎగురుతున్న కొన్ని పుస్తకాలు.. అదే ఉమ్మడి వీధిలో మరిన్ని రాతి శిల్పాలని జత చేసి నిండు నల్లతాని దాచిపెట్టి.. ముఖానికి రంగు పూసి.. వెళదామా? అని అడుగుతారు..

అక్కడ తెలుస్తూనే ఉంటుంది.. భిక్ష ఇంకా ఉడుకుతూ ఉందని.. నాలికని చప్పరిస్తూ...

మూర్ఛనలు పోయిన ఒక తెల్లవాజుఝాము మోసి తెచ్చుకొన్న కథలకి చెట్లని కూల్చిన వానగుట్టు

జత చేసి.. చీకటి నింపిన పెద్ద చప్పుడు కిందుగా తప్పుకు పోవాలని..

అక్కడి లోపలి నీటి గదిలో బిక్ష అప్పటికే వడ్డించిన పొగలు కమ్ముతున్నాయి.

....................

ఆ పక్క లేని దేహ గోళం తిప్పిన కలకి .. ఒంటిగా నెట్టుకొచ్చిన దేహ స్వేదపు గత మలిన ధూపాల మధ్య కదిలే నిలువెత్తు కొండల ఛాయని మోసిన కలత నొప్పికి..

అదే వివరమూ.. వివర్ణమూ.. విచ్చి పోయిన కంటి రెప్పల బిగువు చనిపోయిన గుట్టలో .. ఆవిరి పట్టిన నిర్మాణ ఘర్షణ ..

అన్నామని ఒప్పుకోరు.. ఉన్నామని చెప్పుకోరు.. చూడలేదని వదిలేయరు..

ఎక్కడో సమయానికి ఆవిరి పట్టిన పులకిత నిశ్వాస సముదాయంలో బొమ్మ గీసిన బాజావురు నిద్రలు కలవరం పెట్టుకొన్న కలకిత నిరూణ తాపం పేర్చుకొన్న గోడలని దాటలేక..

అటు పక్కకి విసిరినా కాగితాలని జోడించలేక ...

చెమ్మ బరువుల ఉక్కపోత.. నిద్ర గదుల హెచ్చులో కరిగించి ఉంచిన భయాల నీటి రాక ..

ఇంకేదో పరిమళం దోపి .. భిక్షకి సంకేతం ఇస్తూనే ఉంది.

విసిరి ఉంచేసి చీకటి ఆసన్న గుబులుకి రాసిన నిద్ర ఛాయల ఊపుని కదపలేక ..

అక్కడే ఉన్నానని ,.. ఉంటానని.. ఉండటమే తెలుసని.. ఊరు మొత్తం కట్టుకొన్న నది కిందుగా ప్రవాహ

దీప గుచ్చాలు వదలవని.. అలిసి నేసుకొన్న పీకేలా మధ్య ఎంత ఈదినా ఆ కబురు నలిగి..

నాలుగు పక్కలా స్వేద భిక్ష పంచిన దేహ నివర్ణ రాజీల కౌగిత ముట్టడిలో మోసి తెచ్చిన గట్టు చెదిరి..

చెక్కి పెట్టుకొన్న ఝూము ముడి బిగిసిన పక్క చూపులు..

ముగించడానికి చెప్పే నాలుగు మాటలు ఎక్కడా వినిపించవు.

....................

4. CHAPTER ( kanpulu .. punarapi)

విపుల అభ్యంతర దేహ ధార .. ఏడు పుట్టుకల నదీ కావలింపు.. ఆవలించిన భిక్ష

తడిచిన నిద్ర దీపం పక్కగా తను టీ మరిగిస్తున్న వాసన .. తెల్లని పాల చుక్కలు.. సముద్రాల నురుగు.. కెరటాలు మోసిన గాలితో... మెరిసే ఇత్తడి గిన్నెలో..

విరూప చిత్ర మంచు కిటికీలో పొగని చల్లారబెట్టి.. నిష్కారణ చప్పుడుతో గాలి.. కొంచెం నీరు పట్టిన కలకి రెండో ముఖం కట్టుకొన్న ఝూము కలబోత రష్మీయ సెరుసులు..

నేను ఒక పాటకి మొదలుపెట్టిన గొంతుని.. కొంచెం సేపు తనకిమ్మని.. గొంతు కింద ముద్దుపెట్టి.. కప్పు చేతిలో పెట్టింది..

తన గాలి నేసిన శ్వాస .. మరో చూపు పండిన గుహగా మెరుస్తూ.. పెనవేసి కలకి చేరదీసిన పెద్ద పొడుగు ఛాయలు కాల్చిన మన్నింపులు..

తన మెత్తని చీర కొంగుని.. చల్లని పాలల్లో ముంచి.. కళ్ళని తుడిచి.. రాత్రంతా రాస్తూనే ఉన్నావా? అన్నప్పుడు .. ఆమె గొంతులో మంచు తాగుతున్న శంఖపు శబ్దం..

సమయ సంయోగ ప్రాణ నాడికి .. చేదు మందుని కలిపి.. ఒక గుక్కలో మింగించి ..మళ్ళీ కప్ చేతిలో పెట్టింది. కొంచెం నీరు పట్టిన తేనే చుక్కలు ఆమె వేళ్ళలోంచి రాలుతూ..

నేను తనకి .. ఎప్పటికీ .. ఈ విశ్వం ఉన్నంత వరకు కృతజ్ఞుడిని.. అనువాదకుడిని.. అనుసంధాన దేహ చలనని.. నిశీధర కథకి రెండో గుమ్మంలో మోసి తెచ్చుకొని శరీర మాగాణీ..

నీ స్క్రిప్ట్ వాళ్ళు చూశారట.. మొత్తం వాళ్ళ రైటింగ్ టీం అంత కూర్చొని..నాకు తెలుసులే.. ఇది టీ గా ఉండనియ్యి..అని నేను..

నేనే ఒక భిక్ష గాడిని.. ఫలితాలు ఎలా ఉంటె ఉండనియ్యి.. ఆమాత్రం భిక్ష నీ చేతుల్లో నాకోసం ఉందిగా... నిషేక్షాయ ఆందోళ చూపు ఆమెలో.. తలడ్డంగా తిప్పిన మాటలని వదలలేదు.

సాపేక్ష రుణ తీరుకి ..మళ్ళీ చెప్పుకొన్న మంగళ హోరుకి ..నల్లని బావురు రాతలుగా కప్పడిన ఝూము ముప్పులతో .. కలబెట్టిన నడక వెనక కూలిన మాయరా కక్ష్యలు..

కథ చెప్పిన వేడుక .. నిండి వెళ్లిపోయిన నుదిటి చిత్రాలు.. గదిలో పర్చుకొన్న నిద్ర సమయ అవశేషాలపై పునాది చేసుకొన్న అవకార చీకటి రాలిపోయి.. కలని తాగుతూ..

విపుల అభ్యంతర దేహ ధారని చేర్చుకొని .. ఝాము మోసిన నల్లని మంచు పోగులు పడ్డ నిద్ర గతిలో.. మళ్ళీ చెప్పుకొన్న పునరపి శక్తుల నిషాప గమనిగా .. ఒప్పంద నిర్మాణ గుహల్లో పాత దీపాలు

చేతుల్లో పుట్టిన నీటి చుక్కల రుచి కలిసిన మంగళ నీరు...పింగాణీ కప్పుల్లో కంటి నలకలు

చిత్ర కలాప సంధికి చెమర్చిన కరకు మాటలని కదిలిస్తూ .. తేరుకున్న ఝాము ముసుగులు .. ఉండీ లేకపోయినా అనుమాన చిత్రాల నిండా ఊగిసలాట..

.......................

ఏడు రోడ్లు.. మూడేసి కలల మధ్య కూరడి పోయిన కలత నవ్వు.. చేర్చి పెట్టుకొన్న నురుగులు.. వదిలించి పెట్టుకొన్న ఆయాస స్మర గతులని కలిపి.. చేరదీసుకొన్న ఇరుకు వీధులని దాటి ... అక్కడే ఏదో తీగ లాగిన సన్నని నీటి పాటని తాగి.. అక్కడే సత్రం.. పగలూ.. రాత్రీ తేడా లేని భిక్ష దొరుకుతుందని..

అదిమి పెట్టుకొన్న స్వలాప కూపార్థాల మెలికని దాటి...అక్కడే నీరు కట్టిన వంతెన ఎర్రబారుతూ.. చెమట పూచినా కాళ్ళ ధూళిని తుడుచుకొని..

ఆటే కూలిన జంట ఊపిరి ధారల కిందనే .. ఏడు పుట్టుకల నదీ కావలింపు.. విడివడని కలకి .. రెండో నాదమిచ్చిన శరణు మైలపు రుంధన గతిలో.. భూమి చుట్టిన కక్ష్య ఓడిపోతూ..

నిలకడ లేని అపార్థ నొప్పిని .. కదలికలో ముంచి.. గమనించి తప్పుకొన్న ..

మళ్ళీ ఏదీ ఒక అనుసార ధ్వని సాధనగా మిగిలి లేదని .. అక్కడే అంతా చిలికిన గాలి రొప్పుకి చెమ్మగిలిన కథని దాటి.. అటు వేపుగా ఉండిపోయిన చూపు నిడివిని చప్పరించి..

నీటి పాములు కదిలిన దేహభూమి లో శ్వాసని వెలిగించిన పుట్టుక సర్దుకొని ..కలిసిన చీకటి అనుఛాయకి మూడు ముడుల భిక్ష చేర్చుకొన్న ఆది నిరూప సంధాన చిత్రం కలిసిన పొగల రొమ్ముని పిండి.. రంగుల కోలాటం..

పునః చిత్ర ముఖాలని .. నిలదీసి కట్టుకొన్న సత్రాల బయట ఆ పాట ఇంకా ఐపోదని ఏడుస్తూ.. తీవ్ర సాధనకి లేవదీసుకొన్న అనుమాన దీపాల ఆవిరి మెలికలు చుట్టుకొని..

దుఃఖమూ చలనతో.. నిశీ రూప భేదన కట్టుకొని .. కూరుకు పోయిన భద్ర సాధనతో.. పెనవేసుకున్న ద్రవ ధూపపు నిలకడ సత్తువుల జుట్టుని విరబోసుకొని..

ఆ రాత్రి శ్వాస సత్తువులు నీరసించినపుడు .. ద్రవ చేలన ముఖాల ఒరిపిడి కౌగిలి మోసుకొని.. జోడించిన కథలకి .. మరిన్ని తెల్లబోయిన శబ్దాల నీటి గ్రహణ పోలికలు పొంగుతూ..

................

నిరాశ పొందికలు.. అక్కడ సర్దిన పడకలు ... పరిమళ కలల నీటిని చల్లి.. మునిగిన మహా చీకటి కలిసిన వీధిలో .. తడిచి పెట్టుకొన్న ఝూము మండల కక్ష్యకి ఝూముని తెచ్చుకొని.. బరువు తీసిన పరుగుతో.. విఫల సాధకి .. నిశరూపస చలన మూర్తి కలబెట్టుకొన్న పోలికలని అందుకొని.. అదే చేసుకొన్న ఒప్పంద ముఖాలు మోసి తెచ్చిన నెలలు..

అక్కడే ఉండిపోయిన సాంద్ర గడువుల మెలికని .. వదిలి .. పుట్టుకలు ఆవల నిద్ర లేచి.. ఏడేడు కలయికల శ్వాసని చిదిమి...ఆవలించిన భిక్ష ...

అదే అనుకొన్నాం .. మళ్ళీ దగ్గరయ్యాం ... త్వరపడని గతికి .. చిత్ర జ్వరం నెమ్మదించిన తీరికని..అల్లుకొంటూ..

మిశ్రణ సత్తువు కలకి రెండో భుజం చేర్చిన కథ తనదే.. నాకే ఎందుకో దగ్గర కాలేదు.

పల్చని నొప్పి చూసిన ముఖాల పట్టుని దులిపి వదిలిపెట్టారు.

అటిక వెళ్లనని .. భుజాలు చేసుకొన్న బరువు పల్లకీని .. వీధుల్లో తిప్పి.. మాట తీసుకొన్న హద్దుకి కడిగిన సంతాప పూర్ణిక వేలాడిన కాళ్ళని గంటల్లోకి చుట్టి చప్పుడు చేస్తూ..

ఋణం మోసుకొన్న అక్కడ రాత్రి పూర్ణత .. విపా సహిత అలవాలపు పుట్టుక చేర్చిన కథకి రెండో మలుపు చుట్టిన నీటి తెరలు..

పాటని తీసుకొని పుట్టలోకి చేరిపోతూ.. జన్మ దోషం పేరు చేసిన కథలో ఊపిరి అండని కట్టుకొని.. కొంచెం సర్ది పెట్టుకొన్న నడక దాచుకొని.. మహా భిక్ష .. తనింకా కనిపించని లేదు.

రుబ్బి పెట్టుకొన్న భూమి నమూనాలు చుట్టూ .. దేహ కదిలికల దగ్గర చేసిన కలత చిక్కబడింది.

..................

**a.అతిథేయ సమాంతరం.. నిరూప ద్రోణుల విరుపు.. సత్రం కూల్చిన బిక్ష**

యధాతదం .. కట్టి వెళ్లిపోయిన ఇంటిలో దీపాల పెట్టుకొన్న ఇల్లు .. కొంచెం నీరు పోసుకున్న చీకటిని చిదిమి.. ఇంకా తీర్చుకొని.. ఝాము ముంపుల నడక కదిలి ..

ఏదీ కనిపించదు.. ఉన్నట్టే ఉంది. తెలిసినట్లే కదిలింది.. మాటకి మాటని చేర్చుకొని కడిగి పెట్టుకొన్న

నిరూప స్థితికి హద్దుని కట్టుకొని.. తీర్చుకొని ఉండిపోయిన భాషణతో..

లోపలకి మోసిన దేహ చిత్రాల అలికిడికి ... తనే అని నేను..

ఎవరూ లేరు.. చీమలు పట్టేసిన భిక్షాపాత్ర పడి ఉంది.

అలా చెప్పుకొన్న దూరంలో .. విడిపోయిన కునుకుని వడపోసి .. నివ్వెర తీసిన వదులు గోడలు ..

కాస్త తమక పూర్ణపు నివ్వెర జడలని అల్లుకొని.. తడుచుకొంటూ..

అలవాటులేని నిద్ర పూర్ణతని ఝాము మండలంలో సర్దుకొని.. చోటు లేని కదలికనే పట్టుకొని..

సాధ్య ఛాయకి ఆవిరి పట్టిన కాంతిని వదిలి ఎంత వెదికినా .. ఆ వీధి.. కొట్టుకు పోయిన ఆ ఊరు..

తాళం బిగించిన పాటతో సత్రం మరి దొరకదని...

జార్చుకొన్న ఆచూకీలు.. మాయ పోసుకున్న నీటి వాగుల ధూప జాగృతి వేలాడుతూ..

నిద్ర చేసిన ఆ అరుగు ఇక లేదని..వాన ఆరబోసిన జోలె ఖాళీ ఐపోయిందని..

కాస్త ఎంగిలిపడాలని.. రొప్పుని సర్దుకొని.. భుజాలని చుట్టుకోవాలని.. నిరూప సర్గతి కాల్చిన

అంపకాల స్థిమిత బరువుకి.. ఒక అద్దం ఇమ్మని అడిగిన ఎవరూ ఇవ్వరు.

నేను ఉన్నానా ?లేనా ? ఎవరో వాకిలి నిలబడి నాకు చెప్పరు..

కాని నేను మరో ఇళ్ళకి వెళ్లాలని.. దుఃఖం చేసుకొన్న శేష భూమి నొప్పిని కడిగి..

చిత్ర పూర్ణతని కప్పించి పెట్టుకొన్న కథకి విరోప సాధన కట్టుకొన్న మరో స్థితి పోలికని అడిగి..

అతిథేయ సమాంతరం .. ఎండ పొడ తెలియని గద్ధింపు చేర్చుకొని ఎంత నడిచినా ..

తన చీర ఆరబెట్టిన సత్రం దొరకనే లేదు. అప్పగింతలు లేని నిషామి ధ్వని కణతల్లో నీటిపట్టు

దులిపిన దుఃఖం .. కొంచెం ఎంగిలిపడి వెళ్ళమన్న మాట ఇక వినలేనని..

ఎందుకో.. నేను కూలిపోతున్నట్లుగా ..

......................

భయసాధన .. ఉండీ లేకపోయిన కక్ష్యల వెంట .. దారి తెలియని మాయాజాలపు రంగు మోతాదుల

కదలని కూర్చుకొని.. జోడించిన చీకటి మోసిన నిరూప ద్రోణుల విరుపు .. అదే ఉంది..

అలా వెళ్ళినప్పుడు కనిపించిన ఆ అద్దాల గోళం .. కనబడని పెదాలపై మరకలు తుడిచిన కునుకు పట్టుకొని.. వినబడి తప్పుకొన్న నిద్ర గదికి చేర్చి కదిలిన ఆయాస సగం కలబెట్టిన కథ..

పొంగి కదులుతున్న రుణ సగాల నొప్పికి తెరలని కట్టి.. వెనకకి చేరి ఉండిపోతూ..

సమయం మోసి పెట్టుకొన్న పుట్టుకలు చేర్చుకొని.. నిస్త్రీత చిత్ర వాగులు ఎత్తి పోసుకున్న కునుకు మండుతూ.. పట్టి తెచ్చుకొన్న కదలికనే చేర్చి.. ఐతే అని తెలియని దీప మడులు.

ఝూము మార్చిన కథకి.. రెండో గొంతుని వడపోసిన భయం చేర్చుకొని .. అలా ఉండిపోయిన బియ్యం మూటలు.. నిద్ర సవారీ ఆగిపోయిన చీకటికి జోలెలో .. పట్టి తెచ్చుకొన్న మాటలని తుడిచి ..

విపదేయావి .. చంచలని కాపాడుకొన్న శిధిల చిత్రపు రంగుని పాతరేస్తూ.. అదే కలిపిన ఆయాస సగం..

అపార్థ నిద్ర గుట్టలో .. ప్రయాణ ధారకి కట్టిన దోసిలి మూసుకోక .. నిద్రని వదిలి తిరుగుతూ..

ఏదీ ఎక్కడా కనిపించదు.. వినిపించదు.. నీరునిచ్చి గొంతు తడపదు.

కొంచెం ఆ నిగ్రహ చిత్రం ఒలికిన నాజూకు మందలింపు.. చెదిరిన నిరూప పోలికలు కట్టుకొన్న

ఆ పెద్ద పెద్ద గుండిగలు .. కలబడి దూరంలో పిండుకొన్న ఝూము.. నదికి రెండు స్పర్థ నిలువు కొండలని కట్టి .. వంతెన పక్కగా నేసుకొన్న ప్రాణ శిలల గుట్ట.. ఆమె నవ్విన వీధి..

టీ పొడి కొన్న కొట్టు.. చీర నేసిన మగ్గం .. దీపాలు తోడిన భావి.. కలిసి చూసిన సినిమాహాలు..

బెల్లం వండుతున్న చెరుకు తోట మధ్యలో.. ఆరవిడుపు చీకటి ఏడ్చి.. కథలో పెనవేసిన నిప్పు

అమృత భిక్ష .. ఈ పరిమళంలోనే ఉంది.. అది దోసిలి కాదు.. నేరుగా నీ లోపల ఉడికే తీపి గాలి సల్లేర .. మాయ మోసిన చిత్ర గదిలో ఉండిపోయిన ఊరటలు.. నిలువు ఖండం తెగిపడి ...

ఏదో లేదు.. మరి అదే రాదని తెలిసిన ఒప్పుకోలు కనబడక ఊరికే చుట్టేసిన కల..

అదే దూరంలో ఊసు రాల్చుకొన్న ఆధార నిమంత్ర పూర్ణంలో పగగా రాలిన కట్టడి మెట్లు..

నన్ను నీతో తీసుకెళ్లని ఎన్నిసార్లన్నా నన్ను తను ఎప్పుడూ విననట్లే ఉంది.

......................

ఎవరు ఎటు పోయిన .. కదిలే నిద్ర గ్రహణ మూర్తులని తోసి వెళ్ళిపోయినా ..ఉండి చల్లార్చిన ముంపుల చిత్ర గుండం కలుపుకొని.. సజారా ధ్వని కనిపెట్టుకొన్న అవస్థ చీలికలు ..

నొప్పి ఖండాలు.. వంతు పోసుకున్న చీకటి సల్లవారపు మట్టి గోడలు మోసి తెచ్చుకొన్న దేహం.. అక్కడే ఉండి నిద్ర కదిలించిన ఊపుడు ధ్వనికి ...

తను చెప్పుకొంది.. మళ్ళీ మళ్ళీ వినాలని ఆశతో కట్టుకొన్న బాటలో తడబడింది..

చప్పుడు చెంచాలతో నీటి సాయం తెచ్చుకొన్న మునకలు కొట్టుకు పోతూ.. అదే చోటులో కట్టేసిన నురుగు దీవులు.. ఒంటి నిండుగా భిక్షా గాట్లని మోసిన పుండు..

శ్వాసలు పాతరేసి కథకి .. నీరు పట్టిన వరాలని పుట్టించుకొని .. మతి లేని సత్రాల నీటిపోటుని పట్టుకోలేక ..దారి తప్పిన కూడలి..

సత్రం కూల్చిన బిక్ష ... అదే మాయన దీప గాయపు లోపలి నొక్కుని వడపోసి.. ఊరిన కథతో తాగి వెళ్లిన మాటలకి చెదిరిన గట్టుని లాగిపోతూ.. అదే లేదు. ఇంకేం తెలియదు.

స్తంభాలు లేని ఊరిలో.. దిక్సూచీ పని చెయ్యని చోటులో.. నిరూప కలతకి నేసుకొన్న సగం నిద్ర కాల్చిన పూనక రేవుల్లో.. పట్టి తెచ్చుకొన్న కెరట నిందలు..

అక్కడే ఏవీ వదిలి లేవు.. తవ్వి తీసుకొన్న మట్టి రుణాలు మిగిలి లేవు..

..................

**b.తన చేరబెట్టిన నిద్ర ఇల్లు.. మధ్యలోంచి మధ్యలోకే .. సదా ఋణం**

తను రాలేదు నాతో.. నాతో నేనే రాలేను.. నిన్న నేను ..ఈ రోజు నేనుతో ఉన్నాననా? అనుమానమే ..

అదే గుండ్రంగా తిరిగి.. లోపల శ్వాసలో బలంగా దిగబడి.. నిద్ర తోసుకొచ్చిన సందడి ముసుగు తొడుక్కొని.. చలన శపిత గర్భ ద్రవం ఊగిసలాడి.. కదిలే నిర్ణయం చేరగిలబడి .. ఊపేసిన కన్ను పొదిగిన హద్దుతో కూలబడి.. తన చేరబెట్టిన నిద్ర ఇల్లు...

ఆమె ఇంటి ముందు.. భిక్షకై.. నిలువునా మహా శిలాజ ప్రవాహ ధ్వని లోపల మోస్తూ.. కణ కణమూ నిండిన కథకి వెలుతురు తెలియని మంచు పొగల అడివిని చుట్టి.. కాగడాలా వెలిగించి.. అమిత హద్దులే బయట రక్షకి నేర్పిన మాటలని దగ్గర చేసుకొని..

నేను అనుగ్రహిస్తాను కాని.. నువ్వూ రేపు ఇక్కడికే వస్తావా ? అంది.. అందులో ఒక దీర్ఘ అలసట .శ్వాసని నమ్ముకొన్న సదా చలన వినికిడి మోసిన నిర్ణీత బిగువు.. కాలబడ్డ ముఖాల వేడిమి.. అంటూ కట్టిన నీటి బెరుకు కళ్ళ లాలీమా..

ఇక్కడికి అంటే ఎక్కడికీ.. ఇక్కడా అక్కడా లేని సంచారిని.. అన్నానో.. అనుకొన్నానో.. నాకిప్పటికీ తెలియదు..

పోనీ నీతో వచ్చెయ్యనా? అంది. సంధి ఆవార్త గ్లానిత సరాసరి నేసుకొన్న అవధి దీపాల కథకి నేసిన చీకటి సంజామల అనుకృత నివేశ మార్గాన కట్టిన చెట్ల తాడిమి...

భుజానికి జోలయినా లేనివాడిని .. ఇక నాతో నిన్నెలా ... ఈసారి .. ఇది ఆలోచనగా .. నాలోనే ఆగిందని తెలుస్తూనే ఉంది..

ఆమె సరైతే.. కాస్త ఆగు వేడి వేడిగా తెస్తానంది.. నాకు ఏమాత్రం పరిచితం లేని పరిమళ శబ్దాలు.. పొగలు.. వాసనలు.. పాటలు ..

కాసేపటికి పిలుపు వచ్చింది.. కాళ్ళు కడుక్కొని లోపలికి  వెళ్లాను...

ఏమీ లేదు.. ఎవరూ లేరు.. ఎక్కడి కక్కడ వేర్లు బయటకొచ్చిన కాంక్రీట్ ఫ్లోర్ ..ఊడలు కట్టి రాలుతున్న గోడలు.. చీకటి నమిలేస్తున్న దీపాలు..

పగిలిన కుండలు.. బోర్లించిన గ్లాసులు .. పొయ్యిలోంచి లేచి మెల్లగా వెళుతున్న పాము..

నేను వెనుదిరిగానే అనుకొన్నా...

ఒక ద్రవ సీసా ఉంది.. మూత తీసి .. మెల్లజారుతున్న ఆ బంగారు వర్ణ పరిమళ భిక్షని అరచేతిలో వేసుకొని తాగాను. స్పృహ తప్పాను.. క్షణాల దృశ్య నీలపు అనుగ్రహం కురిసి చీకటి కమ్ముకొంది.

..................

అనుఛాయా ధార కలిసిన నడకలో పడి.. ముక్కలైన చిత్ర ధూప శిలాపాలు నేసుకొన్న వీధి..

అంపకాల శ్రమ చేసుకొన్న మన్నన వరద కనిపించిన బాటలు..

చెట్టు పాతిన సత్రాల పక్కాగా చలి మంట చుట్టూ తిరుగుతూ.. పాడి ఆడుతున్నారు..

ఆడి తూలుతున్నారు.. తింటూ నవ్వుకొని.. నవ్వుకొని తింటూ.. పాటలోకి దూరి..

తత్వ తీగలు సాగదీసి.. పొగ లేని కలతో ..

జడ విప్పిన కన్నుని నేసుకొని .. అదే దూరం పట్టిన రుణ పోలికని నెట్టుకొంటూ..

దీపం నేసిన కన్నుకి .. త్వరపడి కాల్చిన మాటలు మధ్యలోంచి మధ్యలోకే ఉండిపోయి..

సాయం చేరికల భిక్ష చుట్టూ .. విసిగిన నిద్ర శకున తీరాల్లో కలిసిన నిద్ర దర్శన కథగా ..

నేసై తడిచి రాలిన కొండలని దాటుకొని..

ఆమరిపాటు చేసిన దృశ్య సంగతి నేసిన కంటికి ఊదిన కలగా ఉండిన మాయ పాడుకొని ..

ఇంకేదో దీప రోదన నేసిన పై భూమి పోలికని తుడిచి .. ఆయాస నీరుగా నింపుకొని ...

గుర్తు తెలియని కణ విచ్ఛిత్తి ముఖాలు తేలిపోతూ..

ఔషధ భూమిలో తెరలు కట్టిన ఇల్లు.. కాస్త చీకటి కంటి పూతల సమయ ఊరటకి..

కాస్త ఎత్తులో పరిచిన నాపరాయి.. కన్ను పోసుకున్న కుండలు.. కొంచెం పొగ కమ్ముతూ..

బియ్యం .. కూరగాయలు..నూనె.. చింతపండు.. కారం.. బెల్లం.. చిన్న నెరుసుతో సిద్ధమైన పొయ్యి..

గెరటలు .. ఊరట విసిరినా చేతలు.. ఒక రుబ్బురోలు.. పింగాణీ పళ్లెం..

ఎవరో చెప్పి వెళ్లారు.. నువ్వు కొంత గ్రహించి.. ఆమెకి కొంత నైవేద్యం వదిలి వెళ్ళమని..

ఇది భిక్ష కాదా ? అని నేను..

అతను దీర్ఘంగా చూసి ..కాదు అని స్పష్టంగా అని..

నువ్వు అర్థుడివిగా ఇంకా ఇప్పటికీ ఉన్నావా?అన్నాడు.

విశ్వ రోధకి కలిసి చేసుకొన్న ఒప్పంద కమిలింత కట్టుకొన్న కునుకు మధ్యలో ..

ఊరాట కట్టిన చిత్ర విరోధ గమనని పోసుకున్న స్నాన సంపద మోసిన కథకి ఝాము తెరని దించిన కలగా ఉంచి.. మళ్ళీ చేర్చుకొన్న నిగుడు భావి .. శుభ్రతలు జారిపోతూ.. ఇంకేం లేని కబురుతో..

నేను మొదటికే వచ్చానా?

అక్కడ చెప్పడానికి ఎవరూ లేరు.. నా నేనుని చూసుకొనే అద్దమూ లేదు.

................

బి.తన చేరబెట్టిన నిద్ర ఇల్లు.. మధ్యలోంచి మధ్యలోకే .. సదా ఋణం

అదే కలాపం .. నిండా మునిగిన ధ్వనీ ప్రవాహం.. నీరు పట్టిన కథలోని కలకి నేర్చిన మంచు తాళం..

మార్చి తీసుకొన్న కాళ్ళు..

గుప్పెట తీసుకొన్న భరిణ .. ఏది ఉందో .. అక్కడే తచ్చాడే దీపాల నిలువు రాతకి జోడించిన

కథలా ఉన్న దృష్టి చిత్రం మొత్తం .. కలబడి .. ఇంకేం చెదిరిపోని మన్నికని దాటి ..

పాత్ర జీరల గొంతు కిందుగా దీపం వణుకుతూ .. ఇంకో దూర గ్రహణ బిగువు పట్టుకొన్న ...

శ్రమ చిత్ర అనుకరణ నేర్చిన కదలికనే కట్టుకొని.. నటనని నేసిన కలకి ..

ఊగిసలు పోసుకున్న పట్టింపుని కనుక్కొంటూ.. రుణభర తీర్మాన నిద్రాలకి ..

ఆ చీర నేసిన చీకటి కమ్మేసి.. ఉనికి నడకని దాచుకొని.. ఝాము నిషారా దువ్వుడు కలబెట్టి..

అలుము ముఖాల నొప్పిని చేరదీసి.. అదే పునాది చుట్టేసిన కదలికనే దాటుకొంటూ..

నిర్వాణ పోలికలని కట్టుకొన్న సదా ఋణం వ్యాపించిన పోలికలు నలిగిపోతూ...

నిలబడే ఖాళీగా మిగిలిన ఝాములో ,.. ఊపి పెట్టుకొన్న చిత్ర పురిని మళ్ళీ తిప్పి..

ఎంగిలి ఇంటి ముందు శిధిలమై.. శరీర రాధని తుడుచుకొని.. భిక్షా ఎంగిలి..

తరిమేసిన కథల పక్కగా నీరు పట్టిన వీధులని తాగి.. అమ్మి తెచ్చుకొన్న నిరాశ శ్రమల

కల్పిత క్షణామ మూర్తుల సర్దుబాటుని కప్పుకొని.. ఇంకిపోయిన చూపులో ..

నిండి పోసుకున్న గుర్తులని కలుపుకొంటూ.. రుణ విస్తరణ నేసిన ఖాళీల మధ్య కూలి పోయిన

ఆయాస్థ బిగువులు నేసిన కల ఉండిపోయాక.. నాపై నేను.. నేనై నేను..

కలత పూర్ణం మోసి తెచ్చుకొన్న గుణీమా రాశుల విచ్చుకత్తి ..

కోసి తీసిన రక్త నమూనా నిండా నేను లేనని.. వెదుక్కోమని.. ఒక మెసేజ్ పంపి..

ఇక ఎవరూ కనిపించలేదు.

..................

**c.సపరీత వాకిలి భిక్ష.. ఆగి వెళ్లిన కాళ్ళు.. రాలిన అన్నం మెతుకులు..**

అదే చెప్పుకొన్న దీపాల కొండని తవ్వి..అలసట తప్ప ఆచూకీ దొరకలేదని ఏడుస్తూ.. వీధులన్నీ

గుచ్చి పెట్టిన కథలో... నిన్నటి భిక్షలు మోసిన వంట ఇల్లు.. చప్పుడు చెయ్యక .. మాట బయటపడక..

నిలువెత్తు కసి బొమ్మల రాపిడిలో .. కవ్వించి చెప్పుకొన్న నీటి ధారలని కరిగించి..

ఆవిరికి ముంచి ఫోటోలు తుడిచాక .. నిర్భయ వాకిలి చేరుకొన్న మంత్రశాలలో ..
విర్భీత కంటి ఛందస్సుని చదివి ... అదే ఫోల్డర్లో ఉంచిన వర్డ్ ఫైల్ తేర్చుకోక..

నిషా ముగింపు చుట్టుకొన్న ఝాము మెట్ల ఆయాస నిడివిని దాటి.. కదిలే నిద్ర గుహల వెలుతురు మోసిన నడకని వదిలి.. సపరీత వాకిలి భిక్ష..

బిగి తగ్గిన చలి కుంపటి ఆయాసపడుతూ.. కదిలే చీకటి గోడల నొప్పిని చేర్చుకొన్న పెద్ద కొండల

విరోప ఆకర్ష పట్టుకొన్న నిడివిని సాగదీసి పెట్టుకొంటూ..

ఇంకో రుణ బరువు కరగని లోపలి కాల్చిన నీటి సాగు.. తేలిక పడిన నాజూకు దీప ముఖాలని కట్టుకొని..
చెర్చీ చేర్చని.. కలత మోడుల నిద్ర సవ్వరీకాల తోడు..

అక్కడికే మరే చిత్ర నిజామాయ కథని కట్టుకోక .. నిల్చి పోయిన కునుకుని నానబెట్టుకొని.. ఝాము మొదలు దూరంలో కదిలిన మాటని పట్టుకొని.. అదే ఛాయల విఫమయ సంయోగ క్రియ వదిలి పెట్టిన సంచారం.. నిగ్రహ ధూళిని ఆవరించి పెట్టుకొన్న దృష్టి సాధనగా ఉండిపోయిన కసి రాపిడి..

ఏదో తెలుస్తుంది.. తెలిసిన చోటే ఆగిపొమ్మని ఎప్పటికీ చెప్పదు..

అథాగ నీలం గుత్తుల చీకటిని ఒడిసిపట్టి.. కలత పోసుకున్న ఊపిరి రధం కూలిన కథని లాక్కొని ..

ఉరిమిన మొత్తం పేజీల మధ్య కుదిరిన ఒప్పంద రాత్రం తప్పుకొన్న నిడివి సాగుతూ..

సాధ్యన రుణ గండి పడిపోయిన నటనలని వదులుకొంటూ..

సమయ చిత్రణ విడి వాడి ఏడ్చినా హద్దులో.. కదిలే దేహ దర్శిత వికర్ష ముడిని బిగించి చేసుకొన్న ..

ఇల్లు.. తలుపులు సూచన చుట్టిన పెదాల రంగుల నడత..

కొన్ని వాదులు సామానులు మధ్య ఒలికిన నీరు.. తడి దేరిన అంపకాల నొప్పిని ఉడకబెట్టి..

మాట పట్టుకొన్న బాజారులో ఎవరూ పలకరించరు..

వేల జనం మధ్య భిక్షాపాత్ర ఒక్కటిగా ఉంచి నడుచుకొంటూ .. చీకటి పేర్చిన ఆయాస వానల పాట …

…………………

ఎవరూ ఏదీ చెప్పి సిద్ధం చెయ్యరు.. వెనక చూపుకి నిండిన వానతో ఇల్లు..

సత్రాలు నేసిన మాటల పక్కాగా .. తానే చెప్పుకొన్న ఆయాస నిధి సానబెట్టిన మసక ఊరట తాగేయబడి .. కొంచెం నిస్సత్తు గడిచిన చీకటిలో…

బైరాగీ వంచన తప్పిన తెర .. లోపల నా కథే ఆడుతుందని నవ్వి.. నీ నిన్నంతా నీకు దొరకని ఆటగా మారిపోయింది..

నీ పాత్రని ఎవరో ఎత్తుకు పోయారు..

ఇంకా ఎవరు రావాలని.. ఎవరు గుర్తుపట్టాలని.. తీర్చి పెట్టుకొన్న గుమ్మాల బయట ఊరు ఓ నటన.. నువ్వు వెళ్ళిపోయినా … ఉన్నా ..అదేం భాద పడిపోదు.

దుఃఖం నీకే తెలుసనీ మోసపోకు.. బావిలో ఊట ఇంకా వస్తూనే ఉంది.. అందరూ తోడుకొని తడుస్తూనే ఉన్నారు.

నుదుట ఇంత బొట్టు లేదు.. దేహంలో ఓ పచ్చ బిట్టు లేదు.. నిన్నెవరు వేరేగా గుర్తుపడతారు..

వెళ్లి పో.. నిద్రలోనూ.. దోసిలి తీర్చుకొనే ఉంచు..

నీవు ఇక అర్హత ఒక్కాసారికే భిక్ష … అదే ఆఖరు.. నీ జన్మ వృత్తాంత మొత్తమూ..

ఆగి వెళ్లిన కాళ్ళు.. ఎంత కొట్టిన జాతీయని తలుపులు.. క్షామము నిండిన బాటలు.. వదులు నీరు గుప్పిన చెట్లు..

ఛాయా గుప్పెడు దాహ చిందులు పండించలేని ధాన్యం..

శ్వాస .. నిస్వా కూల్చివేతని వదిలి..ఊరికినే ఝూము ఎండలో కమిలిన కథని వదిలేసి.. ఆ మలుపులో పోగొట్టుకొన్న నడకని తెచ్చుకొని.. భూమి వెంటతెచ్చుకోమను..

అదే ఉంది.. సదా శ్రమ అలానే గడించే కలతో పొడి బారిన గొంతు చివుళ్ళలో కూలబడి.. గడ్డకట్టి.. తేరుకోలేక

………………………

జత సమయ నిర్మికాలు .. నిడివి చుట్టిన దేహ గదిలో ఊడ్చి పోయిన దుఃఖ చంద్రుడి నిరాఘా ధ్వని కలతలని నలిపి.. చేరదీసుకొన్న పొద్దు గంటల మధ్య పూడికని జత చేసి .. ఇంకేం వద్దని కదిలే కథతో దూరం జరిగి..

ఏడ్చి చెప్పుకొన్న నిన్నటి కొండల వెనక తీరుగా ఉండని ఆటపట్టింపులు ...

ఆ ఇంటి చెట్టు ముందు కూలబడ్డాక.. పై నుంచి రాలిన అన్నం మెతుకులు..

నీరు పట్టిన కట్టెలు..పురుగు పట్టిన బియ్యం.. పాచి పట్టిన పాత్రలు.. చీకి పోయిన దుప్పటి.. శ్వాస ఉబ్బిన ఆయాసంతో ..సన్న నొప్పిని ఆరబెట్టిన కలకి ధూపం వేసి..

పోలిక చుట్టేసిన కలలు .. మోసరాతలు.. నిండు దర్శన రోగాల మధ్య కథగా నింపుకున్న కేకలు.. శంఖాల వాన దాచి పెట్టిన గుహల్లో నీరు పట్టిన చూపులకి.. విపుల నిలపేత తాకిడి జతచేసి కూల బెడుతూ.. ఇంకేదో తెలియని సరీయాల కృప..

విశ్వపు వెనక రంగులో తప్పించుకు తిరుగుతున్న నిండు వసరాల వెనక పోత పోసిన దేహాలకి వడ్డించిన రాతి శిధిలాపై చెక్కిన భిక్షాతినుబండారాల బొమ్మలు..

విశ్వాస స్వాదన కప్పుకున్న తేదీల మధ్య తేరుకోలేని కెరటాల సర్దుబాటుని ఊది.. తెల్లని కెరట తాళాలు చేరుకొన్న ఓరిమిడి కంటిలో.. సాధ్య రశ్మి నిలదీసిన విహ్వళ ఉద్రేకం..

చల్లరిన ఒడ్డుని దాటి .. అక్కడే సత్రాల పొగ కనిపించిన .. లోపల కనిపించని నీరుతో.. నల్లబారిన పెదాల కేక అక్కడకి చేరకపోతే..

ఏదో దగ్గర పడుతుంది.. మళ్ళీ చేరుకొని చెప్పుకొంటుంది.. అక్కడే ఉన్నాయని చెప్పినా .. నమ్మకం కుదరని నడక ముందుకి పోదు.. వెనక్కీ రాలేదు.

.........................

**D. వివరం మాసిన భిక్షాప్రశ్న ..శేష భూమి అంపకం.. నాలుగు ముఖాల దేహ సృష్టి**

వాన సిరి మోసిన వెలుతురు గడ్డపై .. నుదిటిని తాకించి ..కలిసి చేసుకొన్న మాటలని తీర్చిన చీకటి అనుయాయి ముడిని బిగదీసి.. .. వివరం మాసిన భిక్షాప్రశ్న... తలపండిన నగరంలో సత్రాలని తోసి .. డంపింగ్ యార్డ్స్ పక్కగా వదిలారని..

కళ్లలో పెట్టుకొన్న బొట్టు రాసిన దిద్దుబాటుని చెరుపుతూ.. మళ్ళీ చోటు అడిగిన కథని తీసుకొని.. ఆ వెనక్కి వెళ్లి అడిగి తెమ్మని.. స్థితి మాయకి ఒరిసిన చీకటి గొలుసుని కట్టుకొని .. ఇంకిపోయిన చీకటిలో .. ఓ బిక్ష తడిచిన ఇల్లు కావాలని ఏడుస్తారు.

పాపం వెళ్లినా .. ఏం అడగాలో మర్చిపోయాడు.. ఇలా ఏళ్ళగానే నడిచి.. ఓ రోజు మధ్యలో గొయ్యి తవ్వుకొని.. లోపలి వెళ్లి.. కాసిన్ని నీళ్లు తాగి.. మట్టి దుప్పటి కప్పుకొన్నాడు..

శ్వాస చక్రం అలుపుని తీర్చుకొని .. ఆవలించి.. నిశ్వాస ఎంగిలిని ముద్దు పెట్టుకొని .. కలబోసిన నిద్ర జాడలు విరబోసుకొని పాటలో తూగుతాయి..

ఇక మరో  అనుమానం లేకుండా .. అక్కడా ఒక నిద్ర పూచే పెద్ద చెట్టు వెలిసింది..

ఆ చెట్టు కోసం .. రోడ్ రిలీజై చేసి.. ల్యాబ్ కట్టి.. పరిశోధనలను మొదలుపెట్టారు.. అతను తన దేహం అక్కడే పారబోసుకొని..నిద్ర బిక్ష ని గ్రహిస్తూ వెళుతున్నప్పుడు .. ఒక రాత్రి తన నడుముకు తాడు కట్టుకొని.. రెండో కొస అక్కడ ల్యాబ్ లకి కట్టి.. ఆచూకీ దొరకకుండా లాక్కెళ్లి పోయాడు.. అలసట .. అనుకరణ .. చలన సత్యం ఉడికిన కథలో రంగు తీసిన మాటని కప్పుకొని .. ఇంకేం కావాలని ఏడ్చి తప్పుకొంటారు..

ఇక ఏం చెయ్యడానికి ఏదీ లేదు.. కదిలించి పెట్టుకొన్న దేహ భూమి ఘటన మిగిలి లేదు.

చప్పరించిన యదార్ధ కౌగిలి నీరు పట్టిన ఆయాస బిక్ష బరువై..

అప్పుడే ఆ నగరపు నడిబొడ్డున ఓ పెద్ద సత్రం వెలిసింది.. భిక్ష దొరకని ఎంతో మంది.. అక్కడి నిద్రలో సాయుజ్యం పొంది.. అతనిని కావాలనుకున్నారు..

ఒక ఛాయా ధ్వని.. చప్పుడు చెయ్యని శంఖం.. మొత్తం చిల్లులుతో నిండిన మురళి.. మోగని గజ్జెల బాక్స్ .. ఇవి తప్ప అతని జోలెలో ఇంకా ఏ ఆచూకీలు దొరకలేదు.

కాని ఓ కొండ చివర .. కొంచెం పగిలిన సీసాతో.. వాన నీరు పట్టుకొని తాగి.. గాలిలో ఎగిరిన చీరలా ఎగిరి.. మాయమయ్యాడు.

చెట్టు కూలిపోయింది. భిక్ష సత్రాలు దేనికని ఎవరో అరవడం వినిన ఆకాశం అక్కడే బద్దలైంది.

వివోర్ధ మాయన తెలియని వికార దర్శన అడుగంటి.. సమయం సరి చేసిన పెద్ద నీరులా సీసాలో పడి మోసపోయిన కథలు.. భిక్ష కావాలని ..అడిగి అడిగీ . శైలులుగా మారతాయి.

................

ఇదెందుకు అన్నపుడు .. ఇది లేకపోతే అని గొడవ పడతారు..

అప్పటికే భిక్షా పాత్ర చేసిన శబ్దం ఎవరూ వినలేదు.. గడుసుగా దాచుకోలేదు..

ఒక గుడ్డి .. ఒళ్ళంతా పుల్లతో కుళ్ళిన ఓ దేహం ముందు నిలబడి.. నీ భిక్షా పాత్రని ముందుకి జరుపు.. నా భిక్షని స్వీకరించు అంటే ..

అతనికి లోపల పగిలిన సముద్రం .. కెరటాలతో ఎగరేసి కొడితే .. ఎక్కడికి పోయి పడ్డాడో మళ్ళీ తెలియని లేదు..

ఏడుపు బొమ్మలు.. వెనక్కి జరిగిన తేదీలు వెనక పుట్టు వివారాలు.. మళ్ళీ లేచిన మూడు రోజుల పండగ నిర్మాణాలు.. భిక్షా పాత్రలు పూస్తున్న చెట్టు..

ఏదీ అనుకున్నట్లుగా జరగలేదు.. నిరాహారిగానే చనిపోతానని.. జోలెలో దొరికిన రెండు మెతుకులని మింగి.. కళ్ళు మూసుకున్నాడు.

కల రంగుని విడిచి.. కనిపించిన ఎండ అండని కుదిపి.. చిలికి.. వడపోసి.. పుండు పడ్డ అరచేతులని చూసుకొంటూ.. కుమిలి..

అదే నేను.. నీలోపల నేనుకి చోటు అడిగిన సవారీ రంగుల దేహం .. ఊరట పెట్టిన కథకి.. రెండు వెన్నుని కాల్చిన మంట మోసుకొంటూ.. రుణ ప్రతీక కలిసిన ధూప చిత్ర కణిళిక ...

అదే ముందూ జరిగింది.. ఇప్పుడు అర్థం కాకుండా పోయింది..

అటు గోడకి వెనక నుంచి.. పాట .. అలాంటి గొంతు ఈ భూమి మీద వినడం కష్టమే..

పరుగున వెళ్ళాడు.. కాళ్లపై పడి.. అతని పండుని తడి బట్టతో తుడుస్తూ.. ఈ పాటని నాకు భిక్ష గా ఇమ్మని ఏడ్చాను.. అదే వివర్ణ వివరంలో కాచి పెట్టుకొన్న కొండల ఛాయా లోయలు..

అతను నవ్వి .. చీకటి ధూళి తెర కమ్మాక మరి కనిపించలేదు.

నేను నలుగురినీ పిలుచుకొని .. గొంతు సరి చేసుకొన్నాను.. పాటే కాదు.. మాటనే.. శబ్దాన్నే లాగేసిన గొంతు .. శూన్యాన్ని కావలించుకొంది..

నా ఆనందానికి అవధులు లేవు.. నేను భిక్షని ఇవ్వగలిగానా ? అని అరవాలనుకొన్నా .. మాట రాలేదు.. కాని పై నుంచి వాన మొదలైంది..

అందరూ ఇక చాల్లే వేషాలని వెళ్లిపోయారు.

................

సంతర్ప దిగులు కరిగింది .. ఎత్తి పోసుకున్న నుదిటి నీరు ఎండిపోయి .. బీడు భూమి బీటలు తీసింది.. ఏది ముందు .. ఏది వెనక.. ఏది అందుతుంది.. ఏది అందదు,,

ఎలా చెప్పుకోవాలో తెలియని దూర ఘర్షణ మోసిన కలతకి నిర్మాణ రూపపు పిడిని చుట్టి.. కథలో మాసిన కలకి మళ్ళీ స్నానం చేయించి .. నీటి బట్టన్ కట్టి.. రెప్పల పక్కగా కథని సాగదీసి.. నివర్ణ స్థితికి మోసిన కలత ఝూము చెదిరిన గుట్టల మధ్య ఊరటని వడపోసి.. దుమ్ము లేపిన రోడ్ల పక్కగా సత్రాలు కడుతున్న హడావుడిని తాగి.. దారి మసకల మత్తులో గజ్జెల చప్పుడు విని ..

అది మరో చిత్ర ద్వయపు ఛాయని కొరికి .. గోడని నెట్టుకొని.. తలుపు చివర వేలాడదీసిన చేతులని సంచీలో వేసుకొని.. వెళ్ళనా ? అంటుంది.

కథ సాగిన నిర్ణయ ముట్టడి అలవాటుగా చేరుకొని.. నాలుగు ముఖాల దేహ సృష్టి .. ఏడ్చుకొంటూ అలవడి రాతల పెద్ద నోరుని తెరిచి .. వాన కుండలు బోర్లించిన చీకటి ఆనవాళ్ళని తుడిచి.. గదిలో ఉండిపోయిన ఖాళీ కాళ్ళ చరుపుని నేసుకొని..

వద్దనే నిద్ర గుసలో పడి.. సర్దేసిన కంటి రాత్రి కన్నుని అరగదీసి.. కథకి ఒరిగిన శీతల ఎండ .. టీ మరిగిస్తూ.. మళ్ళీ అదే చోటులో మనుషులు భిక్ష కోసం చెప్పుకొంటున్నారు.

..........................

5. CHAPTER

**అనామక దీప బిక్ష .. నిడివి కూలిన బాటలు.  ( core of artist )**

అంచులు తడుపుకొని.. రుణ దేహ చిత్రం కట్టిన త్రిగుణ రుచి వండి తెచ్చిన భిక్ష ..

నిషార భూమి గతికి పండిన కథ .. మోసి తెచ్చుకొన్న కథన ఊహిమని లేవదీసిన కునుకు పట్టుకొన్న

దోష నిరాకరణ ... విశ్రుమిత నీటి గండం సేసి తెచ్చుకొన్న ఆనవాళ్ల నీటి గుణి,,

అదే నేనై.. స్పృహ మోసిన పగటి నడక .. కదిలిన గోళమూ.. అలిసిన చెమట సముద్రాల

దడ దడ లని ఒడిసిపట్టుకొంటూ కదిలిన శ్రమా వలయ నిద్రాణ కాపిన భయం..

విరిగిన బాటలు వెంట కప్పుకున్న నిద్ర శ్రమయాలు నేసిన కథకి రంగులని దులిపి..

ఇంకేం చెప్పుకొని ఇరుకైన నవ్వుతో.. చల్ల నీరు కలతని పట్టుకొని వడపోతలు.

ఊరేగే చలన ఊపుల మధ్య కోలాట ఛాయకి .. నిండు ఛాయని అద్దిన చూపుకి ఇంకో తెలియని

దూర నిమిత్తం కట్టి వాళ్ళు .. నిన్ను కాదులే అంటారు.

చెప్పి చూసిన వీర భూమి .. కాస్త బొట్టు దులిపిన ఝాము మునకల కావెడ ..

అనుమానం తెలియని నడక చరిచిన నీటి రాకల దీప మన్నుని చుట్టి.. అదే బొమ్మని చేసి..

లోపల జోలెలో వేసాక.. సంచీ రోజు రోజుకీ బరువెక్కుతుంది.

ఇదే నేనని ఎంత అరిచినా ..ఆమె కరగదు.. నేను కాదన్నట్లే చూస్తూంది..

ఎవరమూ నేను చోటు పెట్టిన నిద్ర పక్కగా ఆగిపోలేదని గట్టిన ఏడ్చి.. రంగు మార్చుకొని తప్పుకొంటారు..

లోపలి రాలుతున్న మెట్లు.. దిగుడు బావులు.. కొండలు.. నది పట్టుకొన్న ఝాము కొండల్లో పీల్చి పెట్టుకొన్న ఆశ్రయ సమయ నిర్గతి పట్టుకొన్న శ్రమ మోడులు ..

కథా నిగ్రహాలు మోసి తెచ్చుకొన్న విడి విడి భయాల రొప్పుని కడిగి .. దాహం ఇమ్మని. దీపం సర్దమని...

ఇంకో తెలియని ఆపర్య నిమ్మళంలో కాల్చి ...చెట్టు వెన్నుని తొలిచి ...దూరం చేసుకొన్న ఇల్లు..

పిలవని రోజునీ .. తలిచిన రుచినీ .. దుఃఖం కప్పిన సత్రాల మధ్య ఉడికే ఆకలి కన్నులో ..

భూమి అనేక పర్వాలని వడపోసి పర్చిన ఏక రవ రవ్వల దుప్పటి వేలాడుతూ..

మరో చాటు చుట్టిన అద్దంలో నేను .. చూసుకోలేక వణుకుతున్న భయం.. అడుగు పడటం లేదు..

శ్వాస తిరగడం లేదు.. దేహం వదలడం లేదు.. కథ అంతగా తెలియడం లేదు

ఆమె బయట .. నా నిశ్వాస చుట్టూ గంట మోగించి.. సమయం మించి పోతుంది..

నువ్వు ఇప్పుడు రాకపోతే .. నేను భిక్షతో వెనక్కి వెళ్లిపోతానని సన్నని గొంతుతో అనడం ..

నేను ఆ చీకటి చాటు చేసుకొని.. నన్ను మించిన కథకి ముఖాలని తోడుకొని.. వదిలి పెట్టిన గాలి నడతల గడువుకు తేరుకొని.. అనామక దీప బిక్షని అడిగి అక్కడ నుంచి వెళ్లిపోవాలని..

ఎవరూ తొందర పెట్టక పోయినా .. నాకే ఈ కంగారు.

ఆవిరి కాలిన వణుకులో చిత్రంగా వినీ వినిపించక ,,, లోపల పుప్పొడి తెరలో కనిపిస్తోంది.

.................

నిర్ణీత సమయ భయమూ.. శ్వాస రుచిలో కలిపిన గుప్పెడు మట్టి.. రాతి భావి నీళ్లు.. ఆకాశ మండలంలో ఏడ్చి తిరిగిన ఎర్ర పిడుగుల తూఫాన్ కలిపి .. భిక్ష ని వండి.. నీకై ఎదురు చూస్తూ ..

నిడివి కూలిన బాటలు... నింపి వెళ్లిపొమ్మని .. నీటి పూతలు పెట్టుకొన్న మాటలు ఎంత కురిసిన ..

అదే చోటులోకి.. ఏ లోయా ఒరిగిపోదని చెబుతూ.. కాలిన దేహ చిందు నిఖరితని వడపోసి..

స్థిమిత ఖచ్చితాల మధ్య ఊరేగే చిత్రా రవ్వల పూతని చెదిర్చి.. గడిచిన కట్టడాల వాసన పట్టుకొన్న

చెట్ల కింద నిద్రపోతూ ... అనులోమ మాయకి కప్పుకున్న ఆకర్ష నిండు కణ విచ్చిత్తి.

నీరు పట్టిన గాలి అండలో ..తన చీరని వదిలి పెట్టి పోలికని తాగిన ఆయాస ద్రవ కలతని కమ్ముకొని.. జోడించిన కినుక ... కొంత భాషణ ఇగిరిపోయిన ఆ రాత్రి స్టేషన్లో .. రైలు జడలు బరువెక్కిన వినికిడి

రొద మీదకి వస్తున్నా తప్పుకోక .. తననే పట్టుకొని.. ఆ చివరి బోగీలో భిక్ష చేరుకుందని నమ్మి

నువ్వు చేసింది ఏం బాగా లేదు... ఐనా ఉండిపోయే ఖాళీలని తట్టుకొని..

హెచ్చరిక పండిన నిడివి రక్షకి.. ఊరేగిన చింతన మూర్తుల విపరీత గాలివాటపు తలనీరుకి ..

పట్టుకొన్న నదీ గతం.. నా కథని తెచ్చి ఒడ్డు చేరని పడవ.. పగిలిన భిక్షా పాత్ర..

నిద్రశపిత కలబాటు ముఖం ఊడిపోయిన కళకళ నొప్పిని విడదీసి..

అదేం ఇల్లు కాదు.. మూడు నిలువు రాళ్లు నిలబెట్టిన సంకేత చిహ్న నెట్టుడు రధం...

అదేం ఊరు కాదు.. ఇల్లు కూడా లేని కొండ రోడ్డులో వదిలిసైనా అనాధ బాటలు మోసుకొన్న నదీ విరుపు..

సవ్వడి ఆవలింత .. ఆధ్య రమింతన కలిసిన దూరపు గ్రహణ కైపులో దిగదుడిచిన దిష్టి..

కాలితో తన్నిన కొండలు మెలిక పడి.. కొన్ని కనుమల మధ్య చీకటి లోయ అరుపులోంచి ..

పైకి లేచిన పొగలు.. గంట శబ్దం.. వాలిన సిమెంట్ బెంచీలో సగం విరిగిన దేహం .. పొద్దు దొరకక..

భిక్షకి వెళ్లే అర్హత లేదని.. పుండు పడ్డ కాళ్ళని చూసి.. నల్ల నవ్వు దాచిన చీరని కప్పి.

.కొంత ఉపవాసం ఉంటె ఏమౌతుందిలే .. అని వదిలేసిన నిద్రతో.. చెరిగిన చూపుని కట్టుకొని..

ఇంకిపోయిన హద్దులు.. కల నిశిత కమ్ముకొన్న ఝాములో హోరిమి..

సమయం మళ్ళీ ఎండిపోదు.. భూమికి తోడునీ అడగదు.. మారానని చెప్పదు.. దోషము దాచుకొన్న

దోసిలి నిండి.. పండిన చీకటి నిలబోత ... పలబోత నిపరీతాధ్వనిని స్వాధీన చేసి... కరుకుగా దేహం

దులిపి కనబడక.. మాట తప్పుకొన్న నిహీత దర్పంతో.. ఇగిరిన రుణ నిద్ర కావలింపులని కట్టుకొని..

వాళ్ళు అటు తిరిగి వెళ్లి.. మరి కనిపించరు.

.........................

**a.చింకిన దుప్పటి.. సత్తు పళ్లెం..కాలి నడకల బిక్ష**

అదే సమలయ చిత్రం మోసి తెచ్చిన నడకగా ఉండి .. కథని నేసి కలబెట్టిన కునుకుతో ..

ఒత్తిన చీలికలని కట్టుకొంటూ ... నీలాప దర్శనకి చేరుకొన్న దీప స్థలం .. అదే కబురుని కట్టుకొని ..

వర్ణ దీపాల మధ్య కథని సాగదీసి.. అక్కడే ఉండిపోయిన కథకి ...

రెండో వివర్ణ గండం దాటుకొన్న ఝాములో పడి .. పోలికని వదిలి తిరుగుతూ.. పేరుకు పోయిన హద్దుని కాపాడుకొని.. లోపల ఉంచిన ఖాళీలని కప్పుకొని.. నివేశ చిత్ర ఊపులని ..

ఒడి దూరమైనా నది పక్కగా ఓడి పోయిన పాటల గుట్టలో ... సజావు నిచ్చేన రాళ్ళ భిక్ష ..

విశ్రమ ధ్వని కొండల్లో .. ప్రతిధ్వనీయ నీరుల గుట్టలో చేరి ,, పై నుంచి కూలుతూ..

హద్దు మోసుకొన్న చీకటి కాల్చివేతని కలిపి .. చిలికి .. ఆరబెట్టి ..శరీరం చేసి చెక్కుకొంటూ..

అక్కడ మోసి తెచ్చుకొన్న ఇల్లు.. శిధిల దీపం కలబెట్టుకొన్న కలతో .. నిండి పోయిన దీపాల జ్వరం ..

ఒంటి పోసుకున్న కళ్ళకి చూపుని ఆరబెట్టి.. రుణ మూర్తుల కలతకి నేసిన మహా రూపక సంధిని కలబెట్టుకొని .. త్వరపడి ఉండిపోయిన మాటలని కట్టుకొని .. సమయ సత్తువు చుట్టిన కల పట్టుకొని..

మరో శపిత నిందని కట్టుకొని కాల్చిన పుట్టుక నీరు పాటలని వెళ్లిపోయిన ముఖాలు.

దేహ భుజాల నొప్పిని కరిగిస్తూ.. పగిలిన నిద్ర రుణాల వేసట కట్టుకొన్న ఝాములో పడి ..

అప్పటికే చుట్టుకొన్న మాటలని వదిలి.. చేతుల్లో కదిలి జారిన పేజీలని పట్టుకోలేక...

తను వచ్చి వెళ్లిపోయిన పరిమళం ,.. భిక్ష వండిన పొయ్యి.. కలని ఆవిరి లో ముంచిన గాలి రుణాలు.. వద్దనుకుని చెవిలో చెప్పిన నిరాశ శృత నిద్ర విడి ముక్కల నివేశ గతి ఊపులు..

అదే సగపు .. మళ్ళీ చుట్టుకొని కాస్త నిందలా మెలుకువ .. గురుత్వ సమయ అద్దక ఝాములో

నెరిసిసిన అద్దాల మధ్య తనని గుర్తుపట్టే దేహం.. నీరు పట్టిన మచ్చలు చెప్పే కథలు...

ఎదురుగా చింకిన దుప్పటిలా నేను.. ఇంకేం తెలియని కునుకుని కట్టుకొని ..కూలిపోతూ..

దేహ సఫలత చెప్పిన సత్రాలని కట్టుకొంటూ.. నెట్టుకొని తచ్చాడిన శ్వాసని కుదిపి..

వెనక్కి తీసుకు వెళ్లిన నిద్ర యుగాల తీరుని మోసుకొని.. ఇగిరిన కలకి మోసి తెచ్చుకొన్న

చీకటి రాళ్ళ కూర్పుని జోడించి.. గమనించే ఉండిపోయిన నడకని సర్దుకొని..

అక్కడే ఉండమని.. అదెలా వీలు.. ఆ భిక్ష ఎప్పటికీ సిద్ధం కాదని తెలుస్తూనే ఉంది..

ఏమీ లేని దేహం విరిగిపడి.. కొత్త నీటి ఋణం చేర్చిన ఆ కొండ చివర రైలు ఇంకా నిలబడనే లేదు.

ఎలా ఒప్పుకొంటాం.. అక్కడే ఉందని.. తెలుసుకొన్నదే లేదు..

....................

ఎంగిలి పడ్డ శరీరం .. అడ్డంగా ఉండిపోయిన సాధన తీవ్రాల నిద్ర గురిని పక్కకి లాగి..ఎటూ పోలేని

నివేశ రాత్రంలో కూరుకు పోయిన మాటలు పట్టుకొని.. చేతులని ఒంపుకుని ...

సరి చెయ్యని విపరీతాల .. నా లోపల ఊపేసిన కన్నుతో.. పగిలిన దేహ గ్రహణ ముంపులని

చేరుకొన్న ఝాము కొండల్లో ... నలత పట్టిన నాచు నవ్వులు జోలెలో జారిపడి...

ఇంకిన లోపలి భుజాల నొప్పి.. ఇక మోయలేననే అరుపు.. పై నుంచి కూలే అపార్థా భూమికి

శరణుని అడిగిన పోలికలని వద్దని .. గడుసుగా మోసుకొన్న ఝాము పూటల ..

ఇంట్లో కమ్మేసిన ఆవాళి గతిలో పోసుకున్న బొమ్మ...లు.. ఎండ గట్టిన నిద్ర పూతలు..

ఇదొక చెప్పి వెళ్లిపోయిన సందర్భమంతే .. ఏదీ ఇక అలా ఉండిపోక .. నటనని కనిపెట్టి ..

రెండో దశ కప్పిన దీప సమ్మెట మోతలు సాగుతూ.. పొలమారిన రుణ సగాల కలత బరువు

చుట్టూ చక్రాలు.. రాత బల్లలు.. వడ్డించిన కళ్ళ కింద నీరు పోసిన బరువులు..

అదే పక్కగా ఉండిపోయిన సత్తు పళ్లెం .. విసిరేసిన మంచం .. చిల్లులు పడ్డ జోలె..

అద్దెకి తెచ్చుకొన్న జోలె.. మాట తీసుకొన్న కల ...తాను నాకు మాటని ఉంచుకోమని బతిమాలి ..

సిగ్గు మార్చిన బొమ్మల చుట్టూ.. గుమ్మాలని నిలబెట్టి.. రుణ పూర్ణ కౌగిలిలో నేసుకొన్న దీపాలు..

గుట్టు చప్పుడు కానీ నిరాశ మోసిన కథ.. అనబోయిన మాటలు కిందపడి నానిపోతూ...

ఆ ఇల్లు నాకు ఇచ్చేస్తామంటారు.. అదెలా ఒప్పుకొంటాను.. నాకేం వద్దని చెప్పడానికి.. కావలనడానికి..

ఈ సంచారం మళ్ళీ ఈ చోటు ఉందో లేదో తెలియని నేను.. ఎక్కడ ఎవరికీ చెప్పి ఆగాలి..

అన్నీ చెదిరి పోయిన నిద్ర పూర్ణ కాల్చివేతలు .. చెప్పుకొన్న ఇంగిత మోతలు.. బరువెక్కిన ఋణం

చేర్చిన కథకి రెండో గొలుసుని బిగదీసి.. అదే ఉండనే నడక చివర కదులుతూ..

చిత్రం మోసిన జ్వర అనుతాప ముఖాలని కట్టుకొని.. మెట్లని సాగదీసి.. రెప్పల కింద అరగదీసి

భయం నేసుకొని .. పల్చని సైగల దగ్గుతో.. అనువదించని కలతని వడపోసి..

కొంచెం ఉండి .. కొంచెం లేక కడిగి పెట్టిన అలసట మోసిన చీకటి అనువాద గుండ్రల్లో ..

కాటుక బండలు... కుంకుమ గుండాలు.. కొండల అరుపు .. నిలకడ అడ్డుకొని.. అరగదీసి..

.................

చకిత నిదార్లయ మోసిన కళ్ళకి ఎత్తి పెట్టిన కవ్వింపుల మాయని చేర్చి.. కలసిన శత్రు శిభిరం బయట .. కొంచెం చప్పుడు సర్దుకొని.. మొదలై వెళ్లే కాలి నడకల బిక్ష..

ఆది సంవార్త .. చెల్లుబాటు కాని నిస్సత్తు ఖాళీని కప్పి .. అదే సంయోగ చిత్ర బిగువుని దాటుకొంటూ.. పేరుకున్న ఇంటి బరువు భిక్ష .. మొదలై.. ఇంకేం కాని ఆయాస సగం ..

ఊరట కప్పిన మాటలకి చేర్చిన గదిలో .. కిటికీలని వడపోసిన వెన్నుని చల్లారబెట్టి...

అప్పటికి చెప్పుకొన్న .. ఇదే ఆగదని కొంచెం మాయా సిగ్గుతో కలిపిన భూమి కాగడాలని

వెలిగించుకొంటూ.. రెండో వంతెన కప్పిన వణుకుతో.. నది మోసుకొన్న సమర్ప కక్ష్యల్లో నిండి

కట్టుకొన్న సత్రాల్లో మొదలైన సంతర్పణ .. పెద్ద బొగ్గుల అడితి .. ఇంతకీ తగ్గని హోరు ...

శత్రు మోతలు.. నిండు గాథలు.. విసిరిన చిత్ర ఆచ్చాదనా రాశుల మధ్య ఊరేగే బొమ్మలని రథం పై ఉంచి.. వడ్డించిన అవధి పక్కనే ..స్నాన బిళం మోసిన తెచ్చిన భిక్ష .. ఉడికీ ఉడకని శ్వాసతో కలిపి..

నిశ్చిత చిత్ర వలయం కమ్ముకొని.. పెద్ద వరదల నిండు కక్ష్యకి నీటి పోటుని చేర్చి..

మళ్ళీ చేర్చి ఉంచుకొన్న కంటి శోధన కప్పుకున్న దూరాల మధ్య కదిలే ఎండ సత్రాలు

నింపిన ఉమ్మడి పాతాలతో దేహపు చేరదీసిన శ్వాస క్షేత్రంలో విరిగిన క్యాలెండర్ల టిక్ మార్కులు..

వెళ్లిపోవాలని అంటూనే ఉండిపోయిన కొండల మధ్య .. వంట మొదలైంది.

....................

b.నీరు పట్టిన గుడి.. భావిలో దాచిన భిక్ష .. ముఖం చూడలేదు

ద్రవ దీపాల మధ్య కూరుకుపోయిన జాలపు ... శ్వాస దట్టపు కనుసన్నల మధ్య ఉండిపోయిన

కట్టడి చేసిన మునకలని కక్ష్యలకి .. నిలువు రాత్రిని దిద్ది పెట్టుకొన్న సంధి సూత్రాలని .. స్థిరాలని

అప్పగించిన నిమేశ భాగాలపై .. తాడు తెగిన చీకటికి ఆనవాలు పెట్టి వెళ్లిన .. సమయ వినుకూలన

ద్రవ చిత్ర సమీకరాలని నంజుకొని.. హద్దుల్ని చేర్చుకొన్న మోసి వెంట పడిన కాళ్ళని కట్టుకొంటూ..

తీరు చుట్టిన కథలకి .. ఎర్రబారిన కళ్ళని జోడించి మండిన కక్ష్యలు .. తగిలి వెళ్ళిపోతూ...

నిషిమిత దేహవాగుల్లో పండి పోయిన కలత నిద్రకి రేవులని గుచ్చి .. వెళ్లగొట్టిన క్షేత్ర దీపం సాగగొట్టిన

సంకెల చిత్ర భయం నేసిన వెన్నుని చెమటలో కనిపెట్టి..

అక్కడ ఆగి ఎవరూ లేరు.. మాట తాగి నడకని కనుక్కోలేదు.. ఉండిపోవడం తెలియక ..

బిక్షాపాత్రని నింపుకున్న చెదిరిన చీకటి మోసిన కలని..

వీధి మొత్తం చుట్టేసిన కంటి రాత్రిని కడిగి పెట్టి.. లోపల ఉండిపోయిన కథలకి చేర్చిన...

ముఖాలని చెదరగొట్టి.. రంగు సర్దిన చీకట్ల మధ్య కూలిన వెన్నుని జరిపి.. నిధార్ధత

అప్పగించిన కునుకు... తాడు తెంచి దగ్గరకి లాగిన సదా చిత్ర నమూనాలని చేర్చుకొని..

ఝాములో నడిచిన దూర గ్రహణ వాకిలి లోపలి చేరి కమ్మేసిన చిత్ర నిగ్గర చేర్పులు..

నీరు పట్టిన గుడి... నిశ్వాస చలన ముద్రలు చెరిపి వెళ్లిన కంటిలో .. ఉరిమి రాలిపడ్డ కుదుపుని ..

ఇగరబెట్టి.. రుణ పూర్ణ కలతకి జోడించిన హద్దుని దాటుకొని.. అదే నిధి బిగువు కదలికనే కట్టుకొని ..

సర్దేసిన చూపుల నిడివిని సాగదీసి.. పెనవేసుకున్న పేజీల మధ్య చాప్టర్లని పట్టుకోలేక...

కట్టు తెగిన నిండు గాజుల పెద్ద కొండకి.. విడివడి నింపుకున్న కక్ష్యాలని జోడించి చేరుకొన్న

నది పక్క నడకలని దాటుకొని.. రేవులకి దూరంలో మాట తీసుకొన్న విపరీత చేర్పులు

ఉండిపోవడం.. మైమరపు సంధికి చేసిన ఒప్పంద పూర్ణాలపై .. చెమరించిన శ్వాస నిద్రలకి అంటుకున్న

పేజీలు అలుముకుపోయి.. వదిలేసిన నిద్ర కక్ష్యలకి చేర్చుకొన్న ఝాము ఒడ్డులు..

తలపడి కదిలిన చిత్ర భాగాల్లో భిక్ష.. నులిమిన కంటి పొగ కమ్మేసిన నిద్ర నాడులని సరిచేసి..aa

అదే అని కనబడని లోపలి ఇంటిని .. భిక్షశాలని చేసిన తన గుమ్మంలో .. చీరలు వదిలి

కాస్త పగిలిన అద్దంతో కమ్మేసిన .. గాలీ వానలు రొప్పుతూ.. హద్దు చెదిరిన ఆవేశ చిత్రం..

మాసిపోయిన కథ .. పండి గెలిచిన చీకటి రవ్వల వినికిడి భయం పగిలి చీల్చిన రుణ పూర్ణ మెలికలు..

.................

నిరూప ఛాయా చిత్రాలని చింపేసి వెళ్లిపోయిన చీకటి నిలిపిన కథకి .. లోపలే ఉండిపోయిన కలకి ..

నిన్నటి నిర్గత చుట్టేసిన కన్నులో పడి .. వ్యతిరేక నిశ్వాసంలో కూర్చిన గంటలని తగలబెట్టి

శ్రమ చుట్టిన దేహ నిదర్శన మోసిన ఇంటిలో తలుపులని కప్పుకొని.. కనబడని కన్నీళ్ళని దాటుకొని .. సజార మన్నింపులని పట్టుకొని.. చేర్చి పెట్టుకొన్న కలకి .. నిండు రుజువులని చేరదీసిన ముఖాలని పట్టుకొని.. సానునయ ద్రవ భిక్ష కట్టిన దీపాల పొడుగు నదికి చేరి...

స్వాధీన రుతు దీపాలని కనిపెట్టి.. లోపల మోసి తెచ్చుకొన్న బొమ్మల దీవి

నిరూప ధూప చిత్రాల కంటిని నేసిన కలకి .. రంగు వదిలిపోయిన మట్టి దిబ్బల్లో .. వేల భిక్షాపాత్రలు.. శతాబ్దాల నిద్ర గొంతుతో.. చెరిగిన ఆకర్ష హద్దుల్ని చేర్చుకొని వెళ్ళిపోతూ..

అదే ఆచూకీ నేసిన కథ .. మసి పూసిన చూపుకి నిప్పు పోసిన యోచన పండి.. భావిలో దాచిన భిక్ష .. భయం వదిలి పలకరిస్తుందా? వద్దని పోసుకున్న స్నాన గదులని అంటుకట్టి ...

నీటి గడువుని కలిపి .. సమయ చిత్రణ వేలాడదీసిన కళ్లలో నీరు పాకిన చలన దీపం వణికిన

యానత తేల్చి పెట్టుకొన్న ముంపులు.. నివురుగప్పిన పోలికల నీటి పోకడలు...

అనుకోలేదని ఎలాగూ చెబుతారు .. అనుకోని ఉండిపోయిన ఖాళీలని పిలిచి ..

లోపల తల పెట్టుకొని పీల్చిన నిద్ర ముడుచుకొంటూ.. వద్దని పిడచ కట్టిన గొంతులు...

నిస్వామిత దేహ నిఘూరాయ కల్పివేతలని దాటుకొని.. అశ్రద్ధ గుప్పిన నిద్ర చుట్టూ భిక్ష కేకల

కబురు నిండుతుంది.. ఒరిగిన ఇంటి కింద కూలబడి ఆ కాసిన్ని పుస్తకాలని ఇచ్చేయమని

లైబ్రరీ లో కుండ నిండుగా ఉంచిన నీళ్లు .. ఎవరూ దాహమని చెప్పి అడగడానికైనా రాలేదు..

ఒక్కో పుస్తకం నీటిలోకి దూకి రంగులని మోసి ... నదిలోకి కలిసిపోతున్నాయి.

సాగి ఉండిపోయిన కథకి .. ఏడు మలుపుల మాటని తాగి .. తూలిన కక్ష్యల్లో నిరూప నటనని వదిలి ..
కలిసిపొమ్మని.. భిక్షకి అందరితో కలిసి కూర్చోమని మరెవరికో చెప్పి .. వెళ్లిపోయిన ఇల్లుని కనిపెట్టి
చేరుకొన్న నిధీతాల అంపక మొత్తాలని తోడు తెచ్చుకొన్న గుమ్మాలు.

...................

సాధించబడ్డ నిర్మిత ముఖాలని మార్చుకొని ... చేర్చిపెట్టుకొని నివేశ ధృవ కదలికలు .. వరుస తప్పిన మధ్య
చిత్రాలని ఝామికి చెప్పుకొని .. ఉండిపోయిన .. సాధయ ముహూర్త ముఖాలని

శిధిల ఇంటికి చేర్చి. .. రెండో గుమ్మం లేని కఠిన రూపపు భయం పోసుకున్న ఝాములో ...

కలతకి చుట్టేసిన కలలో పెట్టిన ... ఇంకిపోయిన హద్దుని దీపాలని కట్టుకొంటూ ..

సంచార్య నిల్చిపేతలని తోడుకొని .. మాటకి లేచిన చీకటికి మరిన్ని పోత పోసిన సాధ్య సంధిని కలిపి
చేరుకొన్న పుట్టుకలు.... వద్దని విసిరేసిన పుస్తకాల మధ్య ఛాయా చీకటి కమ్మిన చేతులు...

భారపు మోడులని గుచ్చుకు వెళ్లిన కథాసారం మోసి తెచ్చుకొని ... ఇరుకుల్లో పెట్టిన కథన

తలుపులు కాపుకాస్తూ... రొమ్ము విరుచుకొన్న దీప నిర్మాణం చెలరేగి ...

దిద్దిపోసుకొన్న నిర్మల దేహ చలనకి చేర్చిన చీకటి మాటలు వెక్కిరిస్తూ ...

భిక్షా చేతులని తప్పముఖం చూడలేదు .. అంచులు తడిచిన పుట్టుకలో వేలాడిన కన్నుకి ..

రక్షా శిలని తెచ్చుకొన్న సంచీల్లో .. పైకి లేచిన ముక్కలని జోడిస్తూ.. తేరుకోలేని బిగువు రాతల

శాసన దీపంలో కొత్త శాలలు కడుతున్న కబురికి పక్కనే నిలువు చెట్లని దాటుకొని లైబ్రరీ ..

నీటి విందులో పుస్తకాలు స్పృహ కోల్పోయి....రాత్రి వెలిసిందని ప్రకటిస్తున్నారు.

..........................

C.కల కట్టిన గొంతు .. ఎండిన భిక్ష .. తలపోత శ్రద్ధలు

ఏదీ అలా వచ్చి వెళ్లి ఆగేది కాదు.. కంటి సుక్షేశం పట్టుకొన్న హద్దుకి .. నిలిపివేసిన కళ్ళలో పాతి పెట్టిన రుణాలతో సాధన చేతుల ని కల కట్టిన గొంతు .. కొత్త ఛాయల మెరుగుని రుద్ది.. కంటికి శిక్ష ఋణం పోసుకున్న కలిపి రాతలతో.. సగం రుద్దిన గోడలపై చెక్కిన పుస్తకాల పేర్లు

అరగదీసిన నడక..పగిలి ఉంచేసిన చూపులకి అల్లుకొని.. భయం అడ్డుకొని... భిక్షకై నిలబడ్డప్పుడు..

అదే సవర్ణ కూర్పు చుట్టిన పోలికలు కట్టుకొని.. ఇంకిపోయిన కళ్ళలో నేసిన కథకి వీధిని జరిపి..

ఉన్నప్పుడే కట్టుకొన్న ఝూము ఎండలు కాలిపోతూ.. చెల్లిపోయిన పేజీలు..

అది నీ వీధి కాదుగా అంటారు.. విపాసిత ఎండు నీళ్లు .. పాచి పెట్టిన గొంతులో ఊగిన పేజీల దురద ... ఎవరూ విమీపించుకోక పోయిన అర్ధరాత్రి వీధులకి వ్యాక్యం ఇచ్చుకొంటూ..

నీరు చేసిన విందులో .. టీ మోసి తెచ్చిన కుండలని సర్దుకొని వాళ్ళు మళ్ళీ తిప్పి చెప్పుకొన్న నిందలని వడపోసి.. కూల్చిన లైబ్రరీలో జమ చేసిన పుస్తకాలపై వాన .. కాపాడుకోలేని రాత ..ఆమె లేపి ..

భిక్ష వేసి వెళ్ళిపోతుంది.. వర రుణాలు మాసిపోయిన శ్వాస ఇగిరిపోతూ.. అవధికి చెక్కిన మెట్లు

నీ దిగులు నేను విన్నానులే.. ముందు పొద్దు రానివ్వు.. అంది.

ఏదీ లేదని.. అక్కడ తన నిలదినప్పుడు చాయని చెక్కిన .. అందులో నేను లేనని తోసేసి..

నేను టేలగా చూసి.. నా పుస్తకాలు నాతో లేవు.. అక్కడికే నన్నెవరూ గుర్తుపట్టరు.

బెంగ మలచిన హద్దుకి కట్టుకొన్న ముఖాలని దాచుకొంటూ.. తేరుకోలేని గట్టుని లేవదీసి..

అద్దకపు నిద్ర రాతని పులుముకొని.. జోడించిన కథలకి చేర్చి కల కట్టిన గొంతు ..

వివరాలు లేని నిశీథ రాతి పోతలని.. చీకటిలో విప్పుకొని.... ముఖానికి రంగు తీర్చిన కొంత నడకని

దులిపి.. ఛాతీలో దీపం గుచ్చి.. తలపై చుట్టుకొన్న పేజీలని చూపించుకొంటూ..ఎవరో ఎదురు పడ్డా ..

ఆ చెక్క టేబుల్ దగ్గర తను మాత్రం .. ఇది నువ్వు రాసిన పుస్తకమేనా? అని అడుగుతుంది..

వరద పొంగుతుంది.. పాత్ర భిక్షగా మారి.. పుస్తకంలోంచి పాడుతూ..

ఇల్లుని చూస్తూండగానే చెట్టుగా మార్చేస్తుంది. ... నిశ్వాస కుదురుకొంది...

వినబడని ఎంగిలి క్షేత్రంలో మోసి తెచ్చుకొన్న మామూలు గొళ్ళెపు మాటలని విడిపించి రంగు

తాగిన పలవరింత మాటలని పదాలు చేసి .. రాసుకుపోతుంది. చుట్టుకు ఊగుతుంది...

సఫల చిత్ర దీపంలో కొంగు తడిపి.. నోరు తుడిచి.. గొంతు నిమిరి.. పొట్ట తడిమి..

భిక్షని ప్రసాదించి.. నీ కథని వింటాలే.. ముందు తిను అంటుంది.

నెఋలిచ్చిన రెండో గతం .. విసిరేసి పట్టుకొన్న నెత్తురు ఊడలు.. కదిలించి చేర్చుకొన్న

ఆయాస స్నాన చర్యలు.. కలిపి సాగదీసిన కిటికీలని తాళ్లతో ఊగించి చేర్చుకొని..

ఊరట .. నిద్ర సాధనకి కట్టుకొన్న ఝూము మండలంలో పెనవేసుకున్న దేహ దర్శన ఆనచూపులని పోసుకొని.. పట్టి లాగిన అరూప భ్రమణ నిఘూరం చేసుకొన్న ఒప్పంద నెగ్గుబాటులు.. ముఖాలు చేర్చుకొన్న నిడివిని సాగదీసి.. అటు ఇటు జరిగిన సంతర్ప నిలాస దూరంలో ఒత్తిడి రాల్చుకొని...

ఒకే అనుభవ భిక్షగా ఉండమని నిశాంభ కాలుపెట్టిన బాటలో మొదలయ్యే వర్ష సూచనలు.

దీపం ఒంపిన గోడల్లోకి పాకి .. భిక్షాపాత్రలు ఒంపుతూ .. దీర్ఘ కూడలిలో సతీయ దేహ నిర్మాణం

చేతకాలేదని చేర్చుకొంటూ.. పిసికేసిన కళ్ళలో పోసి పెట్టుకొన్న నల్ల నీళ్ల మైకాలు..

.................

సవరణ విశ్వాసాల తడి పాటలు కాల్చి .. రుబ్బి పోసుకున్న తలపోత శ్రద్ధలుగా ఊసేసిన దుఃఖ నిర్మాణ బిగువుని ఊడదీసి.. పెట్టుకొన్న నిద్ర దర్శన ముఖాలని కడిగి.. పొడి గుడ్డతో తుడిచి ...

నిశ్చింత బిగిసిన మంచు కొండల్లో.. నీరు పోసిన ఇంటిని కిందుగా వేలాడదీసిన కాగితాల ఋణం

దాడికి సిద్ధమైన పుట్టుకలని లాగుతూ... పెనవేసిన కథకి ఇల్లుని కప్పి ఊరేగి నిండిపోతూ...

అనర్ధ తలుపుల లోపల కదిలే నిరాహాయ ధృవ సంపర్క చలాచల రీతులని నలిపి..

కట్టి పోసుకున్న వీధుల్లో గాలించి పట్టుకొన్న ఎండిన భిక్ష.. వదిలి.. పోయిన శిక్ష ...

అది చూస్తే.. నిరూప గుణం తెల్లార్లూ కాలిన ఒకింత దీర్ఘ సాయుల్లాత... భిక్ష

తనెళ్ళి చాల రోజులైపోయిందని తెలుస్తూనే ఉంది.. చిత్ర క్రమం పట్టుదొరకలేదని...

కనబడని ఆప్యాయతకి నిలువు రంగు నిద్ర కప్పి.. వ్యతిరేక ముఖాలతో అలుముకున్న కథ తెలిసి ,.

తను సగం లోనే వద్దని వెళ్లిపోయిన కథ ఇంకా అలాగే ఉంది. దీర్ఘ చిత్ర వేడుక పట్టుకొని..

అదీ దుఃఖమని నాకు తెలియడం లేదు.. కాని ఎవరో చెప్పారు.. ఏడుస్తున్నానని..

ఏక నిబంధం .. ఖాళీ కాని నిస్సత్తు శిక్షలు.. ఎగిరి పోయిన నిశిత కూర్పుల పలవర దర్శన నేసుకొన్న

శ్రద్ధ కలిసి.. కంటికి శిక్ష స్థలం పోసి తెచ్చుకొన్న చీకటి.. కలబడే మోససంకటి...

ఆకటి గొంగలి కప్పుకున్న చలి మడుగులో ,.. నిలేసిన నీటి దర్పణ పోలికలని భిక్షకి చుట్టి మొదలై ..

ఆ వీధిలో మరో లైబ్రరీ దగ్గర ఆగిపోయాక .. ఉరికి మీద పడ్డ కలకి నేర్చిన కంటి రాతలు.

అదే ఉంది.. ఆవాసిత దేహ నివురుని కనిపెట్టి.. ఇంకాలేని సమీకర వాదనలో మోసిన కథకి ..

రెండో గొంతు నిచ్చిన గమన రూపక వరదని కట్టుకొన్న పునాదులు..

ఝూము ముడిపెట్టి పోసుకున్న మంచు నదికి... రాతి కొండలని కట్టుకొని .. నిలిపేసిన చిచ్చు

గడ్డకట్టిన విడి రాతల నలత పోసుకున్న భుజాలని చేర్చి.. చేతి దండలని కలుపుకొని..

కలలోకి తీరిన ఒడ్డుని అడ్డుకొంటూ.. చేదు వంతెనలని కదిలించే .. నెలలని కప్పుకొంటూ..

కాపిన తొట్ట తొలి భయం .. నివ్వెర పోయిన దూర గ్రహణ సంచారంలో .. కదిలిన పేజీల మధ్య ..

ఎత్తి తెచ్చుకొన్న నిరాశ రాత్రపు మునకని కట్టుకొని.. తీర్చుకొని చేసిన నిర్బంధ భిక్షలు..

ఇగిరిపోయిన కథకి.. రెండో చాప్టర్ తెరిచిన దృష్టి తీరికలేని వదిలి.. కాగితాల వానలో

బరువులేని శ్వాసని నింపుకొని కనిపించరు... వినిపించే వరకు ఆగరు..

..................

**d.తెరచాప సుడి .. ఏడు మెట్ల కొండ .. తొర్లిన సముద్ర జతల బిక్ష**

వద్దనుకున్నా నిద్ర కాచిన రాత బరువు పక్కగా కూలిన చెట్టు.. వదిలేసి వెళ్లిపోయిన స్వాధీన

చిత్ర పలుకులు.. కాచి వడపోసిన కథలు.. దారి మొత్తం విడిచిన చెట్ల కెరటాలు..

కొన్ని రంగు దేహాలు.. నల్లని మాటలు.. చెక్క గుడిలో ఎర్ర రంగు దీపం.. ఆకుపచ్చ భావి.. తెల్ల నీరు మెరిసే నది.. నారింజ రంగు పులుముకున్న వాన.. మంచు కుంపటిలో ఆయాసం పండిన పొగ ..

నిరూప రాత గదులు.. పట్టి తెచ్చుకొన్న పుప్పొడి మెళుకువలు.. వదులు చిత్ర పోలికలు

భిక్షకై నమ్ముకొన్న నది.. తెరచాప సుడిలో చిక్కుకొని .. నిశాప ధ్వని వర్తుల గ్రహణ మొలచిన

పెదాలని బిగదీసి.. సంచార ఛాయల ఒరిపిడి.. వెళ్లి తెచ్చుకొన్న సంకల్ప దేహధారకి నిలదీసిన

దేహ హద్దులు.. బిక్షాపాత్రలు.. వదులు కుచ్చిళ్లలో గాలి చిక్కుకొన్న ఊపిరి జడల బిగువు

వర్ణ శ్రమ మోసి పట్టుకొన్న నదీ ఛాయల మేళన పక్కగా .. ఒడి పండిన కథలకి జోడించి చెప్పుకొన్న పరదాలు .. చీకటి సరిచేసిన గుట్టు.. ఇంకేదో చెప్పి ఊరుకొన్నాం..

అంతే తెలియని నీటి యానతకి నేసుకొన్న శ్రమల గడువుని పొడుగ్గా పెట్టుకొన్న బొట్టు గడపల సజ్జోడి మోసిన నిలువు ప్రయాసలో... అడ్డదిడ్డమైన నిశీయ గతిని చేర్చుకొని ...లాక్కుపోతున్న కల..

అక్కడ నుంచి మొదలై .. ఎక్కడో తిరిగి .. మళ్ళీ ఇక్కడికే చేరాననే వీధులని తాగేస్తూ.. నిలువు రాతలు తుడుచుకొన్న సుడిలో చిక్కుకొని.. ఇంకిపోయిన సాయాస నిద్ర రంకె పెట్టిన దేహం నేసుకొన్న

ఝాము పొద్దులు.. ఊడదీసిన తలపిడపలు.. బరువు ఊదిన నవ్వు.. ఊరిన మొవ్వు

తనే అక్కడ ఉంది.. నా వెనక నీ రాతంతా లాక్కొని నువ్వొక్కడివే .. రా ..అంది,

నేను భుజాన ఉన్న జోలె కూడా తీసి.. ఖాళీ చేతులతో వెళుతుంటే ... సుడిలో.. భూమికి ఎన్నో

కిలోమీటర్లు వేళ్ళని దించుకున్న చెట్టులా నిలబడి.. కొమ్మలని గుండ్రంగా బిగించి...

చేతన బరువు .. వదిలేసుకొన్నావా? అంది. ధ్వని తీగలు సవరింతకీ లొంగక గొంతుని మోగిస్తూ..

నాకు తెలిసి పోయింది.. నేను సగం తెగిపోయాను .. నీతో ప్రయాణానికి సిద్ధమయ్యాను. అన్నా...

నీ దేహం నాలో కలిసినపుడు .. ఏం చేస్తావ్ ? అంది.

భిక్ష కోసం నా చేతులు తెరుస్తాను .. అన్నా ... చెట్టు ఒక్కసారిగా ఊగడం మొదలైంది.

....................

ఆపాదిక సంభవం.. నీరు కాలిన భిక్షా సుడి .. చీకటి తచ్చాడిన మునకలు.. వెళ్లిపోయిన ముఖాల

పోలికని కడిగి.. నిలువెత్తు సయాస దర్పపాల ముఖాన్ని తోడుకొని..

ఝూము మోసుకొన్న కిటికీలని జోడించి చేసుకొన్న నీటి పాటల ఒప్పంద నిధి.. తొలుచుకు వెళ్లిపోయిన

నిద్ర సాధన రంగులు పక్కకి తప్పించి.. లోపలికి అనుమతిని అడిగి..

లాలమ పొగల వినికిడి పరిమళం చుట్టేసిన కథకి.. ముఖాలని జోడించి కట్టుకొన్న ..

నడకలు ఇంకిపోతూ.. హద్దు గడిచిన బొమ్మల మధ్య చీలిన కంటి పాటని దగ్గర చేసినపుడు ..

రక్తం కారుస్తున్న వేళ్ళు.. నిప్పులు వదులుతున్న గొంతు.. శ్వాస కమురుతున్న ఆయాస చలన..

హద్దే తెలియని రాత గ్రహణంలో పెనవేసుకున్న చిత్ర దీపపు రసాయన మెలికని .. పుస్తకాలని పంచి..

సేద తీరుస్తున్న ఏడు మెట్ల కొండ .. నిండి వెళ్లగొట్టిన తీరికలని కట్టి తెచ్చుకొన్న అనుభవ వినికిడి

లేవదీసి చెప్పుకొన్న మాటల వెనక నీరు నిచ్చిన కథకి ముఖాలని కలిపి..

కొన్ని నాల్కలు పడ్డ చూపుని సరి చెయ్యలేక .. భిక్ష కై నిలబడ్డ ఇల్లు మారిపోయిందని వాళ్ళు

లోపల లోపల నవ్వుకొంటారు.. దగ్గరకి చేరుకొని .. సన్నగా ఏదో చెప్పుకొని.. టేబుల్ పై చిటికలు వేస్తారు

అది ఉందని తెలిసిన లోపలి నమూనాల భిక్షాశాలకి కాళ్ళని ఇవ్వని రాత ఎలా ముందుకు పోతుంది?

వాళ్ళిక సరిపెట్టు మూలిగినా .. ఏదీ ఆగదని వాళ్ళకీ తెలుసు..

నేను గ్రహించానని .. ఎంత చెప్పిన వాళ్ళు వినక .. వీధుల్లో వాడో పిచ్చోడులే అని.. గోడల మీద రాసి ..
హడావుడి నేసిన చీకటి దస్త్రాల కనువిప్పు పోలికలు వదిలేసిన ఇంటిని కరిగించి..

కాస్త ఎంగిలి పడతావా ? అంటారు. గోడలు దగ్గరై ఉక్కపోత మొదలవుతుంది…

అది నాది కాని మనుషుల జఠరని తెలిసిన .. భిక్షాపాత్రకి తెలియక తల ఊపిన

చేదు గొంతులో పిండి తెచ్చుకొన్న అలుపు.. ఇంకేదో పిలుపుని వద్దని నిద్ర గొడుగుని ఊపుతారు ...

.....................

సమయ నిస్త్రంతా లేపన .. పొంచి వెళ్లిన కంటి దోషాలు.. కట్టి తెచ్చిన ఒడ్డు పక్కగా నిండిపోయిన

మితి చిత్ర నడకలు చేర్చుకొని ... సాధ్య నిరూప సుడిలో మోసుకొన్న కలకి నేసి పెట్టుకొన్న ముఖాలు

అంత తెలుసన్నప్పటి సాధన ఇంకేం చేస్తున్నదని నిలదీత చూపుకి ఒడిని పంచిన

చీకటి సానువేతలు .. విపరీత క్షమా దారబోసిన నిడివి పట్టిన చీకటి విలోమ కక్ష్యలు..

ఏదో నేర్వాలనే కెరటాల గుట్టు రాత తడిచిన చిత్ర పునీకల దోష ఋణం పట్టుకొన్న కలతలని

లేవదీసుకొని .. నిన్నటి కథకి చేసిన మాటల మధ్య కొత్తగా ఉంచి మెట్ల రాశిని కలబెట్టి..

ఆశ్రిత సంధి సూత్రాల కట్టుడు ధ్వనికి జోడించిన హద్దుని కలిపేసి..

వద్దని కూలిన పీడన కట్టుకొన్న చర్యలు సరి చేసుకొంటూ.. రుణ నిశిత కంటి రాతల్ని దిగబెట్టి..

దృష్టి ఋణం ఏకం చేసిన కథకి గొంతులో పోసిన నికర్ష చెమటలు తాకినా వినని

ముంపులతో హద్దుని కలుపుకొని.. జోడించిన నీటి పోగుల పేజీలు..

వణుకు నేసుకొన్న జ్వర కొండల్లో తొల్చుకు వెళ్లిపోతున్నా .. నిరాశ ధృవ కథనాల కట్టడి తోడైన

నలతలో ఉండిపోయి.. ఇంకేం చెప్పుకోదు.

అదే లేని ఖాళీలని కనుక్కొని .. మరో నిశ్చింత కలుపుకున్న సర్దుబాటుని వదిలేసి ..

వాళ్ళు కాల్చి చేసుకొన్న ఒప్పంద తీరాలని .. పుస్తకాల నీరుతో చేరుకొని ..తొర్లిన సముద్ర జతల బిక్ష ..
సంకల్ప జత సవ్వడికి బిగుతుగా నేసిన బట్టని జోలె గా కొట్టుకొని..

అదే జనంలో కలిసినా .. తను నువ్వే కదా ? అని ఎన్ని సార్లు అడిగినా ... నోరు మెదప లేదు..

తను వెనకెనకి చూస్తూ.. నువ్వే కదా ? అని పెదాల సైగతో అడుగుతూ వెళ్ళుతుంది.

.......................

6. CHAPTER

**చీకటి నిర్జనల భిక్ష .. ఆదిమ చరణ గేలం.. ఉండీ లేకపోయిన పునాదులు.. ( Darkness)**

ఆమె తన సాధన ఆపగానే గిటారు నేసిన గాలి ఆగి.. చీకటి కమ్మిన మంచు దుప్పటి పర్చుకొంటూ..

నిస్త్రాణ దీప వాయిద్య గతికి జోడించిన కథని చేర్చి .. ఉంచేసి సగం దుమ్ము నింపుకున్న ఇత్తడి

పళ్లెంలో ఇంకేం తొడగాని శ్వాసని లాక్కొంటూ..

ఊరబెట్టిన బెంగ .. ఇంకా లోపలనే ఉండిపోయిన కల .. అదే తెలియని విపరీత కదలికల పట్టుని దులిపి.. కళ్ళలో పోసుకున్న నిప్పు జడల కలతకి నేసిన చీకటి దుమారం..

నీకు ముందు నుంచి చూపు లేదా? అంది. కొన్ని వేల రాత్రుల నా నొప్పిని తాగి అడిగింది.

నేనేం చెప్పలేదు. చెప్పనని తనకీ తెలిసినట్లుగా .. ఇంకేదీ మాట్లాడటం లేదు…

దుఃఖం తరిమిని ఆవిరి గోళంలో పోత పోసుకున్న నురుగుల సంచీని దులిపి ..ఇంకేదో అనుకొనే కొండలని తవ్విన తోయాలని చేరుకొని .. దిగబడి .. ఆయాసంతో తన్నుకొని..

నిజానికి నాకు చూపు గురించి తెలుసు .. కాని ఇది వదులుకొంటే.. అసలు చూపేదో తెలిసింది.అన్నాను.

ఆమె ఇంకేం మాట్లాడలేదు.. కానీ నేను ఆమె లోపల సన్నని గంటల చప్పుడు వింటున్నాను..

వేడి అన్నం లో నెయ్యీ .. పప్పూ కలిపి.. ఆవకాయ ఊట వేసి.. ముద్ద నోట్లో పెట్టి.. చిన్న నవ్వు..

నెమ్మదిగా .. ఇదే చీకటి నిర్జనల భిక్ష .. చూపు లేదు.. కాని నీరు ఉందిగా అన్నట్లు తడుస్తున్నాయి.

నిస్వస్థ కదిలిన లోపలి శత్రువు మోసిన సాధకి ..కనిపించిన నిశీథ రాత్రంలో పడి రాల్చుకొన్న కొండలని దులిపి.. అంతే చాలానే దుఃఖం లోపల ఇంకేదో చుట్టుకొని..

బ్రెయిలీ పాడ్ పై మునివేళ్ళని కదిపి.. నిశిత చిత్ర అనుయాయి తీరికని కట్టుకొని.. మొదలయ్యాడు..

ఆమె మళ్ళీ ఇంకోసారి ఆకలికి లేదనకుండా .. ఎసట్లో బియ్యం వేయడం మొదలు పెట్టింది.

చప్పుడు తెలిసి అడిగినప్పుడు చెప్పింది.  అది అమృత చాయని పట్టుకొనే రుచితో పండి ఉంటుందని..

ఆమె మధ్యలో ఏ ప్రశ్నలు వేయడం లేదు.. చివరిలో అడిగాను ..

నీ భిక్ష లో ఒక ముద్దకైన అర్హత ఉందా.. ఈ రాతలకి? అని..

కాని ఆ ఇంటిని .. ఎన్ని సార్లు తడుముకొని పిల్చినా .. ఎవరూ పలక లేదు.

కాని తను వచ్చి వెళ్ళిందనడానికి సాక్షిగా .. పొయ్యి పై పరమాన్నం ఉడుకుతోంది.

నిఖిశ్చ ఉత్సవ గతిలో చేరదీసుకొన్న దూరాల ఒంటరి భిక్షా ఇంటిలో కరిగిన చీకటి నీరుని కట్టుకొని..

స్తులత నడకని జోడించి పెట్టుకొన్న కథ గడ్డ కట్టి .. నిరూప దీపాల కిందనే కదిలే ఇంటికి

దీపాలని నింపి.. ఊగిసలాటల గర్భ స్నానం.. చీకటిలో మొదలైంది...

....................

అవును .. ఆ హాలు నిండా సంధి చేసుకొన్న శ్రద్ధ చూపిన గదుల నిర్మల సంధికి .. విసిరిన చీకటి అనుయాయి వర్తనకి మోసి తెచ్చుకొన్న కదలికలు నేసుకొంటూ..

నల్లని దిశా చక్రాల కలతని పట్టుకొని.. నింపి పెట్టుకొన్న బొమ్మల వెనక తీరుని చేర్చుకొన్న .. పుట్టిన కథలని కక్ష్యకి నిలబాటుని కప్పుకొని..

సమయ పూనికలని చేర్చి పెట్టుకొన్న కదలికల్ని చేరుకొన్న మాయా కక్ష్యల్లో .. ఊరిపోయింది కళ్ళలో .. నీరు పట్టిన చలన దీపపు సంధి క్రియలు..

అవస్థ చిత్రణ మోసిన కంటికి చూపుని తొడిగి.. హద్దు రాలిన కథ పోసుకున్న ఝాములో .. ఉరిమిన చిత్ర వాకిలి దిద్దిన కట్టడి.. సమయం చేర్చిన కప్పివేతలని .. బిగుతుగా ఉంచి.. నీరు పట్టిన కాళ్ళ కిందుగా పరుచుకున్న చీకటి..

ఎక్కి దిగుతున్న ఎత్తులు.. కథ పట్టుకొని రాలిపోతున్న నలతల పట్టుబడిని కలబెట్టుకొని.. జోడించిన కన్నులో చూపు కడిగిన హద్దులు కప్పుకున్న జారణ తీరులు..

జాగరణ దీపాల కింద చేర్చిన అణుకువల నిద్ర దర్శన కూర్పులని .. చేర్చుకొని.. ముంచి వెళ్లిన చీకటి చుట్టూ.. ఆ గదులు మోసిన మట్టి కుండలు.. తడిచిన కట్టెలు .. కడిగిన బియ్యం.. చిలికిన వెన్న .. కోరుడు తీసిన బెల్లం ...

ఆదిమ చరణ గేలం .. గుక్క పెట్టిన స్థితి చిత్రణకి నేసి తెచ్చుకొన్న చీరలని మడత పెట్టి.. ఆవలి ఏకాంతపు చలన మోసిన కథగా ఉండిపోయిన ముఖాలు.. జారి వెళ్లిపోయిన తొడుగులు.. కలకి కూర్చిన కంటి శోధనని మోసి తెచ్చుకొన్న అనుమాన రాశులు..

కనిపించని దుఃఖంలో .. నల్లని శ్వాసని కడిగిన దృష్టి కూర్పుని జాగ్రత్త చేసి .. విడిపోయిన కూర్పుల మంత్ర నీరుని పోసి పొదిగిన హద్దులే చుట్టుకొన్న నీటి భాషణ కూల్చిన నిడివి పోకడలు.. చీకటి గదులు..

అదే మాటని విని చెప్పుకోవు.. గొంతు సవరించక ముందే కలని కాదని దూరం జరగవు.

ఇది ఇక్కడ మార్చి పెట్టుకొన్న పునాదుల కలతగా ఉంచి పెట్టుకొన్న బట్ట .. నల్ల బట్ట.. దూరంగా నింపి ఉంచిన భిక్షా పాత్ర..

కలత పుట్టిన కలలో .. పూడుకు పోయిన కొండలని బిగించి.. మళ్ళీ తెలియని దుఃఖ బరువు కదలికనే కరిగించి వెళ్లిపోయిన నల్లని కళ్ళ చాచిన వంతెనకి అటు పక్క పిలుపులు..

................

ఆ మూలకి చేర్చి నది కిందుగా లాగిన పడవని వదిలి.. వంతెన ముడుచుకున్న కలని దగ్గర చేసుకొని.. జోడించిన కథకి .. ఊసు లేని కూర్పరి చెల్లుబాటుని వెదుకుతూ.. కళ్ళ చీకటి తాగి తూలుతూ.. ఉండీ లేకపోయిన పునాదులు ..

అదే నివర్ణ చిత్తడిలో పిండుకొన్న కథలకి నేసిన గంటలని కరిగించి ,, మళ్ళీ చెప్పుకొన్న మాటలని వదిలించి.. కక్ష్యలో జారిపోయిన కునుకు వడపోసి.. నిరూప దేహాలపై చీకటి కలిపి వండిన భిక్ష సరిగా నింపుకున్న శ్వాసలో ..

అడిగి నిండి పోయిన దూర గ్రహణ కుండలిని పగలగొట్టి.. చెదిరిన కళ్లలో మూసేసి పెట్టుకొన్న వేడుకల్ని కనిపెట్టి.. అదే ఉండిన వీధిలో .. ఆ పాత ఇల్లు కూల్చుతూ..

శరీరం నల్లబారిన ఇంట్లో.. ఒక కబురు లేని నిపత్తు గుండాలు తలకిందులుగా తిరుగుతూ.. హద్దు కనిపించని మహా నిర్ణయ సంధికి కలబెట్టుకొన్న రశ్మి... లేనిదీ .. ఉన్నదీ.. అక్కడే తిరిగి మళ్ళీ వద్దని వెళ్ళేది..

మోసుకొవడానికి ఒప్పుకొని.. చిత్ర శపిత చీకటి పునాదుల్లో .. దేహాల ఎంగిలి తమకం నూరిన గంధక నమూనాల భిక్ష .. లోపల కలలని కాల్చక ..

నెమ్మదిగా తింటున్న కలకి బయట .. కరిగిన సత్యంలో ఊగే రుణ మూర్తుల కవ్వింపుని చేర్చుకొని.. ఇంకిపోయిన కథ..

ఆయన చుట్టూ తిరిగి ఆమె పిల్చింది.. వేడుకకి టైం అయ్యింది.. ఇప్పటికి నా కళ్ళని తీసుకొని పని పూర్తి చేయమని..

.................

## a.అమాస సగంలో నెల పొడుపు ,.. గతి రమన ఓర్పు.. ధూళి చూపరి భిక్ష

వడ్డించిన విస్తరి ముందు.. మీరే నా తొలి శ్రోతని పాట పూర్తి చేసాక .. ఒక పింగాణీ కప్పులో ..

ఇవే చీకటిని కలబెట్టిన నా మగత కళ్ళు.. ఛేదించి పెట్టుకొన్న నమూనా కక్ష్యల్లో నిలదీసిన చూపు

ఆమె నిశీథ దుఃఖం.. అలవడి నేర్చుకొని దేహ బిగుతు శరీర ధార .. కన్ను కట్టుకొన్న నిరాపాయ

సంపర్క నాడులూ... నేను.. విపుల సాధ్యంలో మోసి తెచ్చుకొన్న నివేశ చీకట్లు..

బోర్లించిన మగత గ్లాసులు.. త్వరపడిన చిత్ర గదుల అయోమయంలో కూలబడిన భిక్షాపాత్రలు

దీనికి కృతి దొరకదని.. తన స్తన్య భిక్షని ఇస్తున్న యశోద నిరాభయ యముని దాటిన గండం ..

కథలు మోసుకొన్న ఆ కాస్త చోతులో చీకటి కొండని కట్టి లాగుతున్న పడవ..

మాటలని కొంచెం నెమ్మది చేసి.. ఇంకిన స్వాధీన చలన ముద్రకి సగం కొట్టిన నడకని జేర్చి..

హద్దు నేసిన బయట ఆనవాళ్లలో కప్పి రాల్చుకొన్న నిద్ర తాఖీదులు..

చిత్ర భుజాలు నేసుకొన్న కూర్పులు.. చేర్పులు మోసుకొన్న మగత ఆవిరి గాట్లు

నెలలని చెమరించిన హద్దుకి జోడించి పెట్టుకొన్న మాటలు .. ఇంకిపోతూ ..

కదిలి ఉండిపోయిన తీరుబాటుని సరిహద్దుగా సమర్పిత నిషాజ గుర్తులని ఉంచిన చీకటి.

విపరీత ఛాయలకి .. తలపెట్టిన దుఃఖ స్థిమితాల అయోమయం పట్టుకొన్న ఆపద నిద్ర నీళ్లలో

చూపు వెళ్ళిపోయాక అమాస సగంలో నెల పొడుపు .. ఊరబెట్టుకొన్న నొప్పితో రాలిన చూపు..

ఉండబెట్టిన రెప్పలని చేర్చుకొని.. ఝూము కడపటి రంగులని దాటుకొని..

చంచార్య కునుకుతో సాఫల్య ... నిశి గడువులో కదిలే మోసి తెచ్చుకొన్న పోలికలు కట్టిన

శరీర చూపుకి లోపలనే ఉన్న చర్యలకి.. వీధికి కలబెట్టిన నాజూకు వర్ణ గతిలో చేర్చుకొన్న

వెన్ను నొప్పికి .. త్వర పడిన గంటలని హద్దులోకి కట్టుకొని.. చెమ్మగిల్లిన పాటని ..

ఇంకో కిటికీలో చేతికి దొరికిన నమూనా రూపాలని .. పగలగొట్టి .. ఇంకేం లేని ఇంటి చూపులకి

చీకటి వదలక.. నులిమేసిన గొంతులో .. పూర్ణ జాడీలని మూత పెట్టి ఊపిన కథల్లో పూడికలు.

నింపార సృష్టి తదనకి జోడించిన కథకి.. మలుపు ఉంచేసిన కలని పట్టుకొని ..

చూపుని అడిగినప్పుడు.. భిక్షగా చేయించిన కన్నులో చీకటిని తాగిన మన్నిక లేని

రాత్రి సంశయ నౌకలు చేరుకొన్న భిక్షా శాలలు.. దీవులని నేస్తున్న చీకటి మడుగులు

..................

ఎవరమూ ఉండి వెళ్లిపోవడానికి లేని సాధన .. మరిగిన శ్వాసల కిందుగా నులిమిన చీకటి వసారాలో .

ఇంకా ట్యూన్ చేయని పాట .. సరిచెయ్యని శిల్పిత శరీరాల గుట్టు ..

అంతే అని తెలియని అపార్థాల గతిని ... నిశీధి ధూపాల పట్టు విడువక .. నేసిన రంగు నిడివి పొద్దుకు .. కూలిన అడుగు కాళ్ళ మధింపుని కనిపెట్టి.. తిరిగి చెప్పుకొన్న మాపుడు రాతలు

ఎవరు చెప్పారో తెలియని గతి రమన ఓర్పు .. సఫలిత నిద్ర వాకిలిలో ఉరిమిన కథలని జోడించి చెప్పుకొన్న నివర్ణ దృష్టి చేలన బిగిసిన చలన భిక్షగా నేను లేనని .. ఉండిపోక కదలని ఝాములో కెరటాలని దాటుకొని..

సమంగా సర్దుకొన్న అసమస గండాలని దాటుకొని .. నీరు పట్టిన శ్వాస గుణం మారిన కునుకుతో నాని.. అదొక అతిథేయ వర్తన చుట్టిన చీకటి తాను తీసుకొంటానంది.

అదే ఉందనే ఖాళీల బయట .. లోపల చీకటి నమిలిన దీపాల గుట్టుని కడిగి .. వాన లాంతరుని పగతో రాలగొట్టి.. చేధిత నిరూప ముఖాలని కడిగి .. పెనవేసుకొని ఉండిపోయిన చేదు మార్మిత స్థానాలని..

కలకి పోసుకున్న దూరాల మధ్యనే నిలబడిన కథ..

మళ్ళీ చేర్చుకొన్న పగటి దోషం వదిలి పెట్టిన కళ్ళ కిందుగా .. నిమిలిన నీహార చిత్ర కూపంలో

ఒడి చేర్చి రాలిన దేహాల గుట్టు .. కనబడి ఉంచేసి నడకని సర్ది..

గమన తీరికని నేసుకొన్న ఝాములో ఊరట లేని దుఃఖ శిధిలం తీసుకొన్న వెనక ముఖంగా ..

కవ్వించినా అవధికి .. దూరపు మసక నీరుని కలబెట్టిన కన్నులో ధూళి గట్టు..

తెగిపడ్డ అనామయ ధూప జాడలు విప్పుకొన్న చీకటి పాటతో చిప్పిల్లిన దుఃఖం ఉడకబెట్టి ..

నేరుగా వెళ్లిపోతున్నాయని కట్టుకొన్న గదులు... విప్పి చేర్చుకొన్న చీకటి రుణ పీడలు..

...............

సమయం ఎవరిదీ కాదని .. అతను కుర్చీలో .. సగం కూలిన శరీరంతో చేరగిలి.. సర్దుకొన్న

ధూప జ్వర వణుకుని పట్టుకొని... సమయ చిత్రంలో సర్దుకొని..

ఇంకిపోయిన  ధూళి చూపరి భిక్ష.. అదే ఛాయా మరిగింతని కనిపెట్టి.. అక్కడే పాతుకు పోయిన

భుజాల బరువుని ఈడ్చుకొంటూ.. దోసిలి గడువుని  తలపైనా పోసుకొంటూ

గంటలు మోగుతూ.. హద్దు మార్చిన కథకి వెనక్కి వెళ్ళిపోయి .. ఊపి చేర్చుకొన్న ఇంటిలో కథకి ..

నిశీరపు దుఃఖ మాత్రలు చీకటిని వదిలి పెట్టి నిద్రపోయినా .. మాటలని చీకటిలో కడిగి తెచ్చుకొన్నా

కలలోనూ చీకటే కమ్ముకొందని గగ్గోలు పెడుతూ.. ధూళి చూపరి భిక్ష ..

చీకటి మహా అవసాన చిత్ర రుజువు.. అదే ఊపులో సగం చెక్కిన దేహం.. ఇంకా చూపు వడపొయ్యని

నిద్ర సాధనాల గుట్టుని విప్పుకొంటూ.. చీకటి ఆవల కాల్చిన కాళ్ళ చప్పుడు..

సన్నాహా నీరూపంలో .. పాతి పెట్టిన కథల కవ్వింతని కలుపుకొని .. ఇదే ఆ కథని .. రెండో వేపు వచ్చిన
గొంతులోంచి.. ముద్ద కట్టిన పెదాల మధ్య నుంచి తడిమి చేర్చుకొన్న ..

అదే దూరమూ.. కొంచెం కత్తిరించిన చీకటి ఝాములో ఇంకిన రంగుల దుమారం..

లోపల ఉండిపోయిన నిద్ర చలన బిగుతుని కనిపెట్టి వెళ్లిన వెనక గుమ్మంలో .. చెట్టు విరజిమ్మిన

చీకటి వానలో తడుస్తూ.. వణికి కాళ్ళ దగ్గరకి వచ్చి.. పాట కావాలంది..

అది నాకు తెలియదంటే .. చెప్పుకోలేని సిగ్గుతో.. అదిమి పెట్టిన దుఃఖం మోసిన కలకి

నేసి తెచ్చుకొని నలత పాడుకొన్న రంగులతో  ఆపాద నిర్మితాలు..

....................

**b.అనుకోనివి రెండు… జరిగిన తీర్పులు మూడు.. నాలుగు రాళ్ళ ఎడారి భిక్ష**

ఒకే ఒక దేహ సముద్రంలో సంచరించే భిక్షా మూర్తిని కనుక్కొని.. చీకటి వదులైన చోటులోనే కన్నుని తోడుకొని.. ఝాము ముంపునీ కాల్చిన గదిలో మాటని నానబోసుకొని..

సఫల కంటిని నింపిన మాటలని.. పాటలోకి అనువదించి.. కట్టడి పోతల కలతకి ఊరబెట్టిన చీకటిని జత చేసి.. అనుకోనివి రెండు .. పుట్టుక నేరిపోవడం .. శ్వాస పరాయి ఇంటిలో నల్ల ద్రవం తాగి మత్తులో దొల్లడం.. సఫలిత సాఫల్యంలో పొడవైన గతి కక్ష్యల వగరు…

అది అలాగే ఉందని.. మళ్ళీ చెప్పుకొన్న చీకటి సాధన సర్దుకొని దీవుల్లో ఆమె భిక్షని తయారు చేసిన .. వెళ్లగలనా.. అనే నిస్సహాయ చిత్రాల ఏడుపు పగిలిపోతూ..

అదే చెప్పుకొన్నారు. ఉండుండి కలబెట్టిన ఆనవాళ్ళని కనిపెట్టుకొని .. సఫల బిగువుని చేర్చుకొన్న నిద్ర దుప్పటి నల్లబడి.. మెత్తని విరాళ గదికి చెమర్చిన కంటిని సాగదీసి..

అదే మాటకి నేసిన కలలో పిండిన కథ.. . చిత్ర గుండంలో కాలిన దీవుల నలత నిండిన గాజు పెంకులు.. నలత పోసుకున్న నీటి గదులు.. నల్లబారిన దృష్టి చిత్ర నడకలు కమ్ముకొన్న స్వాధీన కత్తిరింపులు.. చిత్రించిన కుదుపులు.. మాటకి వెనక నప్పని మలుపులు…

సఫల కణ భూమిలో విచ్ఛిత్తి కనిపెట్టిన దీర్ఘ చిత్రం కనిపెట్టిన ముఖాలని దట్టిస్తూ..

కదిలే నిద్ర గ్రహణ సముదాయం .. ఆ హద్దు తెలియని చీకటిని ఏడుస్తూ..

భయం వెలిగిన చివరి వీధిలో ఆమె నిలబడే ..అటు ఇటూ వచ్చిన వాళ్ళని అందరినీ అడుగుతూ తిరుగుతుంది. గుర్తులు చెప్పి కలవరిస్తోంది .. వెళ్లిన చోటు కే మళ్ళీ వెళ్లి విసిగిస్తోంది

పాపాడు మోసి తెచ్చి మహా చీకటి గోళం గొంతులో ఉండిపోయాక .. ఆమె వెదురుగడతో ..

శిలా వర్తులంలో నీరు పోసి తెచ్చుకొన్న సంచీడు భిక్షాపాత్రలు ఎప్పుడూ ఖాళీ అని.. యమునికి ఇచ్చేస్తూ..

దారి పొడుగునా పాతి చెట్లపై వాడి పాద ముద్రలని ముద్దుపెట్టుకొంటూ .. చుట్టూ మూగిన చీకటిని ముగ్గుపోసి తుడుస్తూ.. లోపల తిరుగుతున్న చీకటికి పాటని వినిపిస్తూ .. బిడ్డని కాపాడమని..

అదే జోడించిన నిరాకరణ ఊపు .. మళ్లించిన చిత్ర ధూపపు కథకి .. రెండో ఊపిరి అనుకువని నానబోసి.. ఏడుస్తూ.. తీర్చి పెట్టుకొన్న దేహ నిఖీరా క్షణ మాత్రలు.

..................

సమస్త చలన గంభీరమూ.. లోపల తిరిగిన చిత్ర ధాతువుల నొప్పిని లాగి పెట్టుకొన్న కునుకుతూ..

మళ్ళీ చేరదీసుకొన్న మందలింపులు నడక ,, మళ్ళీ చెప్పి వెళ్లిపోయిన కథకి .. భుజం కాసిన నొప్పిని ఉడకబెట్టి.. తల పట్టిన చీకటిని విదిలించక ముందే కంటిని కడిగి…

ఎవరూ లేరని . ఇల్లు పాడుబడి.. చీకటి చెట్టు కూలిన పెరటిలో .. ఇంకా చల్లారని రాళ్లపై కుండ ఉంచి

భిక్షని ఉడకబెట్టి .. సాధ్య నిగ్రహ కళ్లపై ఆరబెట్టిన కునుకుని సరిపెట్టుకొంటూ చీకటి..

ఇదే ఇలాగే అవ్వాలని ఎవరూ అనుకోలేదు. నిశ్శంతాయ ధ్వని చలన చీలికలు

అప్పగించిన హద్దుకి .. లోపలి చీకటి అనువాదానికి .. వద్దని కుదిరిన ఒప్పంద తీర్మానానికి ..

అదే సగం వదిలిన గుత్తుల బరువుకి.. జరిగిన తీర్పులు మూడు .. అదే ఆవాలయపు నిలదీత ..

భయం కాసి పోసుకున్న జిగురు గొంతులు .. లోపలే ఉండిపోయిన పోలికల నిరూప పోతమికి రూపు కట్టిన కథని కలబెట్టి ఈదుకొంటూ.. వెళ్లిపోయిన అవసర చిత్ర జాగరణలో .. వాడు ఇంకా రాలేదని..

కొండని పక్కకి లాగి అటు పక్క యమునలోకి చూస్తూ.. కనబడకుండా ఉన్నప్పుడు

చీకటి కుదిపిన నాదీ లుంగలు కనిపెట్టి.. నలత కమ్మేసిన కథకి గొంతు నిచ్చి.. చూపు అడగలేదని .. అలమరాలో దాచిపెట్టాక.. వాలు కుర్చీలో అటు పక్కకి సగం ఒరిగి

లొంగి ఉండలేని చిత్ర దోషం కమ్ముకొన్న నిద్ర పూర్ణమి మోసుకొన్న కెరటాల గుట్టుని కుదిపి..

అదీ అలాగే చల్లార్చిన అనుసార దుఃఖమని.. భిక్షని ఇంకా అడగలేదని.. సాధ్య గురిని కనిపోయేట్టు వెళ్లిపోయిన శత్రు భాస్యపు పూడికలని తవ్వి.. ఆవాహ ప్రవాహి మోసి తెచ్చుకొన్న నిలువు కక్ష్యల్లో

కుదిరిన ఒప్పంద నిగురుని ఉడకబెట్టి.. పడబోసిన కలని సగంలో ఒంపి నానబెట్టి…

.......................

ఆమె తన కళ్ళని తీసుకొని .. ఝాము మోసిన కలయికల నొప్పిని తీర్చుకొని..

ఉడకబెట్టిన ఋణాల మధ్య కుదిరే కట్టుడు రాతని జోడించి.. అనాచాధిత కంటి రొప్పుని ..

పాట చేసి .. సగం నరికిన శరీరం కాల్చిన ఊపిరి ఎండకి పొగ జోడించి వదలని చీకటి.

ఇదే దేహమని ఆమె గుక్కపెట్టి ఏడుస్తూ.. తేరుకోలేని చిత్ర ధ్వని కలిపిన నిషిద్ధ ముఖాల

ఒరిమిని పగలగొట్టి .. నీరు పట్టిన దేహ కలకి రంగుని దులిపి .. ఒద్దికగా ఉండిపోయిన కాటుక తెరలని

కట్టి లాగుతూ.. ఆవల జారబెట్టిన కునుకుని ... కొన్ని ప్రశ్నల మధ్య పోలిక తెలియని వీధిని గమనించి..

సాయం ఒరిగిన విన్యాసంలో కుదిర్చిన అంపకాల నిడివిని పోగుచేసుకొని ..

నిర్ణయ సాయం తేలని దూర భోగపు చీకటి నమిలేసిన గోడలు కూర్చొని ఏడుస్తూ .. ఇంకా ఎవరూ లేరని

తడబడి మోసుకొన్న కటిక దృష్టి చిత్రంలో కలబడే సాధారణ పొడిగింపులు.. అవరోధాలు

పిల్లాడి గుర్తులు చెప్పి అడుగుతూ.. కమ్మేసిన చీకటి మధ్య .. ఉడికే చీకటిని నెట్టుకొని..

భూమి కి అనునయ సార కట్టిన ఋణం పాడుకొని .. పాతేసిన నిద్ర రక్షా పిలుపుని కట్టుకొని..

అదే చంచరిత దీక్ష చిత్రం వెలిసిపోయిన ముఖాల్లో జోడించిన కథని ఆరబెట్టి.. మిశ్రామిత

వారధి కట్టుకొన్న ఊపిరిర్ ఋణం అడుగంటిన కథలో .. నిర్వికారణ  దేహం నీరిల్లిన కథకి ..

శిలాజ సత్తువులు నిండిన గదిలో భూమి నేసిన చెట్ల గడపల దగ్గర చీకటి వదులుని సాగదీసి..

అక్కడే ఆగిన కలయిక నిండిన చూపు బయట దేహ వివరపు నాలుగు రాళ్ళ ఎడారి భిక్ష ..

ఎప్పటికీ ముగిసిపోని పాట .. కళ్ళలో చేరి చీలికలు మోస్తూ....

..................

c.భిక్ష ..సఫల నిరామయం.. ద్రవ దోసిలి.. నల్ల రొమ్ముల నుయ్యి

సాయం చెయ్యని కథలని .. హద్దు మోసిన కళ్ళకి మోసిన చూపుని .. నిటారు కత్తులని ..

చెదురు మదురు.. మునకలని దాటుకొంటూ.. పిసికేసిన నలుగుడు ద్రవ కక్ష్యలని...

నిలువరించిన ఝాముతో.. కాపాడుకొన్న.. నీలిగిన కథతో .. చెమర్చిన నీటి గడువుతో..

తీవ్ర ఝాములు కలబెట్టి.. రుణ పూడికలు..భిక్ష ..సఫల నిరామయం ..

దీక్షా నిధులని కాపాడుకొని.. నాలుగు మూలలని కనిపెట్టుకొని.. చూపుని దగ్గర చేసుకొని..

జాతరని పట్టుకొన్న పొడవు వీధులని .. కనిపెట్టి వెళ్లిన ద్రవ దీక్ష పూనికలు నేసుకొన్న

చీకటిలో ఒడుపుగా దిద్దుకొన్న పాటలు.. శరణు రక్షలని పోసుకున్న నిర్ణయాలు.

నిలబడి వెళ్లిపోయారు.. ఆ పెద్ద పాడుబడ్డ ఇంటిలో పింగాణీ కప్పులో వదిలిన కళ్ళు అలానే ఉన్నన్ని..
కాని ఓ పాము వాటిని చుట్ట చుట్టుకొని బుసలు కొడుతున్న శ్వాసతో ఉంది.

ఆవిరి పట్టిన రుణాల నిశ్వాస వీధుల్లో సంచరించే బిగువుని హద్దులో చుట్టి..

చీకటి వదులు చేసిన పెద్ద నడకల వెదుకులాట జరుగుతూనే ఉంది.

తను చీకటికి అటు పక్క నుంచి చూసి ,, దగ్గరకి వచ్చి.. కొండకి అటు పక్కకి వస్తావా? అని..

కలబడుతున్న నిద్ర ఇళ్ళని మార్చి .. దూరంలో ఉంచేసి చెట్ల నడకని వంతెన చేసి..

కముదు పట్టిన శ్వాస నలతల్లో.. నిశ్వాస చిత్రణ కమ్ముకొని ఉండిపోయిన కణతల నొప్పి...

పీల్చి వదిలిన చీకటి అనుసార ఊపులో .. కట్టేసిన కళ్ళకి .. నెల నెలా కాలిన నిలువు పుట్టుకలు
తెచ్చుకొన్న గ్రహణ స్థలంలో ఇంకా పూర్తి చెయ్యని చీకటి తిరుగుతూ..

వాడు వచ్చాడా ? అని చూపు తొడగని కాపలా రాలుతూ.. అవధి పోసుకున్న నిర్మిత సత్తువుల

ఏది ఎటు పోయి ఎటు వచ్చిన కదిలే నిద్ర చక్రం దొరికిన ఝాములో పడి కలదిరుగుతూ..

హద్దు మార్చుకున్న కథల మధ్య ఊరేగే చీకటి సత్రాల భిక్ష..

.....................

ఏక సాధ్య మయ్యే ద్రవ దోసిలి .. కదిలి జోడించిన అనూహ్య ఛాయకి .. విప్పిన కలతకి నేసి తెచ్చుకొన్న చీకటి చీరలు.. యమున దాటిన చూపుతో.. ఇల్లు కనిపెట్టుకొన్న రాక..

ఇక్కడే చేద్దాం.. ఊరికినే ఓ ఉత్సవం.. ఎందుకేముంది.. జనం కమ్ముకోనివ్వు.. వందల కళ్ళలోంచి

నా చూపు రావడమే .. వంతులేసుకొని ఆ కొండ చివర తిరగడమే ..

జాతారని మోసి తెచ్చుకొన్న భిక్ష చలిత నిద్ర వ్యూహం లో కలుసుకున్న నీటి ఝాముల కలవర దృష్టికి నింపి తెచ్చుకొన్న చీకటి కాగడాలు నూనె దట్టమైన దగ్గుతో .. చల్లారి..

నల్ల చీర మడతల కింద నుంచి పాము బయట కొచ్చి.. నదిని నింపిన చీకటిని తాగేస్తూ .. నిరామ ముట్టడికి నేసిన కథని జోడించి పెట్టుకొన్న వరుస చిత్రాల కైపుని తాగుతూ..

తూలి చేరుకొన్న గట్టు పక్కగా నీరు పట్టిన పొగలు.. నిద్ర పోల్చిన చిందులు...

అదే సాధన .. కన్నులో దించిన చీకటి కాగడాల నిలువు గుహలని కట్టుకొని .. చేరీ చేరని శిథిల ప్రవేశ చప్పుడుని కనిపెట్టి .. వాగుల్లో పడి కొట్టుకు పోయిన సమయ భూమి ..

విప్పి కోసుకొన్న నిద్ర బరువు కొండల్లో .. దారి కదిలి పెట్టుకొన్న ఇంటి రాకలు...

మోసిన కౌగిలి .. తూలిన మత్తు.. ఉండుండి సాధ్య నిర్ణయ వికర్ష చుట్టిన నడక.. వాళ్ళు చెదరగొట్టిన చీకటి సాధన కట్టుకొన్న ఝాములో మంట పెట్టిన జాగారం ..

స్థితి తదన కట్టుకొన్న చూపుకి .. రెండో రక్షా ఋణం చేర్చుకొని.. అక్కడే నిగురు పట్టిన కలతో ఉండి..

అదే నేననే చిత్ర బావురింతల ఖాళీలు.. నల్ల వెన్నులో గుచ్చుకు పోయిన చూపులు..

..................

అహీమా చర్యల ఇంటిలో .. లోపలికి తోడైన నిజ కౌగిలి చీకటిని నమిలి..దీప జ్వరం కమ్మేసిన

చిత్ర వాకిలిలో చెట్టుని వదిలి ... నీరు పట్టిన చిత్ర దూపులని కలబెట్టి ...

నిరాకరణ దృష్టి కణతల్లో జోడించిన కథకి ముఖాలని వడపోసి .. ధూప నిక్షయ సమయం కట్టిన అవాధేయ కదలికనే తట్టుకొని.. పట్టేసిన నిద్ర ధ్వనుల గుట్టలో .. నల్ల రొమ్ముల నుయ్యి ..

చెదిరిన సఫల జ్ఞహత మోసిన చీకటిని చెప్పుకొంటూ.. ఆ పోలికలు నిండిన నుయ్యి

వెన్ను వెనకనే వస్తూంది. కంటిని చేర్చి బొమ్మని గీస్తోంది ..

కుమిలిన వికారంతో పొద్దు మాసిన కునుకుని కట్టుకొని .. ఇంకేం చెప్పుకొని ఉండిపోయారో..

తెలియక కదిలే నిద్ర గ్రహణ తేలికతనాలని ఆదమరుపులుగా సరిచేసుకొని..

మాటలు చేరదీసుకొన్న కథ నాదే నాని అనుకొంటూ రుణ పట్టింపుని దాచుకొని ఓడిపోయినా కంటికి శిక్షణ లేని చూపు మసకబారి.. మృత్యువు తెలియని ఏక భూమిలో తలపడి...

అక్కడే తను ఇంకా నమ్మలేకుండానే ఉంది.. చూపు లేకుండా ఎలా..అని వెళ్లనంటోంది.

ఉండిపోయామని .. ఉండడానికి అవకాశం వదిలి పోయిందని.. కాస్త తిండి కలిపిన ఝూములో పోలిక లేని చీకటి మిగులు వాన గుప్పిన భిక్షాపాత్ర .. నిండా కుమ్మరించిన చీకటి..

అదే నిరోధ భూమి సగం కాల్చిన సంధికి ఒరిగిన కథలని.. పాటలతో తోడి.. నుయ్యి వెనకగా తనొచ్చి వెళ్లిన కథ.. ఉండిపోయిన దోసిలో అన్నం మెతుకులు .. త్వరపడి పగిలిన కుండల్లో పాము గుడ్లు..

తాను లేదుగా .. ఫుండై పోయిన నా చీకటి కథని ఇంకెవరు రాస్తారు..

నేను ఎత్తిన దోసిలితో ఆమె మోకాళ్ళ ముందుపడి..నాకు చెప్పని .. భిక్షగా అడిగాను..

నేనే బరువు ఎలా దించుకోవాలో తెలియడం లేదు.. కనీసం ఈ నివాళి అవకాశమైనా నాకివ్వమని..

...........................

**d.సవరణ అయోమయం.. తాకిన నిలువు గొంతు.. భిక్షాందేహిల క్షామం**

అడుగు నుంచి అడుగుకి .. కడిగిన వర్ష సాగులో నిండిన అడుగుకి.. సంధి నాడులు పట్టుకొని..

స్థితి నిద్ర మోసి చీకటి మోసిన అడుగుకి .. సవరణ అయోమయం .. తెరవనివ్వని .. అదే పొద్దు..

కొంచెం కమిలిన చీకటితో.. తన దేహం నీరు పట్టిన నవ్వుకి చుట్టి .. భయం కాగబెట్టి

జలగల్లా పీల్చిన పురుష కన్నుని పొడిచి.. చీలిక లేని నిషేధ ధూపంలో ఇరుక్కొని..

లేహ్యా చిత్రణ తొడిగిన నిద్ర పుప్పొడి రంగుల అద్దకపు ముంపులో ..

గాలి కప్పిన నడకని జోడించి కాలే .. దుఃఖ చిత్ర నిర్మాణ ముఖాలని చాటు చేసుకొని..

అదే పిలుపు గండం.. వడ్డించిన నిద్ర జాతర పక్కగా నీరు పట్టిన ఇల్లు..

విడి పోవడానికి ఎవరూ ఎదురు రాలేదు.. ఎప్పుడూ పిలిచే పిలుపు ,,అప్పటికీ పచ్చిగానే ఉంది..
కలబోసుకొన్న కంటి రాతని మసి పూసి మాయం చేసి చావు చీలిన కంటి రాతకి తిరిగిన

హద్దులో చీకటి కనుసన్న చుట్టిన కబురు.. రుణ పూతలు

సాగిల పడ్డ నుయ్యి ముందు.. దీప కమతాలు దున్నిన ఏకైక చిత్ర భస్మపు కౌగిలిలో ..

ఇంకేదో దోషం వదిలించడానికి రమ్మని.. ఊరికే ఉండిపోవద్దని . కథని విడువద్దని.

నిండు తేమ లేని చూపు .. చీకటిలో తప్పి పోతూ.. అంపక నిమురుని కాల్చి ..

ఊరిన దోషాల మధ్య కుదిరిన గాజు సీసాలు.. బజ్జీ పొట్లాలు .. ఎండి రాలిన ఇడ్లీ ముక్కలు..

చెద పట్టిన ఊయల బల్ల.. ఎర్ర పూల మల్లె తీగ .. నిస్సార గతికి జోడించిన కథలతో అలుముకున్న
గురుత్వ చలన వాకిలి ,, చంచార్య తొడుగులు.. అన్నీ మోసిన దేహ తొడుగులు...

ఉండిపోతున్న వారి ఓటమి బరువు.. శ్వాస శిక్షణ లేని చీకటిలో తల చిట్లి.. అదే కలకి ..

నిమిరిన దేహ పూర్ణ జాగరణ నేసిన కన్నులో .. గుద్ది వెళ్లిపోయిన నీటి బొమ్మల కలక..

....................

చీకటి వదిలినప్పుడు ... మోసిన తలుపుల వెనక కలబడే దేహ చిందాన షరతులు ..

గాలించి పెట్టుకొన్న సరళ గారడీ చూపులు .. ఎప్పుడైనా మూసుకు పోయేవే..

ఇదే అని వరస తెలియని నిదర్శ గతికి పట్టుకొన్న .. ఇంకిన ఝాములో పిండి రాలిన ఎర్ర గొంతులు మోసిన వాకిలి.. ఉన్నామని తెలుసుకోక ముందే ఎవరిమో లేము ..

పట్టి లాగిన కేక.. నోట్లోంచి కారుతున్న చొంగ.. ఊపిరి గడ్డ కడుతున్న చీకటి కదులుతూ ..

అంపక శ్రమ లేని నీజ్ఞాత మోసిన చోట్లు.. ఇళ్ల మధ్య పొగ చెట్లు కూలిన మట్టి దిబ్బలు..

అటుపక్క ఉండిపోయి.. ఇటు జరగని..తాకిన నిలువు గొంతు .. కలిపి చుట్టిన కంట్లో నేసి తెచ్చుకొన్న చీకటి మోసిన కథ చుటూ ఋణం మోసిన ముఖాలని దాటుకొని..

సమయపు చేదు నిద్రలో .. అతను చెప్పుకొన్న కొన్ని మట్టి నమూనా బొమ్మలని మింగేసిన నది.

.దూపు కమ్మేసిన దృష్టి అఖాత మోడుల్లో దిగబడి .. సంచరించే మోసపు భుజాలు...

స్వచ్ఛ నివేశ రాశులని జోడించి వదిలిన కక్ష్యకి .. నింపెట్టుకొని.. ఆ దూరంలోకి పరుగులు పెట్టి..

మోసి తెచ్చిన నిద్ర బండ..పెదాల చుట్టూ కరుగుతూ.. హద్దు కట్టుకొన్న నీటి పొడి కాల్చిన

జ్వర గ్రహణ సంధికి నేసుకొన్న మెట్లు.. కలబడి విరిగిపోతూ.. సవ్వళించి...

అంతేనని చేరదీసుకొన్న ఝాములో పడి .. పోలిక దొరకని చీకటి ఏడ్చుకొంటూ..

మళ్ళీ లాగిన హతః దృశ్య సమీప మడుగులో దీపం పట్టుకొని తను..

వేడి తెలిసింది.. పక్కకి జరిగాను..తాను ఏడుస్తున్న హోరు చెవిలో పండుతూ నిద్ర కూలిన

అవసర మూర్తుల కదలికనే చేర్చుకొని.. ఇగిరిన రుణాల పిలుపు..

……………..

వెళ్ళిపోతూ కరగబెట్టిన వీధుల నింద .. తొలచిన అనుమాన ఋతువుల కుట్రని పట్టుకొని ..

చీకటి పోగొట్టుకొన్న దేహ సముదాయ చూపుకి నానిన చిత్ర జాలం..పుప్పొడి గ్రహణ నిష్టీర్ణం

వాలిన కుర్చీలో .. జారిన కళ్ళద్దాలోంచి.. ఛాతీ కన్నులో మాట పెట్టిన మంటని కప్పుకొని..

ఝాము జత చేసిన చీకటి అనునాద కథలు.. ముట్టడించిన ముఖాలు...

వెళ్లిపోయిన నడక .. ఉండిపోయిన తలుపులు .. కథలో మిగిలిన కంటిని దాటుకొని ..

నిలువు చిత్రాల కథని లాక్కొని .. చంచిత నిద్ర బరువు కన్నుని లాక్కొని.. ఇంకిపోయిన కళ్ళతో..

హద్దులే తెలియని నిర్ణయ రీతుల బయటనే చేర్చుకొన్న ఆయువు రాత్రుల కథలో నిండి..

మిగిలిన కాళ్ళకి .. ఫొటోలుగా పర్చుకొన్న చీకటి.. ఎంత పోల్చినా ఇంకేదో అందక

సాఫల్య నిద్ర అవశేషం చేర్చుకొన్న ఖాళీలని కడిగి చీకటి నేసిన పడవలో భిక్ష ..అదిమి పెట్టుకొన్న

శ్వాస సంరక్ష నిద్ర రాతల్ని ఎత్తుకొని కలత పడి.. పొందిక లేని దీపం పక్కగా శ్వాసని చీకటిలో నానబెట్టి

.. ఏదో మాటకి వెనక్కి పిలుస్తారు. వెన్ను లోంచి రాలే నూనె ఒత్తుల్ని అంటించి ...

తెరుకొని.. తీవ్ర చిందులు మోసిన నడకలు మోసి తెచ్చుకొని కునుకుని కట్టుకొంటూ..

పెనవేసుకున్న హద్దుల్ని దాటుకొని.. ఇంకేం తెలియని .. మాయా గమనాల చిత్ర ధూళిని కమ్ముకొని

చీకటి నమిలేసిన కక్ష్యల నిగ్రహాల గాటు మధ్య బయటనే ఉంచేసి విగ్రహాలు..

ఇమడలేని చిత్ర దూరంలో ఇల్లు తడుస్తున్నప్పుడు .. తనతో తిరిగి ..అదే చోటులో నిలబడి ..

కదిలే నిద్ర గ్రహణ శకునం మారిన కథలో ఒరిగిన భిక్షాందేహిల క్షామం .. ఆది వర్తన కూపాల్లో

ఇరుక్కొని.. నిలువరించే సమయాల లోపల శ్వాస కూరిన కదలికనే కట్టుకొని..

ఇంకేం చెప్పడానికి ఆ వీధి మొత్తం నివాళిలో మునిగి...ఊపిరిలో నల్లబడి..

చీకటి విడిచిన మృత్యువు కప్పుకొని.. ఎటో వెళుతున్నప్పుడు...

................................

7. CHAPTER ( Death.. conclusion )

**మృత్యు బిక్ష .. ఎర్ర గుండాల చీకటి నిడివి**

ఇక నీ ఆతని ఎంత గమనించమంటావ్? ఇక చాల్లే.. నీటిని మోసి.. ఆ కుండా .. గాలి కణాలు మోసి చల్ల చేసీ చేసి ..అలిసిపోయింది.. ఇక పగల గొట్టేస్తా..

నిరాశ్రు చిత్ర జాగార అనుగ్రహణ సత్య స్థాయికి నేసిన కథ మోసి తెచ్చుకొన్న కథలు .. కొంచెం సాగిలా పడ్డ రాత్రి చూపులో మోసి తెచ్చుకొన్న కునుకుని అడ్డుకొని.. ఇంకిపోయిన చిత్ర దీపం కట్టుకొన్న రుచులు మొండిగా దూరమై..

అని ఆమె వడ్డన మొదలుపెట్టింది. వేడి వేడి అన్నం .. పప్పు.. నెయ్యి.కొత్త ఆవకాయ .. గడ్డ పెరుగు ...పాయసం .. ఇంతేగా నీకు కావాల్సింది. ఎప్పుడూ ఇంతేగా .. ఇప్పుడూ అవే .. ఆమె పక్కన కూర్చొని వడ్డిస్తూ.. నా చెమట చూసి .. విసెన కర్రతో విసురుతుంది.

ఆమె నా వెనుక వెన్నుముకని .. షర్ట్ పైకి లాగి .. మునివేళ్లతో రాసింది.. తింటున్నప్పుడు ..

సమమిత సత్తువు సంయోగ సాధన ..నిన్ననే నివాస రూపస స్థావర చిత్రణలో పడి .. ధూళి కమ్ముకొన్న నిశీథ కథల కట్టడిని కప్పుకొని.. ఇంకిపోయిన హద్దులో.. పడి రాలిన కట్టుడు ముఖాలు కాల్చిన గమన సాధకి మోసి తెరిచిన నిరుద్ధాల నిరూప దేహన రాశులు..

నాకేదో పంచ భౌతిక శక్తులు.. నా లోపల విరుద్ధ .. గురుత్వ .. ఆయస్కాంతీక శక్తితో తిరుగుతూ.. విశ్వ ఛాయావి.. ఒక్కసారిగా .. నా విస్తరిని చేరి.. చుట్టూ అన్నీ మాయమై.. ఒక నగరమంత పెద్దదిగా ఉన్న స్మశానంలో నేను.

విశ్వ జాగార జాగృతికి నేసిన చీకటి పోల్చిన దట్టపు దాడిలో .. ఒక మహా హిమ శిఖరం పక్కకి చేరి వణికిస్తూ .. లోపలికి ఆవహించి .. శ్వాస అమాంతం గడ్డకట్టినట్లు .. చేజారిన రుణ బరువు చిత్రం పొగలు కమ్మి చీలిపోయినట్లు..

ఆమె అక్కడ ఎవరో కర్మలు చేసి వెళ్లి పోయిన కుండలోంచి నీరు పోసింది. చెయ్యి కడుక్కొన్నాను.. ఆమె చెంగు ముందుకు చాపింది .. తుడుచుకున్నాను.

ఆమె ముందు నడుస్తుంది.. నేను వెనక ... ఒక మహా సమాధి ముందు ఆగింది.. చుట్టూ అందంగా కట్టి.. మధ్య లో గొయ్యి తీసి ఉంది.. వెనక ఒక పెద్ద శిలా స్తూపం..

ఆమె నేను కోలుకోనేలోపే .. తన చీరని విప్పి.. నాపై కప్పి.. మరు నిమిషంలో తీసి.. దానిపై కప్పింది. అంతకు ముందు లేని వ్యాక్యాలు ఇప్పుడు దానిపై చేరి కనిపిస్తూ ఉన్నాయి..

అవి నా ఊరు.. అనాధ సత్రం.. మొదటి భిక్ష నుంచి.. ఇప్పటి వరకు నేను గ్రహించినవి.. చివరి మృత్యు భిక్ష .. భూమి వదిలే రోజు.. అని రాసి.. తేదీ లేకుండా ఉంది. నేను ఆ తేదీని రాయడానికి ముందుకి వెళ్లి.. అక్కడే పడున్న బొగ్గు ముక్కతో ఆ రోజు డేట్ వేసాను..

అతి ఛాయల వినమ్ర చిత్ర ధ్వనికి నేసి తెచ్చుకొన్న జన్మ సాయపు కథలో .. మళ్ళీ దొరికిన ఆయు చిత్ర నిరోధంలో కప్పి పెట్టుకొన్న దిశా వర్తన తీరికల్ని అడిగి .. లోపలికి తెచ్చుకొని.. భుజాలని మార్చుకున్న ఒరవడి కీ లని తిప్పి.. ఊడదీసి కలకి నేసిన గుర్తులు..

ఆమె ఒంటిపై మరో చీర ..అది ఏడు రంగులతో ఉంది.. ఆమె చేతి వేళ్ళలోంచి నీరు.. నుదిటి నుంచి నిప్పు.. బొడ్డు నుంచి పొగ .. నోటి నుంచి ప్రాణ వాయువు .. పాదాల నుంచి మట్టి కురుస్తుంది. అదొక సహస్ర శక్తి క్రియల అతిథేయ నిరూపణ ముడి చుట్టిన దోసిలిలో ..ఉన్నదీ లేదని.. లేనిదీ ఉందనీ అనుకోని తప్పుకొన్న అలుపు నివురులు..

నేను ఆమెని చూస్తూ.. నాకు కాస్త నిద్ర కావాలి.. అన్నా.. ఆమె కుండ వేపు సైగలతో చూపించింది.. నేను నీళ్లు తాగి.. ఆ తవ్విన గొయ్యికి ముందు మెట్లు లేవు,, ఇప్పుడు కనిపిస్తున్నాయి.. నేను లోపలి దిగి పడుకొని .. నిద్రలోకి జారుకున్నాను.

..................

సాధ్య స్నానం .. అమాంత సాధన .. కురిపించి పెట్టుకొన్న నిరాశ ధ్రువంలో కప్పుకొని వదిలిన చీర.. రెండో రంగు తెలియని కుండల దాహం.. నిరుద్ధా ఆమ్లాల గతిలో మండిన వాన గుట్టలు.. అదీ చలన ఋణం మోసి తెచ్చుకొన్న కదలిక కాదనే అరుపు..

పక్కనే ఎర్ర గుండాల చీకటి నిడివి ..మృత్యుభిక్షకై అరుస్తూ.. సాధ్య స్థిమితం లేని .. చిత్ర బరువు కంటిని తెచ్చుకొని.. తాగి పగులగొట్టిన కుండలా ..

ఉందీ లేదనే .. పెద్ద గెలుపు కొక్కానికి చిక్కిన పడవ .. ఇంకా రమ్మని..ఇంకేం లేదు..గుండ్రని .. వలయ ప్రయాణాలతో ఈ ఎత్తుకి చేరుకున్నాక ఇంకేం ఉంది.. కొండా అంచున మిగిలిన ఈ స్మశానం తప్ప..

పోగు పడిన నవ్వు.. తీరిన ఆకలి.. రుణ బరువు మోసిన నదిలో కాళ్ళని కడుక్కొని.. శరీర భయం తీసేసిన గాలి రంధ్రాల లోపల చెమ్మ పలికిన విస్మృహాయ శాలల్లో పడి .. తిరుగుతూ.. ఒంగుతూ.. పాకుతూ.. తూలుతూ.. నత్తి మాటలు కట్టుకొంటూ.. శిధిల ఛాయామాల ఋతువు..

అయోమయం ఎత్తి కట్టిన నిరూప ధరలో కనిపెట్టి కూర్చిన హద్దుని తొడుక్కున్న మాయల చిత్ర దోషపు కథన రూపక చలన మోసి తెచ్చిన కక్ష్యలు .. మెలుకువ నింపి పోసుకున్న ఝూము కోసల మంచుని పిండి..

గట్టిగా నిలదీసిన కథకి.. ఇంకో మలుపు లేని పేజీని తిప్పి .. తెల్లని సముద్ర గతిలో .. పేనుకొన్న తెరచాపల కింద నిద్రపోతున్న పడవ..

మహా సాయం మోసి తెచ్చుకొన్న నిద్ర గాలుల మధ్య ఉలకడ లేని స్థితి చలన కూర్చిన పేద చెవి నిరూపలా మధ్య ఊగిస సత్తువులని కనిపెట్టి వెళ్ళిపోతూ...

దూరమైనా ఇల్లూ.. వీధులూ.. మనుషులు.. ఫొటోలుగా మారి మసకబారుతూ.. అద్ది తీసిన నిమీల గతి కక్ష్యల్లో కరిగిన చిత్ర జాలపు అందని కాదని కట్టేసిన భయాల నిర్ణయ శాపాలు వ్యతిరేక ఊర్ధన కొలిమిని ఊది..

హద్దులు ఊడదీసి కథకి.. రెండో ముఖం అద్దించి కట్టిన చలన కక్ష్యలో .. ఇంకేం చెప్పుకొని అయస్కాంతీక సాధన నేసిన కళ్ళలో పొడి చేసి గుచ్చిన మహాభూమి గుణ చిత్రాలు.

మరేం కనిపించలేదు...

.....................

a.భౌమిక చాలన .. పునః నిర్భియ .. శూన్య దాయరీ  భిక్ష

అంతూ దరీ లేని భౌమిక చాలన .. ఉన్నదీ నేనే .. ఉంటున్నదీ నేనే.. చిత్ర వ్యాకుల నిద్ర స్థాయిని కడిగి.. వంట ఇంట్లో మిగిలిన భిక్షా పాత్రలు..

లోపల ఋణం కట్టుకొన్న వడపోత నిద్రలేని కాల్చుకొంటూ.. బయట వదిలిన కథని తాగి.. రెండో పక్క ఒరిగిన హద్దుని కడుగుతూ..

అంటుగట్టిన దీప రుజువు .. కదిలే దేహ చిత్ర వాకిలిలో మోసిన నుయ్యి.. తేరుకోక ఉండిపోయిన కంటిశాలలో తిరిగే నిద్ర ధనుస్సులని ఎక్కుపెట్టి...

చలన గతి మాసిన కథ చుట్టూ.. రుణ ఛాయలు అణిచి పెట్టుకొన్న చెట్ల పక్కగా ఉండిపోయిన పెద్ద భూమి వదిలిన కన్ను..చీకిపోయిన విస్తరి.. మకిలి పట్టిన విస్తరి.. మాసి వాసన వస్తున్న జోలె .. చిత్ర వాగులో అదిమిన చిత్ర కలత వడ్డించిన బరువుకి మార్చి పెట్టుకొన్న చీకటి నిడివిలో మృత్యు గత చలన .. నిద్ర రాపిడి

పెనవేసిన ఝాము స్తిరతంలో పడి .. భూమి అడ్డదిడ్డంగా తిప్పిన కలలు మోసి తెచ్చుకొన్న మాటలకి .. ఎక్కడా లేని రుణ దేహాల వరదని కట్టుకొంటూ..

భయమూ నేనే.. మృతువు నేను అనబోయేలోపు ..ఆమె లోపలికి వచ్చింది.. నేను సిగ్గుతో తలదించుకొన్నాను.. ఇంకేం లేదని .. ముసిరిన కథల వాకిలిలో పాతిన చెట్టుకి .. వదిలిన ఆశీస్సు చేసిన ఒప్పంద నిద్రలేని కలబెట్టి..

అదే చెప్పుకొని మారక తప్పలేదంటారు..బయటే ఉంచేసి ... లోపలి వెళ్లి.. ఎంతకీ బయటకి రారు.. వ్యతిరిక్తం కానీయని  ఝాము సమ్మతిలో గడువు చుట్టిన మెట్లు..

సరే అని.. ఇంటి లోపలి వెళ్లి చూస్తే .. లోపల ఎవరూ లేరు .. నిర్భర నిమిత్తంలో వదిలేసినా స్మశానాలు.. మళ్ళీ నింపుకున్న కుండలు.

మరో చిత్రధ్వనికి నేసిన ముఖాలన్ని కంటూ... కొంచెం భిక్షనడిగే ముందు.. దుఃఖం చెప్పిన చీకటి కథలో ఝాము మోసిన కన్నుని పట్టుకొని..

హద్దు చెరిపిన ఉనికి మొత్తమూ కదిలే రుణ ముహూర్త చేలనకి తెరిచిన కపాల గొంతులో నిండు చెమ్మలు మోసిన పాట..

............

విపరీత లలాంధలో మోసి తెచ్చుకొన్న ఉమ్మడి అతుకుల భయం కాల్చిన నిప్పు.. కుండల్లో పాతి పెట్టిన కలలు.. నేసి తెచ్చుకొన్న ఝూము మండల కూపంలో ..

కనుక్కోలేని దృష్టి .. తేరుకోలేని అవస్థకి మోసి తెచ్చుకొన్న నడక .. ఉండే లేకపోయినా నివర్ణ పోలికని.. పోలికేకని అడ్డగించి నేసిన స్మశానంలో ఇంకేం తెలియని శరణు రక్షాయథ ఏడ్చినా.. ఉండిపోయినా.. కంగారు పడినా.. ఇంకా ఉందిగా అని ఆందోళన మోసిన .. అది అదే.. డేట్స్ మార్చుకోదు.. రీషెడ్యూలు చేసుకోదు..

అప్పగించిన దేహ గడువు మోసి తెచ్చుకొన్న చీకటి సంపద కూర్చిన కలకి.. ముఖాలన్ని దేహించిన కథలో పడి పేజీలు తిప్పిన నడక..

అదే ఉంది.. అక్కడే ఉంది.. మళ్ళీ చెప్పుకోవడానికి లేని దూరంలో ఉంది..

అంపకా శ్రమని కాల్చి .. కూలిన చెవుల దగ్గర ప్రవాహ నిడివి దగ్గర చేసుకొన్నా కలత దీపపు ఆవిరిని కట్టుకొన్న జన్మ పూర్ణ రుచిలా ఉంది..

ఏది వద్దనుకొన్నా .. అదే కావాలనుకోవడం కాదు ఇది.. ఇంకేదో సఫలత కమ్మిన దేహ నిరాశలో కమిలిన రుతు జాడలు..

ఏదీ చెప్పుకోవడానికి పునః నిర్భయ ..మాటని చూపించి.. ఖాళీ ఇంటిని బోర్లించిన వీధిలో .. భిక్షా ఋతువు దగ్గర పడిందని వాడు చెప్పి వెళతాడు..

ఇంకా ఇప్పుడు మొదలైతే .. ఇప్పుడిక భిక్ష దొరికేదని.. గిల గిలలతో తెర్చుకొన్న స్మశాన దీపాలు సంచీలోంచి తీసి .. వెళుతున్నవే .. కాళ్ళకి కట్టుకొని నడుస్తుంటే ...

దుఃఖ రేవుల్లో కనబడిన కంటి శిక్షణకి మోసితెచ్చుకొన్న ఖాళీలు.. అదే చప్పుడు కూలిన మాటలతో పండిన దుఃఖ చెదిరింపులని కనిపెట్టి.. మాట తీసుకొన్న బయట ఇంట్లో తిరిగిన ఆయుస్సుల శూల ధార మొదలై .. భూమి తీర్చుకొన్న బొట్టుకి పెద్ద మాటల కుట్రని తొడిగి .. ఎవరూ ఇంకేం అనుకోలేదని చెప్పుకొంటారు.

...................

అదేమిత చలనకి పట్టు తప్పిన స్మశానాలు నగరం మధ్యలోకి వచ్చేస్తూ.. తేరుకోనివ్వని విపరీత ధ్వని కావలిత నేర్పి పెట్టుకొన్న సాధారణ చిత్ర పోగుల అల్లికని పట్టుకొని..

మట్టి క్షేత్రాల్లో .. తాడు తెగిన రుణపు మంతనాలని కట్టుకొని .. విరిగిన చిత్ర ధ్వని పోసుకున్న ఒంటరి విపరీతంలో కనిపెట్టిన రక్షాచిత్రం మాసి పోయిన భయాల నిడివి సాగుతూ..

ఆ ఊరు.. పడిపోయిన సైకిల్.. మొలుస్తున్న మీసం.. జారిపోతుంటే పట్టుకొని కష్టం మీద లుంగీ కట్టడం.. పొగ.. చెమట.. మట్టీ.. నల్లులు.. బీడీ వాసనలు.. మిక్సతురే పొట్లాలు నిండిన సినిమా హాలు.. ఎవరో ఇచ్చిన గుక్కెడు నీళ్లు.. పిల్చి పెట్టిన  ఇంత అన్నం.. కట్టుకోమని ఇచ్చిన పాత బట్టలు.. సిటీ కి టికెట్ లేకుండా ఎక్కినా జనరల్ బోగీ.. సంతకం లేని తెల్ల కాగితాల్లో నులిమిన నీటి పాతరలు..  ..

విసిరేసిన కలల వెదుక్కొంటూ శూన్య దాయరీ  భిక్ష .. అవేవీ కనబడలేదని .. శూన్యం మోసి తెచ్చిన నల్ల బిళంలో ఆయాస సాయం అడిగిన ధూప నిద్రలు కరిగిపోతూ..

ఆగి పొమ్మనీ లేదు.. ఉండిపొమ్మని అన్నారు.. బియ్యం ఖాళీ ఐపోయిన డబ్బా.. నూనె తిరిగేసిన గాజు సీసా.. కట్టెల బూడిద పండిన పొయ్యి..

స్మశానం ఎక్కడన్నప్పుడు ... ఏమాత్రం ఆలోచించక చూపించారు..

తెరచాప తొడుక్కొని పడవ వెళదామా ? అంటుంది..

ఇంకొన్ని రుణపడ్డా లెక్కలు తీరాల్సి ఉన్నాయన్న .. అది.. నాకూ నచ్చలేదు..

కానీ అడుగు పడటం .. భూమిలోకి కూరుకు పోతుంటే.. అక్కడే ఉండులే .. నేనే మృత్యు భిక్షతో వస్తానని ఆమె..

ఇంకేదో తెలియని నిషేప ముఖాలని దాటుకొని.. ఝాము నిడివి .. చిత్రాలని కరిగించి పెట్టుకొన్న పూర్ణ సుగంధ మాయకి నేసిన ఉమ్మడి దీర్ఘ కూపాల్లో పడి లేచిన ...

చీకటి అనుతాప రేవుల్లో .. మృత్యుభిక్షని తీసుకొని ఆమె ఆగి ఉంది.. వెనకనే తెల్లని పడవ..

.....................

b.నేత ధ్వని.. ఎడారి భిక్షల పురోవ ఖండం.. నిఖీరా ఝామ

మృతువు అల్లుకొని వెళ్లి పోయిన చీకటి నలతకి.. వణికే శరీర చిత్రం జత చేసి.. మళ్ళీ ఉండిపోయిన కలకి .. ఉండిపోయిన నిరుద్ధాల కథని తెరిచి.. అదే సంధి దీపం వణికిన బయట ఇంటిలో .. ఎవరో మోసుకొచ్చి విసిరేసిన స్మశానం ..

అదే తీర్థ నదికి కబురుని లాక్కొచ్చిన నేత ధ్వని.. తడబడతున్న కదిలే నిద్రలేని మోసి తెచ్చుకొన్న చీకటిలో మృత్యు స్నానం ...

కదిలే నిద్ర సత్తువుని సాగదీసి.. చంచల దుఃఖ నీరుని తాగి.. కొంచెం సిద్ధం చేసుకొన్న బల్ల ముందు కూర్చోగానే .. ఆమె భిక్ష సిద్ధం చేస్తున్న పరిమళం..

కానీ పెద్ద చప్పుడుతో కూలిపోయిన నిద్ర గుండాల్లో పడి .. పోలిక దొరకని వదులు మూటలతో కదిలిన ఝామ ముంపులు..

ఆ వీధి .. తెలిసిన శత్రు భూమిలో కూరుకు పోయిన దేహ బిగువుల నిద్ర కంపిత ఆయాసం.. మోసి తెచ్చుకొన్న నేత ధ్వని.. తన చీరేనని నేను పొంగిపోతూ.. అదే రంగూ .. రుచీ .. వాసనా .. ఏం కావాలి? అంది.. సంభాళించుకొన్న నిద్ర చాపిన కొండల కింద అతుక్కొని ఉండిపోయిన కునుకుని .. పట్టి రాలిన దుమార కౌగిలి తడిచిన హద్దుల వెంట .. నీరు పట్టిన గొడుగులా కింద తవ్వుతున్న గొయ్యిలు.. మగ్గం గోతులలానే..

ఊపిరికి రెండో ఎడబాటు కట్టిన దూర గ్రహణ నిపేద కప్పిపేత్తలని దాటి.. రుణపడి ఉండిపోయిన మెలికలు.. ఇక్కడే ఉన్న శత్రు రుణాల నడక..

ఆవేశం కరిగి.. దీపం నిలిచి వెలుగుతూ.. ధ్వని పూడికలు.. ఎడారి భిక్షలు...

నేను కొంచెం తల దించుకొని సిగ్గుతో.. మృత్యువు .. అన్నాను .

ఆమె నవ్వింది.. ఆ కొండల్లో ప్రతిధ్వనిస్తున్న మంగళ ధ్వని .. చుట్టూ స్మశానం ..

భిక్ష ఇక అవసరం లేదా? అంది..

నేను అంతే స్థిరంగా .. ఇంకా ఎంత రుణ పడాలి.. ఈ ఋణం తీరేది కాదు.. అందుకే ..

మృత్యుభిక్ష నీ నువ్వే ఇచ్చే కనికరించు అన్నాను..

కానీ నా ముందు ఆమె లేదు.. ఒక పెద్ద అద్దం తప్ప..

.................

నది ప్రవహిస్తున్న నురుగులో ఆమె నవ్వు పట్టుకోవాలని పరుగు పెడుతున్నాను..

ఎవరూ లేరు.. నిద్రని సమాధి చేసిన కలతకి నెట్టుకొన్న ఝాము కొండల్లో .. పోసి తెచ్చిన పొగల వర్షం .. మళ్ళీ చేర్చుకొన్న ధ్వని బొంగరాల కథన మత్తు ..

ఉందీ .. లేదనే విపరీత శ్వాసల గుట్టు.. ఎడారి భిక్షల పురోవ ఖండం .. అంతే తెలిసినట్లే కదిలి .. నిపర్య తేలికలని కడిగి ఆరబెట్టినా కథలో ఊరేగి .. చేర్చుకొన్న మాయని తోడుకొని..

పుట్టుకని సరి చెయ్యని కథలో పండిన కన్నుకి .. ఇంకేం తెలియని గసకీ .. లోపలే చరిచిన చిత్ర వాకిలిలో పెనవేసుకున్న ముఖాలని దాటుకొని..

అక్కడే నిలిచి పోయిన నిధార్ధ గతులని చెమ్మ చేసిన కంటి సూత్రాలు నేసిన కథకి .. మరో శబ్ద చలన కట్టిన తీగలు సాగిపోతూ..

హద్దు తెలియని అంపకాల గట్టుని చేరదీసి కుదిర్చిన దేహ వరదని మోసుకొంటూ.. రుణపడ్డాయనే చీకటి నింపివేతలని పట్టుకొని.. పల్చని కంటిలో పొగులుగా లేచిన దేహ చిత్రపు కంటి కొసలు.. ఉరిమిన వాగుల్లో కుదిరిన ఊపుల శిక్షణ మోసి తెచ్చిన నటనలు..

వేదికని అల్లిన పాత్రల భాషణకి చేర్చి పెట్టుకొన్న ప్రామ్టింగ్ యాక్టులు..

నిద్ర ఊపుల కావలింతల వెనక మండిన కంటి శిక్షిత ధ్వని వగరుస్తూ.. తేరుకోలేని నివేశ రక్ష ..

ఉండిపోవడానికి నేనెవరనే ఎడారి భిక్ష గొంతు తడిపాక .. నిన్నని మోసి తెచ్చుకొన్న కునుకుని .. కప్పుకొని..విడిపోయిన చూపుని అదిమి .. ఇంకేం చెప్పుకొని .. నీటి తమకపు మాటని చేర్చుకొని..

ఇగిరిన రుణ ఎత్తుగడలు.. మోసగించిన మాటలు.. మృత్యువు విప్పి వెళ్లిన వీధి గుండంలో స్మశానం .. ఏదీ ఎక్కడా మరే ఆనవాలుని కట్టుకోదు.

.................

సంవేద చేదు నీరులని పాకిస్తూ.. తేరుకున్న ఝాములో రక్ష చుట్టిన ఖాళీ భయాల రూపుని కనుక్కొని.. ఇంకిన సంధి చలనతో.. కలబడిన దుఃఖ నిర్మాణ ముఖాలని జత చేసి .. దృష్టి నలతని జోడించి.. గమని మోసిన చీకటి స్థలంలో .. నిఖీరా ఝాము మళ్ళీ ముంచేయక ముందే .. ఇప్పుడే .. ఈ మిగిలిన చీకటి రాత్రిలో జరిగిపోవాలి..

నిర్మగర్భ సంధికి .. నిష్ఠుర్ధ ఆవిరి కొండల్లో కట్టుకొన్న నదికి.. మృత్యు స్థలం తెచ్చుకొని కట్టుకొన్న మాటకి.. తట్టి లేపిన నిశ్వాస దేహం మోసి పెట్టుకొన్న సంధి కొప్పుల్లో నీటి ధారలు .. నిప్పు కణికలు.. రుద్ది వదిలిన కథలు .. అంతే తెలియని కథకి నేర్పిన అవలీలల చిత్ర బంధన కరిగిన అనుమాన రవ్వల కైపుని కట్టుకొని..

ప్రాయశ్చిత్త అనరాళ్ల మధ్య గూడు కట్టుకొన్న చీకటిని వదిలి .. గుట్టు చప్పుడు కానీ నివేశ ముఖాల చేదు బొమ్మల నావని గట్టులో వదిలేసి.. స్మశానం వేపుగా నడుస్తున్నప్పుడు .. కలబెట్టిన సమయ నిందాఃకి దుమ్ముపట్టి.. ఊరేగించిన కునుకు..

అదే తెలియని యజ్ఞ బాహ్యంలో మోసి తెచ్చుకొన్న క్యాలెండరు మరో పేజీ తిరగడానికి ముందు.. మృత్యు రథం కదులుతున్న చప్పుడు చెవిలో కదులుతూ..

పక్కకి లాగి పెట్టుకొన్న .. నిస్త్రాణ గంటల చప్పుడుకి మోగిన నిద్ర పూచీలు..అఖీరం ..

అక్కడ కొన్ని పళ్ళాలని.. స్పూన్లని.. గోధుమ పిండి సంచీని.. వదిలి ..  వాన గుండం లో కలుపుకున్న మట్టి రంగుల దేహం ఊరికిసే భయం చేర్చి కదలాడే గుణీయ షరతుని పట్టుకొని.. నిందించిన సమయ క్షేత్రంలో కాపాడుకొన్న నీజ్ఞాత షరతుల కట్టడి.

అది తెలిసే ఉంది.. అనుకొనే చెప్పుకొంది.. అన్నీ సిద్ధం చేసి.. మృతుభిక్షని ఇవ్వడానికి .. తన చీర మార్చుకొస్తానని వెళ్ళింది.

...........................

C.శేషిత బిక్ష .. శ్వాస ఊర్జన .. గదీ పేటిక

మొదటి గర్భంలో వలస పోయిన ధ్వనులు.. కాకూడని నిద్ర కమతంలో మోసి తెచ్చుకొన్న .. విశ్వ సంకెలని వదులు చేసిన ఋణం .. చెలరేగిన గురి .. ఆదమరచి కథల మధ్య తాగిన కథ మళ్ళీ కాదని వెళ్ళిపోతూ..

నిశీథ క్షమాయ తీరుని సర్దుకొని.. ఇంకేం అనుకోని కథకి .. నేర్పి పెట్టుకొన్న ఛాయా బిగువుల వాకిలిని పేర్చిన పెద్ద ఇళ్ల బాటలో కమ్ముకొచ్చే శిధిల నటన కాలిపోతూ..

తెల్లబోయిన కట్టు కథలు.. ఉరిమి పట్టుకొన్న ఝాము పడవలు అన్నీ దూరంలో కాలిపోతూ.. రెండు మూడు తెల్ల పడవలు ఎగిరి వస్తూ.. లోపలి తెచ్చుకొన్న నివేశ రాత్రుల పూడికని తీసి.. సంధి చేసుకొన్న నిశ్వాస హద్దుని కప్పుకొని..

అదే అని తెలియని పట్టు బిగువుల .. శేషిత బిక్ష.. నిలబడి కవ్వించే చిత్ర వరద కమ్ముకొస్తూ.. నీరు పట్టిన రుణాలని గొంతులో ముంచి.. హద్దు కావలించిన కథకి ...

మెడ వాలిన దీప జ్వరం .. నిద్ర ఎండా తప్పుకొన్న నీటి పాదుల కలతకి .. ఉందీ లేదనే .. అస్థిరత సత్తువుల గారడీ మోసి తెచ్చిన ముంపులని కట్టుకొని.. తేలిపోయిన కంటి చూపుకి .. జత చేసిన కంటి ఋణం అరగదీసిన స్వేద దీపం..

కప్పి దాచుకొన్న నడకని కట్టుకొని.. విడిపోయిన కరకు మాయల గుట్టుని చల్లుకొన్న నీటి వెతల దూరం లో అంతే చుట్టుకొని.. చక్ర భూమి చెప్పిన స్మశాన పుటల చివర .. అంత్య శాల మరిగించిన పోలికల రథం .. ఇంకేం చెప్పుకోక .. మళ్ళీ అప్పగించుకొన్న ఉరుముని దాటి..

అదే మళ్ళీ చెప్పుకొన్న మాట తీసుకొన్న దూరపు పునాదుల్లో .. ఇంకో పోలికలోకి అనువదించిన కాపలాని పట్టుకొని.. ఝాము పోలికలోకి దిగిపోయిన కిటికీలని .. చేర్చుకొని హద్దుల వెంట .. చేతన సంధి సూత్రతతో కలిపిన చీకటి సాధనాలని పెట్టి వెళ్లిపోయిన కలలు..

సాధ్యతా కౌగిలి .. నేను అంపకాలని.. తిరిగి  చెప్పుకొన్న మాటలు .. చేదు మండలంలో పడి లేచిన నటనలని .. బోర్లించి చేసుకొన్న పేజీల ఒప్పంద ముడులని ..

చేర్చుకొన్న చక్రాల పేటికని సర్దుకొని.. ఝాము పొద్దులో మోసిన కంగారుతో మిగిలిన రొప్పులూ .. రుణ పూర్ణ భిక్షలు ...

.....................

అలమడి ఛాయా నిధిలో కదిలే రుణ పూర్ణ స్థితికి .. అంతే కలబెట్టిన కథలని లాక్కొని.. ఝాము మోసిన సగం వేదిక ఊడిపోయిన కథకి..

సమయ నీలాపన కలలకి ... లోపలనే కథకి మోసి తెచ్చిన కంటిలో రగిడిన నొప్పి.. అద్ది తీసిన కలతకి మళ్ళీ చేర్చుకొన్న మాటలు. ఒక నిమిషమూ.. కొన్ని యుగాల మధ్య సంకెల వదులు చేసిన నిద్ర ఊపిన రాతని కట్టుకొని.. బాటలని వదిలి పెట్టి స్మశానం చేరుతూ.. శిధిల గర్భ ఛాయకి నేసుకొన్న జోడింపులని కనుక్కొని.. వదిలేసినా తాళాల గుత్తిని కడిగి.. చీకటిలోకి నడుస్తూ..

సమయ అర్థాంతర కూపంలో ముడేసి పెట్టుకొన్న కుండలని నింపుకొంటూ.. తేరుకోలేని కథకి నీరు పట్టిన కౌగిలిని దాచుకొంటూ.. శ్వాస ఊర్జన

కొన్ని అలుముకున్న గొంతులు శీతహాలా ముఖంలో పట్టుకొన్న చెదురు మదురు రొప్పులని కప్పుకొని.. చలించే దేహ పీడన ఆయుస్సుకి నేసిన భయం రంగు వదిలించి..

చేర్చుకొన్న శ్వాస ఊర్జన .. ఎలాగూ ఇదే సంధి చెయ్యని దూప చిత్రమని.. ఉనికి పెట్టుకొన్న పరాయి నిందలతో నేసుకొన్న నిశ్వాస పోగుల అల్లికని ..

చిత్ర నిద్రని కలుపుకొని.. ఇంకిన కంటి దూపుని హద్దుకి చేర్చిన శ్వాస కప్పివేత్తలని ..

మట్టి కుండలో ముంచి .. సాగించిన చిత్ర వాకిలికి నీరు పట్టిన ఆవిరి గతాలని దాటుకొని.. వెళ్లిపోయే మాటలని ఏకరువు పెడుతూ ..

తేలిక కానీ నిద్రశ షరతుల కట్టడికి .. మార్చి పెట్టుకొన్న గుమ్మలని సరి చేసి.. స్మశానంలో దింపుకొన్న కాళ్ళు.. ఎవరూ తెలియని శూన్యంలో ,,.. ఎవరని వేడకలేని గదిని కూల్చుకొని.. ఇంకిపోయిన కథకి ముఖాలని తిప్పి కట్టుకొని .. జోడించిన కంటిలో దర్శన చీకటి వదిలి పెట్టిన కళ్ళకి .. నేసి తెచ్చుకొన్న నటనని ఖాళీ చేసి..

నిగిరి పోయిన నిరాకార చలన ధ్వనికి .. పాతి పెట్టుకొన్న చీకటి నిందలు వడపోసిన కన్నుకి .. ఇగిరిపోయిన పోలికలని దాటి.. మరో కాలి మడమల మధ్య నొప్పిని ఇగరబెట్టి.. 'ఆమె సంషణంలో భిక్ష వండడం మొదలుపెట్టింది..

కొంచెం దూరం.. కొంచెం దగ్గరలో.. పెనవేసుకున్న నిద్ర భుజాల నొప్పిని ఊరబెట్టి.. తేరుకోలేని అలార రాశిని సర్దుకొన్న దీప మొండాలకి పాతిపెట్టిన కట్టడాలు..

.....................

శాపిత చలన ఝూము మోయదీసుకొన్న అడుగులు ,,, కనిపెట్టుకొన్న చంచలని .. నీరు పెట్టిన అద్దకాలని .. కనిపెట్టుకొన్న ముఖాలతో.. చేర్చిన నడకని వదిలిన భిక్షలని..

ఇంకా ఉంటాననే మాటని.. ఇక లేనేమోననే చప్పుడుతో కలిపి.. నీరు పట్టిన ఆవేశ చిత్ర ధూళిని కట్టుకొన్న నటనలని దులిపి.. మళ్ళీ చేర్చుకొన్న పోలికలని . ఎంతమాత్రమూ వద్దని కదిలే నిశీర ముడితప్పులని బిగదీసి..

గదీ పేటిక .. సఫల రథం దిగబడ్డ సాధనతో.. అలుముకొని వెళ్లిన ఝూములో సాధ్య గడువుతో .. భిక్ష చుట్టిన అనిద్ర ఛాయల్ని .. పిసికేసిన నిద్ర హద్దులని .. ముద్దాడి వెళ్లిపోయిన కరినపు .. చీకటి వదులు చేసిన కథ చుట్టూ స్మశానం .. గదీ పేటిక ..

ఛాయా పోలికలని కలబెట్టి.. నిశిత జ్వర కథలని కట్టుకొని వెళ్లిపోయిన పొగలని కమ్మేస్తూ .. తీరిక లేని నిశ్వాస రాత్రంలో పెనవేసిన చీకటిని అడిగి..

పరీమళాయ చిత్ర దోసిలి రంగులని దాచుకొంటూ.. మర్చి పెట్టుకొన్న మాటలని దాటుకొని.. ఝూము గమనించిన హద్దుకి చెమర్చిన మాటలని చేర్చి.. నిశ్వాస చాయకి పోసి తెచ్చుకొన్న దేహాల ఋణం ..

వదిలి పెట్టిన భూమి ఆనవాళ్ళని .. కదిలి మోసి తెచ్చుకొన్న నిలువు గోడల్లో పాకి .. పాతుకుపోతున్న గదిని కడిగి.. నిశిత మంగళ కక్ష్యకి తోడు రాని.. మడిచి వెళ్లిపోయిన నాజూకూ చూపుని కడిగి పెట్టుకొన్న ఝూము ముంపులతో..

ఇంకిపోయిన మట్టి రాతలు.. ఆమె కాలి ముద్రలని.. నీటి స్వీకార ధ్వనులని కప్పుకొంటూ.. రాలిపోయిన చీకటితో .. అలముకొన్న సడీ చప్పుడుతో వదిలిన కన్నుకి .. రూప దర్శిత కదిలే నిండు తపన జోడింపులు..

ఇంకా రాలేదనే వైపే నా చూపుని కప్పుకొని ఉంచాను.

.....................

d. ఆయు ఛేదన .. నలు ముఖాల ఊరణ... చివరి బిక్షలో ...

పూచిన నిద్ర ఊటల మధ్య చేరగిలిన కథకి ,.. ముఖాలని జత చేసి కదిలిన ఝాములో పడి.. తొందరపడని నిశ్చయ సంధికి మోసిన కంటిలో చూపు సవరించిన దేహపు ఋణం బరువెక్కి .. శూన్యంలోకి సాగుతూ.. ఇంకో చిత్ర నలత తెలియని రంగు కాగిన హద్దుని ... ఏక పాదం పై కురిసిన నిందల వాన...

ఉండిపోవడం ,, వెళ్లిపోవడం కాదు.. నిద్ర తోపుల్లో కనిపెట్టిన కంటి తుది నిద్ర రేవుల్లో గాలి ఆడని పడవ.. మళ్ళీ చేర్చుకొన్న విపరీత క్షణంలో చేర్చుకొన్న విభేద దీపాలని .. కణ విచ్ఛిత్తి నింపుకున్న కలలని.. ఉంచిపోసుకొన్న చీకటి దాటుకొని .. కాల్చిన పునాదులతో తడిమిన హద్దుల వెంట ఇంకేం చెప్పుకొని.. శ్వాస తదన గదులు నేసి తెచ్చుకొన్న ఝాములో కమ్మేసిన చిత్ర దోసిలి రుజువు.. భిక్షని పాడుకొంటూ.. రుణ మాయకి చేరదీసి కంటి రూపుని అరగదీసిన బాటలో..

అదే తెలియని వర్ణ బిగువులో ఆయు ఛేదన .. వెళ్లి ఉండిపోయారు.. కదిలి నిండి పోయారు. చెప్పి పండిపోయిన చీకటిలో నీరు పట్టిన కంటిలో వడపోత నమిలిన చూపుకి ..

నివ్వెఱలు మోసి తెచ్చుకొన్న ఝామునే ఉంచుకొని.. తెరిచిన హద్దులకి రాళ్లు కట్టిన ఋణం..

అప్పటికి తెలియదు.. ఇంకేం అనుకోలేదు.. అదే ఉంది మాటలలో తిరగబడి.. ఇంకిన చిత్ర గాజుల చప్పుడు కప్పుకున్న చర్యా సగాల ఊరట..

.......................

సంకల్ప వికాలంలో సంధి చేసుకొన్న నలు ముఖాల ఊరణ .. ఏక ధాటిగా చేర్చి పెట్టుకొన్న ఝాము పొద్దులో కదిలే రుణ సమీప నిద్రలని కదిలించి ..

ఊరబెట్టిన఼ కథలు.. నిండి మోసిన కలలు.. అన్నీ కలిపి శ్వాస భుజాలపై మోసి తెచ్చుకొన్న చీకటి కరిగించి పెట్టుకొన్న ఝాము.. విడిపోయిన కదిలిన శ్వాస రుంజన ముంపులు

అక్కడ ఆగిపోవడానికి ఉన్నారని కొందరు.. మాటకి సగం మోసిన కథలో ఊగి చేరిన నడకని పాతిపెట్టారని కొందరు.. నింపి తెచ్చుకొన్న కథలని వేరు చేసి సమయంలో దిగబడ్డారు...

నిశిత రంగు దారిలో వేలాడే చిత్ర పోలికలని వడపోసి .. ఉంచేసి కథల మధ్య తిరిగి ఉండిపోయారని కొందరు.. వండుకొన్న మృత్యు సాయాల సంతర్పణ కట్టుకొన్న నిద్ర పొడులు..

ఏది చెప్పుకొన్నామో.. అదే మళ్ళీ దగ్గరకి మిగిలి .. తిరిగి చేసుకొన్న ఒప్పంద నిలకడ వాలిపోతూ.. తిప్పి పోసుకున్న ఝాము రక్షలు... కలవరించిన శిక్షలు...

**స్మశాన భుజాలపైనా కురిసిన వాన చుక్కలు.. నిండు ధ్వని కలతలు .. కణతల్లో చుట్టుకొన్న విడి విడి సంకల్ప ద్రోణుల్లో పెరిగి రాలిన కథలకి మోసుకొన్న మట్టి తీర్థాల గుప్పెడు గింజలు.**

**కట్టి వెళ్లిపోయిన మధ్య చూపులో.. మంటపాల కింద అదే ఉంది.. ఇంకో రహశీయ చిత్ర పూనిక కట్టుకొన్న సగం కోతలు .. వెళ్లిపోయిన అలారా సమయాలపై అలిసిన నడకలా ముద్రలు... భిక్షని మోసి వంగిన వెన్ను.. కథ మోసి తెచ్చుకొన్న తీర్మాన ముఖాల్లో .. కొట్టి తెచ్చుకొన్న కదలికలపై చెక్కి వెళుతున్న చీకటి మలుపులు.. ముంపులు ..**

........................

నియమిత సంపర్కంలో ఉండిపోయిన కల.. వెళ్లి ఉండిపోయిన చిత్ర ధ్వనుల కథని లాగి.. మళ్ళీ చేర్చుకొన్న నడక .. ఎటు పోయి ఎటు వచ్చిన గుండ్రని గోళాల్లో తిరిగి ....

మొదటి కలకి రెండో భూమి చలన గతిని .. ముంచి పోయిన చీకటి నల్లబడి .. ఉండిపోయిన కలకి నేసిన రంగుని దులిపి.. మృత్యువు.. యధాతథ దీపం నుంచి కదిలే నిర్మాణ రహస్యం..

అదే ఆది సంధాన క్రియకి వెళ్లిపోయిన అడుగుల చివర దాచి పెట్టుకొన్న నిద్ర మూటలు పికిలిపోతూ.. కలబడని మృత్యు ఛాయల కంటిని తీగలుగా అల్లుకొని.. ఇదే అని తెలియని భయం పాడుకొన్న చివరి పాటకి ముందు. తాను అంత దూరంలో వండిన పొయ్యిల మంట అతనిని రమ్మని పిల్చింది.

ఆమె ముందు అతను.. మంట వెలుగులో దగా దగా మెరుస్తూ.. పీల్చి పెట్టుకొన్న స్వేద రొమ్ములు మోసి తెచ్చుకొన్న నిర్మయ స్థలంలో చెలరేగిన దర్శన మెరిసిన కథకి .. రెండో తలుపుని ఊడదీసిన కల మొండిగా .. తేల్చి చెప్పుకొన్న చీకటి గాథల్లో హద్దులు...

ఊపి చేసుకొన్న ఒప్పంద పుట్టుకలు.. కలబెట్టిన కంటి శ్రమలతో నింపిన పూడికలు

అది ఓ జావలా ఉంది.. పరిమళం మత్తుని చుడుతోంది..

ఇది నా చివిరి భిక్ష లో కలిపి పెట్టుకొన్న నిర్యాణ శాల ..కృతజ్ఞత కూడా చిన్నదే.. అన్నట్లుగా చూసాను..

ఆమె చల్లగా నవ్వి.. ఈ దుంప మధ్యలో నంజుకొని.. ఆ జావని తాగు అంది.

ఇందులో నువ్వు జాగ్రత్త చేసిన మృత్యు భిక్ష ఉందిగా ? అన్నాను.

ఆమె నవ్వి.. ఎందులో ఉంది..ఎందులో లేదు .. అది నీ నిమిత్తం కాదు.. అది నా లోపల నా పేటికలో దాచుకొన్న రహస్యం.. కదిలి వెళ్ళిపోతున్న గ్రహణ చిత్రాల పడగ కిందే మనమంతా..

కొంచెం ఇలా చేరగిలబడి.. ఈ తియ్యని జావని ఆస్వాదిస్తూ తాగు.

నేనిక్కడే నీ కుడి పక్కన .. నే గుండె చప్పుడికి రెండో వేపు .. నా చెవిలో వినిపించే .. దేహ సాధ్య చర్యనే నీకు ఇవ్వగలిగేది.. ఇది ఉందనే ఉనికి నీ వరకు చేరడానికి  యుగాల ముందే నీకోసం బయలుదేరింది లేనిదీ. నిన్ను వెదుక్కొంటూనే కలిసింది...

దానికి .. ఉనికి .. నిర్మాణము.. మాసిన రొప్పు .. ఇప్పటి వరకు నువ్వు గ్రహించిన భిక్ష ఏదీ నిమిత్తం కాదు. పరిమితి తెలిసిన అర్హతల మధ్యనే తిరిగింది...

శరీర సమస్తంలో ఉంచి పోయిన నిద్ర సంధికి .. చీకటి తెరిచిన జ్ఞాన పరీమళం .. స్పృహ కాల్చిన చల్లని వాన.. అక్కడ చెట్లు.. మొక్కలు.. ఈ గాలీ లేకపోయినా ఊగుతూ.. తవ్వి ఉంచి ఖనన చోటు వరకు బాటలా పర్చుకొన్నాయి.. శిధిల ధ్వనిని వదిలే గాలి కమ్ముకొంది...

ఆ జావ రుచి తేన్పులుగా వస్తూనే ఉన్నాయి.

కాసేపటికి ఏదో తెలుస్తుంది.. నా కళ్ళు మూతలు పడడానికి కొన్ని క్షణాల ముందు.. ఆమె నన్ను తన చేతుల్లోకి తీసుకొని.. ఆ పూల బాటలో నడుస్తుంటే .. ఇంకా పూలు కురుస్తూనే ఉన్నాయి..

.................... 26.08.2026